RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 278, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, సోమవారం - 12 - జనవరి - 2026 , వెల రూ.5/-

# మిగిలిన మూడేళ్లైనా ప్రజలకు పనికొచ్చే పనులు చేయండి

- “అధికారంలోకి వచ్చి ఇప్పటికే రెండేళ్ల విలువైన సమయాన్ని వృధా చేశారు
- తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ..
- రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిపోయింది
- రైతుబంధు ఇవ్వకుండా రైతులను మోసం చేస్తున్నారు
- రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం




హైదరాబాద్: గత రెండేళ్లుగా పాలనను గాలికొదిలేసి, కేవలం ప్రతిపక్ష నాయకుల అరెస్టులు, రాజకీయ కక్షసాధింపు చర్యలకే పరిమితమయ్యారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. “అధికారంలోకి వచ్చి ఇప్పటికే రెండేళ్ల విలువైన సమయాన్ని వృధా చేశారు. కనీసం మిగిలి ఉన్న ఈ మూడేళ్ల కాలంలోనైనా ప్రజాసంక్షేమంపై దృష్టి సారించి, రాష్ట్రానికి మంచి పనులు చేయాలి” అని ఆయన రేవంత్ రెడ్డికి హితవు పలికారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను, హామీలను తుంగలో తొక్కి, నిత్యం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిపోయిందని, అభివృద్ధిని పూర్తిగా విస్మరించి కేవలం రాజకీయ విమర్శలకే, బురదజల్లడానికే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని మరింత అధోగతి పాలు చేయకుండా,




## మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూసే శక్తుల పట్ల అప్రమత్తత అవసరం

- ★కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- ★శాంతి భద్రతల పరిరక్షణలో రాజీపడొదన్న సూచనలు




## కేరళలో విజయం మాదే.. కేంద్ర హోం మంత్రి అమిత్ షా

2026 లో కేరళలో విజయం సాధించి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు

వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా బీజేపీ ముఖ్యమంత్రి ఎన్నికవుతారని ఆశాభావం వ్యక్తం

ఢిల్లీ: కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. కేరళ శబరిమల ఆలయంలో బంగారం చోరీ కేసులో నిందితులను అక్కడి ఎల్డీఎఫ్ ప్రభుత్వం దాచిపెడుతోందని ఆరోపించారు. పినరయి విజయన్ ముఖ్యమంత్రిగా ఉన్నంతకాలం ఈ కేసు ముందుకు సాగదని అన్నారు.

## ఇరాన్‌లో ఆగని నిరసన జ్వాలలు.. వారు ‘దేవుడి శత్రువులు’ అంటూ ప్రభుత్వం హెచ్చరిక!




- ఆర్థిక సంక్షోభం, పెరిగిన ధరలపై ఇరాన్‌లో పెద్ద ఎత్తున నిరసనలు
- ఇప్పటివరకు కనీసం 72 మంది నిరసనకారులు మృతి
- పోలీసుల అదుపులో 2,300 మంది
- దేవుడి శత్రువులుగా పరిగణించి మరణశిక్ష విధిస్తామన్న ఇరాన్ అటార్నీ జనరల్

## రాజధానిపై జగన్ చేసిన కామెంట్లపై యనమల కౌంటర్




రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడానికే రాజధానిపై జగన్ కుట్రలు

అమరావతికి నిధులు రాకుండా అడ్డుకునే ప్రయత్నమని మండిపాటు

అసంబద్ధ ప్రకటనలతో జగన్ ప్రజల్లో నవ్వుల పాలవుతున్నాడని విమర్శలు

అమరావతి: రాజ్యాంగంలో ‘క్యాపిటల్ల అనే పదమే లేదని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ చెప్పడం విడ్డూరమని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు విమర్శించారు. ఇది ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనమని మండిపడ్డారు. రాజధాని అంశంపై జగన్ గందరగోళంలో ఉన్నారని చెప్పారు. ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు,

## హిజాబ్ ధరించిన మహిళ ప్రధాని అవుతారన్న ఒవైసీ...




### అదిరిపోయే కౌంటర్ ఇచ్చిన బండి సంజయ్

- హిజాబ్ ధరించిన మహిళ ప్రధాని అవుతారన్న ఒవైసీ వ్యాఖ్యలపై బండి సంజయ్ తీవ్ర స్పందన
- ముందు మీ పార్టీకి బురఖా ధరించిన మహిళను అధ్యక్షురాలిని చేయాలని సవాల్
- ఎంఐఎం పార్టీ ఎంతమంది ముస్లిం మహిళలకు టికెట్లు ఇచ్చిందో చెప్పాలని ప్రశ్న
- ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేసి ముస్లిం మహిళలకు బీజేపీ న్యాయం చేసిందని వెల్లడి
- సాధికారత అంటూనే ఒవైసీ మహిళలపై ఆంక్షలు విధిస్తున్నారని ఆరోపణ

## సోమనాథుడికి ప్రధాని మోదీ ప్రత్యేక పూజలు.. ఘనంగా ‘శౌర్య యాత్ర’




- సోమనాథ్ ఆలయంలో ప్రధాని మోదీ ప్రత్యేక పూజలు, అభిషేకం
- ‘సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ వేడుకల్లో భాగంగా పర్యటన
- శౌర్య యాత్రలో పాల్గొని డమరుకం వాయించిన ప్రధాని
- ఆలయ పునర్నిర్మాణానికి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఉత్సవాలు

## నా పిల్లలకు ఆస్తిగా సేవా బాధ్యతలే ఇస్తున్నా




### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య

ఢిల్లీ: మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు రాజకీయ వారసత్వంపై తనదైన శైలిలో కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత రాజకీయాల్లో వారసత్వం సర్వసాధారణం అయిపోయినప్పటికీ, తనకు మాత్రం దానిపై ఏమాత్రం నమ్మకం లేదని ఆయన స్పష్టం చేశారు. నెల్లూరులో జరిగిన స్వర్ణభారత్ ట్రస్ట్ కార్యక్రమంలో పాల్గొన్న వెంకయ్య.. తన పిల్లలకు రాజకీయ అధికారాన్ని కాకుండా,

## సుప్రీంకు చేరిన ఈడీ - దీదీ పంచాయితీ




- బొగ్గు స్కామ్ దర్యాప్తు సోదాలు, ఆధారాల సేకరణను సీఎం మమతా బెనర్జీ సర్కార్ అడ్డుకుంటుందన్న ఈడీ
- తమ ఎన్నికల వ్యూహాలను దోచుకునేందుకే ఈడీ ఈ దాడులు చేపట్టిందన్న టీఎంసీ
- సీబీఐ విచారణకు ఆదేశించాలని సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేసిన ఈడీ




## తెలంగాణలో మూడ్రోజులు జాగ్రత్త, చలి మరింత తీవ్రం

హైదరాబాద్: తెలంగాణపై చలి పంజా రోజు రోజుకు తీవ్రమవుతుంది. ఈదర గాలులతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

# మహిళపై దాడి కేసు... విశాఖ పోలీసుల పనితీరును ప్రశంసించిన సీఎం చంద్రబాబు

- విశాఖలో మహిళపై దాడి కేసును వేగంగా ఛేదించిన పోలీసులు
- నిందితుడికి మానసిక సమస్యలు ఉన్నాయని ప్రాథమిక నిర్ధారణ
- అతడికి చికిత్స అందించాలని కోరిన బాధితురాలు
- విశాఖ బ్రాండ్ ఇమేజ్‌తో ఆడుకుంటే చర్యలు తప్పవని హెచ్చరిక




అమరావతి: విశాఖపట్నంలో ఓ మహిళపై జరిగిన దాడి కేసును గంటల వ్యవధిలోనే ఛేదించి, నిందితుడిని అదుపులోకి తీసుకున్న నగర పోలీసుల పనితీరును ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. స్పష్టమైన ఆధారాలు లేకపోయినా, కేసును ఛేదించడంలో పోలీసులు చూపిన చొరవ, వృత్తి నైపుణ్యం ప్రశంసనీయమని కొనియాడారు. ఇదే సమయంలో, విశాఖ బ్రాండ్ ఇమేజ్‌కు భంగం కలిగించేలా వ్యవహరించే వారిని ఉపేక్షించేది లేదని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. వివరాల్లోకి వెళితే, రెండు రోజుల క్రితం విశాఖ నగరంలోని జగదాంబ సెంటర్ వద్ద విజయదుర్గ అనే మహిళపై ఓ వ్యక్తి దాడి చేసి, అసభ్య పదజాలంతో దూషించాడు. ఈ ఘటనపై ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో పాటు, పోలీసులకు సమాచారం అందించారు. దీనిపై తక్షణం స్పందించిన పోలీసులు, రంగంలోకి దిగి నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. ఎలాంటి బలమైన ఆధారాలు లేనప్పటికీ, తమ నైపుణ్యంతో నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అయితే, ప్రాథమిక విచారణలో నిందితుడి మానసిక పరిస్థితి సరిగ్గా లేదని తేలింది. ఈ పరిణామంపై బాధితురాలు విజయదుర్గ పోలీసుల పనితీరు పట్ల పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. సమాచారం ఇచ్చిన వెంటనే వారు స్పందించిన తీరు అద్భుతమని చెప్పారు.

## మంత్రి కోమటిరెడ్డి పరిస్థితి చూస్తే జాలేస్తోంది

- రేవంత్ నడుపుతోంది సర్కారా? సర్కస్ కంపెనీనా? అంటూ హరీశ్ రావు ఫైర్ఆయనకు
- కోమటిరెడ్డికి తెలియకుండానే సినిమా టికెట్ రేట్లపై జీవోలు వస్తున్నాయని విమర్శ
- సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన హామీని మరిచారని ఆరోపణ
- టికెట్ల దందా వెనుక ఓ రాజ్యాంగేతర శక్తి ఉందని సంచలన వ్యాఖ్యలు
- ఈ వ్యవహారంపై గవర్నర్ విచారణ జరపాలని డిమాండ్




హైదరాబాద్: తెలంగాణ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పరిస్థితి చూస్తుంటే జాలేస్తోందనిబీఆర్ఎస్‌సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో వ్యాఖ్యానించారు.

# నా పిల్లలకు ఆస్తిగా సేవా బాధ్యతలే ఇస్తున్నా

మొదటి పేజి తరువాయి

నెల్లూరులో జరిగిన స్వర్ణభారత్ ట్రస్ట్ కార్యక్రమంలో పాల్గొన్న వెంకయ్య.. తన పిల్లలకు రాజకీయ అధికారాన్ని కాకుండా, సమాజ సేవ చేసే బాధ్యతను మాత్రమే వారసత్వంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. తన కుమార్తె దీపా వెంకట్‌కు ట్రస్ట్ నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తూ.. ఆమెను రాజకీయాల్లోకి తీసుకురావడం లేదని, కేవలం సేవా కార్యక్రమాల కొనసాగింపు కోసమే ఈ నిర్ణయం తీసుకున్నానని వివరించారు. పదవులు, అధికారం ఎల్లప్పుడూ శాశ్వతం కాదని, మనం ఆచరించే విలువలు, సమాజానికి చేసే సేవే చిరకాలం నిలిచిపోతాయని ఆయన హితవు పలికారు. తన కుటుంబ సభ్యులు ఎవరూ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రారని, వారు తమ తమ రంగాల్లో వ్యక్తిగతంగా స్థిరపడ్డారని వెల్లడించారు. తన కుమారుడు హర్షవర్ధన్ ఆటోమొబైల్ రంగంలో వ్యాపారవేత్తగా రాణిస్తున్నారని, కుమార్తె దీపకు చిన్నప్పటి నుంచే సేవా దృక్పథం ఎక్కువని వెంకయ్యనాయుడు గుర్తుచేశారు. అందుకే ఆమెకు స్వర్ణభారత్ ట్రస్ట్ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. చాలామంది నాయకులు తమ పిల్లలను ఎలాగైనా రాజకీయాల్లోకి తీసుకురావాలని, తమ పదవులను వారికి కట్టబెట్టాలని తాపత్రయ పడుతుంటారని, కానీ తాను మాత్రం పిల్లలను స్వశక్తితో ఎదిగేలా ప్రోత్సహించానని చెప్పారు. ప్రజల ఆదరాభిమానాలు పొందడమే నిజమైన సంపద అని, అది రాజకీయ పదవుల ద్వారానే రావాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. ట్రస్ట్ ద్వారా పేదలకు విద్య, వైద్యం, ఉపాధి శిక్షణ అందిస్తూ ఎంతో సంతృప్తిని పొందుతున్నట్లు పేర్కొన్నారు. యువత కూడా రాజకీయాల వైపు చూడటం కంటే, వ్యక్తిగత విలువలకే అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన సూచించారు. డబ్బు, అధికారం కంటే ఆరోగ్యకరమైన జీవనశైలి, మానసిక ప్రశాంతత ముఖ్యమని ఉద్బోధించారు. తాను స్థాపించిన స్వర్ణభారత్ ట్రస్ట్ ద్వారా ఎంతో మందికి సేవ చేసే అవకాశం లభించిందని, భవిష్యత్తులోనూ తన కుమార్తె ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం అవుతాయని ఆకాంక్షించారు. సంపాదనలో కొంత భాగాన్ని సమాజం కోసం ఖర్చు చేయడంలోనే నిజమైన ఆనందం ఉంటుందని, అదే తాను తన పిల్లలకు నేర్పించిన పాఠమని, అదే వారికిస్తున్న నిజమైన ఆస్తి అని వెంకయ్యనాయుడు వివరించారు.

## ఇరాన్‌లో ఆగని నిరసన జ్వాలలు.. వారు 'దేవుడి శత్రువులు' అంటూ ప్రభుత్వం హెచ్చరిక!

ఢిల్లీ: ఇరాన్‌లో ఇస్లామిక్ పాలనకు వ్యతిరేకంగా కొనసాగుతున్న నిరసనలు తీవ్రరూపం దాల్చాయి. ఇంటర్నెట్ షట్‌డౌన్, కఠినమైన అణచివేత చర్యలు ఉన్నప్పటికీ ఆందోళనకారులు వెనక్కి తగ్గడం లేదు. ముఖ్యంగా శనివారం నాటి ప్రకటనతో ఇరాన్ ప్రభుత్వం నిరసనకారులపై యుద్ధం ప్రకటించినట్లయింది. నిరసనకారులను ఏమాత్రం ఉపేక్షించవద్దని, వారిపై కఠినమైన అభియోగాలు మోపాలని ఇరాన్ అటార్నీ జనరల్ మహ్మద్ మొవాహెదీ ఆజాద్ ప్రాసిక్యూటర్లను ఆదేశించారు. నిరసనల్లో పాల్గొన్న వారే కాకుండా, వారికి సహాయం చేసే వారిని కూడా 'మొహారెబ్బ (దేవుడి శత్రువులు) గా పరిగణిస్తామని, దీనికి ఇరాన్ చట్టాల ప్రకారం మరణశిక్ష పడే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. మరోవైపు, సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ కూడా నిరసనలను విదేశీ కుట్రగా అభివర్ణిస్తూ అణచివేతకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. నిరసనల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. "అమెరికా పరిస్థితిని నిశితంగా గమనిస్తోంది. శాంతియుత నిరసనకారులను చంపితే తీవ్ర పరిణామాలు ఉంటాయి" అని ట్రంప్ హెచ్చరించారు. మరోవైపు బహిష్కృత యువరాజు రెజా పహ్లావి కూడా శని, ఆదివారాల్లో పెద్ద ఎత్తున వీధుల్లోకి రావాలని, ప్రభుత్వ ఆర్థిక మూలాలను దెబ్బతీయడానికి సమ్మెలు చేపట్టాలని ఇరాన్ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఇరాన్ ప్రపంచంతో సంబంధాలు లేకుండా డిజిటల్ చీకట్లో ఉంది. గురువారం నుంచే ఇంటర్నెట్, ఫోన్ సౌకర్యాలను ప్రభుత్వం నిలిపివేసింది. ఈ ముసుగులో భద్రతా దళాలు భారీగా హింసకు పాల్పడే అవకాశం ఉందని మానవ హక్కుల సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే ఆస్ట్రియన్, టర్కిష్ వంటి విదేశీ విమాన సంస్థలు ఇరాన్‌కు తమ విమాన సర్వీసులను రద్దు చేసుకున్నాయి.

## సోమనాథుడికి ప్రధాని మోదీ ప్రత్యేక పూజలు.. ఘనంగా 'శౌర్య యాత్ర'

ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌లోని ప్రఖ్యాత సోమనాథ్ ఆలయాన్ని సందర్శించారు. 'సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ వేడుకల్లో భాగంగా ఆయన ఆలయానికి విచ్చేసి, సోమనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ప్రధాని స్వయంగా అభిషేకం, హారతి ఇచ్చి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు, పరిపాలన అధికారులతో ముచ్చటించారు. అంతకుముందు ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన 'శౌర్య యాత్ర'లో ప్రధాని పాల్గొన్నారు. సోమనాథ్ ఆలయ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన ఎందరో వీరుల గౌరవార్థం ఈ యాత్రను నిర్వహిస్తారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆయన వీక్షించారు. యాత్ర సాగుతున్న దారి పొడవునా ప్రజలు బారులు తీరి 'మోదీ-మోదీ' నినాదాలతో, పూలు చల్లుతూ ఆయనకు ఘన స్వాగతం పలికారు. శివుడికి ప్రతీకగా భావించే డమరుకం శబ్దాలు మిన్నంటగా, ప్రధాని మోదీ కూడా ఉత్సాహంగా డమరుకాన్ని చేతుల్లోకి తీసుకుని వాయించారు. ఆలయ పునర్నిర్మాణం జరిగి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. సోమనాథ్ పర్యటన అనంతరం ప్రధాని రాజ్‌కోట్, గాంధీనగర్‌లలో పర్యటించనున్నారు. రాజ్‌కోట్‌లో ట్రేడ్ షో, వైబ్రెంట్ గుజరాత్ ప్రాంతీయ సదస్సును ప్రారంభించనున్నారు. గాంధీనగర్‌లో అహ్మదాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ ఫేజ్-2 మార్గాన్ని ఆయన ప్రారంభిస్తారు.

## తెలంగాణలో మూడ్రోజులు జాగ్రత్త, చలి మరింత తీవ్రం

హైదరాబాద్: తెలంగాణపై చలి పంజా రోజు రోజుకు తీవ్రమవుతుంది. ఈదర గాలులతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే బెంబేలెత్తిపోతున్నారు. రాత్రి నుంచి ఉదయం వరకు చలి వణికిస్తుంటే, ఉదయం 8 గంటల నుంచి 11 గంటల మధ్య, సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల మధ్య శీతల గాలులు పంజా విసురుతున్నాయి. శనివారం సాయంత్రం నుంచి ఆదివారం ఉదయం వరకు రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తెలంగాణవైపు తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి దిగువస్థాయి గాలులు వీస్తుండటంతో రానున్న 3 రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని, 11 నుంచి 15 మధ్య ఉష్ణోగ్రతలు ఉంటాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. మరో వైపు బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం వల్ల తెలంగాణ రాష్ట్రంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. గత కొన్నిరోజులుగా రాత్రివేళల్లో చలి తీవ్రత అంతకంతకూ పెరుగుతోంది. మధ్యాహ్న సమయంలోనూ ప్రజలు బయటకు వచ్చేందుకు భయపడుతున్నారు. ముఖ్యంగా శనివారం పట్టపగలే చలి గజగజ వణికించింది. ఈ చలికి తోడు పొద్దున పూట మంచు దట్టంగా అలుముకుంటోంది. 9, 10 గంటలు దాటుతున్నా మంచు తెర వీడటం లేదు. రోజంతా చలి తీవ్రత ఉంటుండటంతో చిన్నారులు, వృద్ధులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. భారత వాతావరణ శాఖ (×వీణ) ప్రకారం, ఆదివారం ఆదిలాబాద్‌లో అత్యల్ప ఉష్ణోగ్రత 7.7 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. సంగారెడ్డి జిల్లాలోని కోహీర్‌లో కనిష్ట ఉష్ణోగ్రత 7.9 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. హైదరాబాద్ సమీపంలోని పటాన్‌చెరులో ఉష్ణోగ్రత 9.2 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది, హైదరాబాద్ శివార్లలోని రాజంద్ర నగర్ మరియు హయత్ నగర్‌లలో వరుసగా 10.5 మరియు 12.5 డిగ్రీల సెల్సియస్ కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్, మెదక్ మరియు పటాన్‌చెరులలో కనిష్ట ఉష్ణోగ్రత సాధారణం కంటే గణనీయంగా తక్కువగా ఉంది. ఈ ప్రదేశాలలో కనిష్ట ఉష్ణోగ్రత సాధారణం కంటే 3.1 నుండి 5 డిగ్రీల సెల్సియస్ తక్కువగా నమోదైంది. హన్మకొండ, హైదరాబాద్, నల్గొండ, నిజామాబాద్, రామగుండం, రాజేంద్ర నగర్‌లలో సాధారణం కంటే 1.6 నుంచి 3 డిగ్రీలు తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మొత్తం 12 జిల్లాల్లో 10 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి, ఎనిమిది జిల్లాల్లో 10.1 మరియు 11 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి మరియు మిగిలిన జిల్లాల్లో 11.1 మరియు 14 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## హిజాబ్ ధరించిన మహిళ ప్రధాని అవుతారన్న ఒవైసీ... అదిరిపోయే కౌంటర్ ఇచ్చిన బండి సంజయ్



హైదరాబాద్: భవిష్యత్తులో హిజాబ్ ధరించిన మహిళ భారత ప్రధాని అవుతారంటూ ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘాటుగా స్పందించారు. హిజాబ్ ధరించిన మహిళ ప్రధాని కావడం గురించి కలలు కనే ముందు, బురఖా ధరించిన మహిళను మీ పార్టీకి అధ్యక్షురాలిగా నియమించే ధైర్యం చూపాలని ఆయన ఒవైసీకి సవాల్ విసిరారు. ఆదివారం నాడు 'ఎక్స్ వేదికగా బండి సంజయ్ ఈ మేరకు స్పందించారు. "ఎంఐఎం పార్టీ ఇప్పటివరకు ఎంతమంది ముస్లిం మహిళలకు ఎమ్మెల్యే లేదా ఎంపీ టికెట్లు ఇచ్చింది? పార్టీలో కీలక నిర్ణయాలు తీసుకునే పదవుల్లో ఎంతమంది మహిళలు ఉన్నారు?" అని ఆయన ప్రశ్నించారు. కేవలం నినాదాలతో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించినట్టు కాదని విమర్శించారు. 2018 ఎన్నికల్లో పాతబస్తీలో అక్బరుద్దీన్ ఒవైసీపై బీజేపీ తరఫున షాజాదీ సయ్యద్‌ను నిలబెట్టామని, అప్పుడు ఆమెను బెదిరించి ఓడించారని ఆరోపించారు. ప్రస్తుతం ఆమె జాతీయ మైనారిటీ కమిషన్‌లో సేవలందిస్తున్నారని గుర్తుచేశారు. సాధికారత గురించి మాట్లాడే ఒవైసీ, పార్టీలోనూ, ఇంట్లోనూ మహిళలపై ఆంక్షలు విధిస్తారని సంజయ్ విమర్శించారు. ట్రిపుల్ తలాక్ రద్దు, మహిళల పేరిట సంక్షేమ పథకాలు, గ్యాస్ కనెక్షన్లు, గృహాలు వంటి సంస్కరణలతో ముస్లిం మహిళలకు నిజమైన సాధికారతను అందించింది బీజేపీ ప్రభుత్వమేనని బండి సంజయ్ పేర్కొన్నారు. చాలామంది ముస్లిం మహిళలు ప్రధాని మోదీని తమ సోదరుడిగా భావిస్తున్నారని తెలిపారు. భారత రాజ్యాంగం అన్ని వర్గాల వారికి సమాన హోదా కల్పించిందని, అందుకే పాకిస్థాన్‌లా కాకుండా ఇక్కడ హిజాబ్ ధరించిన మహిళ కూడా ప్రధాని కాగలరని అసదుద్దీన్ ఒవైసీ ఇటీవల వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.

# సుప్రీంకు చేరిన ఈడీ - దీదీ పంచాయితీ



ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మధ్య తలెత్తిన వివాదం కలకత్తా హైకోర్టులో రసాభాసగా మారిన నేపథ్యంలో ఇరుపక్షాలూ సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఈ కేసు విచారణను హైకోర్టు ఈ నెల 14వ తేదీకి వాయిదా వేసిన నేపథ్యంలో ఈడీ నిన్న సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. బొగ్గు స్కామ్ దర్యాప్తులో భాగంగా చేపట్టిన సోదాలు, ఆధారాల సేకరణను సీఎం మమతా బెనర్జీ మద్దతుతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు అడ్డుకున్నారని ఈడీ తన పిటిషన్‌లో ఆరోపించింది. మరో నాలుగు నెలల్లో పశ్చిమ బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అధికార టీఎంసీ పార్టీ ఎన్నికల వ్యూహాల కోసం పనిచేస్తున్న ఐ-ప్యాక్ సంస్థ కార్యాలయం, ఆ సంస్థ డైరెక్టర్ ప్రతీక్ జైన్ ఇంట్లో గురువారం ఈడీ సోదాలు నిర్వహించడం తీవ్ర కలకలాన్ని రేపింది. అయితే తమ ఎన్నికల వ్యూహాలను దోచుకునేందుకే ఈడీ ఈ దాడులు చేపట్టిందని టీఎంసీ ఆరోపించింది. ఈడీ చర్యలకు నిరసనగా మమతా బెనర్జీ భారీ ప్రదర్శన కూడా నిర్వహించారు. సోదాల సమయంలో జరిగిన వరుస ఘటనలను ఈడీ తన పిటిషన్‌లో వివరించింది. రాష్ట్ర ప్రభుత్వ చర్యలను 'బలప్రదర్శన'గా అభివర్ణిస్తూ, పోలీసులు సహా రాష్ట్ర అధికారులు జోక్యం చేసుకోవడం వల్ల బొగ్గు స్మగ్లింగ్ కేసు దర్యాప్తు సమగ్రత దెబ్బతిన్నట్టేనని పేర్కొంది. స్వేచ్ఛాయుతంగా, స్వతంత్రంగా దర్యాప్తు జరిపే తమ హక్కును రాష్ట్ర యంత్రాంగం హరించిందని ఆక్షేపించింది. ఈ ఘటనలపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాలని సుప్రీంకోర్టును కోరింది. బొగ్గు స్కామ్‌కు సంబంధించిన రూ.20 కోట్లను హవాలా మార్గాల ద్వారా ఐ-ప్యాక్‌కు మళ్లించినట్టు కీలక ఆధారాలు లభించాయని ఈడీ తెలిపింది. అయితే సోదాల సమయంలో ప్రతీక్ జైన్ ఇంట్లోకి మమత ప్రవేశించి కీలక పత్రాలు, డిజిటల్ పరికరాలను లాక్కెళ్లారని ఆరోపించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద జరుగుతున్న సోదాల్లో జోక్యం చేసుకోవద్దని కోరినప్పటికీ, మమత పోలీసుల సాయంతో బలవంతంగా ఆధారాలను తీసుకెళ్లారని పేర్కొంది. ఐదుగురు సాక్షులను కూడా 'సమర్థవంతంగా హైజాక్ చేశారని ఆరోపించింది. స్వాధీనం చేసుకున్న పత్రాలు, డిజిటల్ పరికరాలను వినియోగించకుండా, తొలగించకుండా లేదా మార్పుచేర్పులు చేయకుండా మధ్యంతర ఆదేశాలు ఇవ్వాలని ఈడీ కోరింది. ఇదే సమయంలో, తమ వాదన వినకుండా ఎలాంటి ఆదేశాలూ జారీ చేయవద్దని కోరుతూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో కెవియెట్ దాఖలు చేసింది. కోల్‌కతాలోని ప్రతీక్ జైన్ నివాసం, నగర శివారులోని మరో కార్యాలయంలో ఈడీ సోదాలను వ్యతిరేకిస్తూ మమతా బెనర్జీ శుక్రవారమే రెండు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేశారు. తమ పార్టీ ఎన్నికల వ్యూహాలకు సంబంధించిన కీలక పత్రాలను ఈడీ చోరీ చేసిందని ఆమె ఆరోపించారు. ఆ ఫిర్యాదుల ఆధారంగా కోల్‌కతా, బిధన్‌నగర్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు కాగా, వాటిపై పోలీసులు నిన్న దర్యాప్తు ప్రారంభించారు. ఇరువర్గాలు సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో ఎటువంటి ఉత్తర్వులు వెలువడతాయనేది ఆసక్తికరంగా మారింది.

# మంత్రి కోమటిరెడ్డి పరిస్థితి చూస్తే జాలేస్తోంది



హైదరాబాద్: తెలంగాణ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పరిస్థితి చూస్తుంటే జాలేస్తోందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రిహరీశ్ రావు తీవ్రస్థాయిలో వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా, ఉంటే ఎవరి నియంత్రణలో ఉందనే అనుమానాలు కలుగుతున్నాయని ఆయన అన్నారు. ఒక శాఖకు మంత్రిగా ఉన్న వ్యక్తికి తెలియకుండానే ఆ శాఖలో కీలక నిర్ణయాలు జరిగిపోవడం, జీవోలు విడుదల కావడం దారుణమని విమర్శించారు. సినిమా టికెట్ల రేట్ల పెంపు జీవో బయటకు వస్తే, ఆ శాఖ మంత్రి అయిన కోమటిరెడ్డి 'నాకు తెలియదు, నా దగ్గరికి ఫైల్ రాలేదు' అని నిస్సహాయత వ్యక్తం చేయడం ప్రభుత్వంలో పాలన ఏ స్థాయిలో ఉందో చెబుతోందన్నారు. "శాఖ ఒకరిది, పెత్తనం మరొకరిది అన్నట్లుగా ఉంది. పలు శాఖలకు తానే మంత్రినని చెప్పుకొనే కోమటిరెడ్డి, ఇప్పుడు తన శాఖలో ఏం జరుగుతుందో తనకు సంబంధం లేదనడం విడ్డూరం. టికెట్ల రేట్ల పెంపు సీఎం నిర్ణయమేనని ఆయన చెప్పకనే చెబుతున్నారు. అంటే, సినిమా శాఖకు మంత్రి ఉన్నట్టా లేనట్టా?" అని హరీశ్ రావు ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై హరీశ్ రావు తీవ్రంగా ధ్వజమెత్తారు. "రేవంత్ రెడ్డి గారు, మీరు నడుపుతోంది సర్కారా లేక సర్కస్ కంపెనీనా?" అని నిలదీశారు. అసెంబ్లీ సాక్షిగా తాను సీఎంగా ఉన్నంతకాలం టికెట్ రేట్ల పెంపు, బెనిఫిట్ షోలు ఉండవని ప్రగల్భాలు పలికిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు రాత్రికి రాత్రే జీవోలు ఎలా ఇస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికే మూడు సినిమాలకు అడ్డగోలుగా రేట్లు పెంచుతూ జీవోలు ఇచ్చారని, మరో సినిమాకు కూడా సిద్ధమవుతున్నారని ఆరోపించారు. సభను, ప్రజలను ఇంత నిస్సిగ్గుగా తప్పుదోవ పట్టించడం తగదన్నారు. హైకోర్టు మొట్టికాయలు వేసినా ప్రభుత్వ తీరు మారకపోవడం శోచనీయమని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం సినీ పరిశ్రమపై రాజకీయ కక్ష సాధిస్తోందని హరీశ్ రావు ఆరోపించారు. "పాలకుడు పాలసీతో ఉండాలి కానీ, పగతో ఉండకూడదు. వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే అన్నందుకు ఒక హీరో సినిమాపై కక్షగడతారు. మీ పేరు మరిచినందుకు మరో హీరోను జైలుకు పంపుతారు. ఇప్పుడు మీకు నచ్చిన వారికి రూ. 600 టికెట్ రేటుకు అనుమతి ఇస్తారా?" అని ప్రశ్నించారు. 'గత పదేళ్ల కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సినిమా పరిశ్రమను కంటికి రెప్పలా కాపాడుకున్నాం. ఎక్కడా వివక్ష చూపలేదు. అందుకే ఇవాళ తెలుగు సినిమా ఆస్కార్ స్థాయికి ఎదిగింది. ప్రపంచం గర్వించేలా మన సినిమాలు తయారవుతున్నాయి. 50, 60 ఏళ్లుగా ఎంతోమంది కష్టపడి నిర్మించుకున్న ఈ పరిశ్రమ వాతావరణాన్ని.. మీ అహంకారంతో, మీ పిచ్చి చేష్టలతో, మీ పగ ప్రతీకారాలతో, మీ చిల్లర రాజకీయాలతో నాశనం చేస్తున్నారు. ప్రభుత్వమంటే అందరినీ సమానంగా చూడాలి. ఒకరికి చుట్టం .. మరొకరికి శత్రుత్వం ఉండకూడదు. సినిమా వాళ్లను కూడా మీ రాజకీయాలకు వాడుకోవడం సిగ్గుచేటు. ఇది ప్రజా పాలన కాదు.. ఇది మీ పాపిష్టి పాలన కు పరాకాష్ఠ. మొన్న ఎన్నికల్లో ఓడిపోయి.. నేడు రాజ్యాంగేతర శక్తిగా ఎదిగి సినిమా టికెట్ల రేట్లను శాసిస్తున్న ఆ కనిపించని శక్తి ఎవరో? ఒక్కో సినిమాకు కమీషన్ల రూపంలో ఎన్ని కోట్లు వసూలు చేస్తున్నారో?.. ఆ వివరాలన్నీ త్వరలోనే బయటపెడతాం" అని అన్నారు. సినిమా టికెట్ల రేట్ల కమీషన్ల దందాపై గవర్నర్ తక్షణమే దృష్టి సారించి, సమగ్ర విచారణకు ఆదేశించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు హరీశ్ రావు స్పష్టం చేశారు.

# మిగిలిన మూడేళ్లైనా ప్రజలకు పనికొచ్చే పనులు చేయండి

మొదటి పేజి తరువాయి



రాష్ట్రాన్ని మరింత అధోగతి పాలు చేయకుండా, ఇప్పటికైనా కళ్లు తెరిచి నిర్మాణాత్మకమైన పాలన అందించాలని, లేదంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 'స్వర్ణ తెలంగాణ'ను పూర్తిగా ధ్వంసం చేశారని కేటీఆర్ ఆరోపించారు. కేసీఆర్ హయాంలో రైతులు దర్జాగా వ్యవసాయం చేసుకుంటే, నేడు ఎరువుల కోసం, విత్తనాల కోసం క్యూ లైన్లలో నిలబడాల్సిన దుస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుబంధు ఇవ్వకుండా రైతులను మోసం చేస్తున్నారని, ఇది 'రైతుబంధు' ప్రభుత్వం కాదని, రైతుల పాలిట 'రాబందు' ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులను ఎక్కడికక్కడ నిలిపివేసి, జిల్లాలను మళ్లీ వలసల బాట పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూల్చివేస్తూ రాక్షస ఆనందం పొందుతున్నారని కేటీఆర్ విమర్శించారు. పేదల కడుపు కొట్టి, వారిని రోడ్డున పడేయడమే ఇందిరమ్మ రాజ్యమా అని ప్రశ్నించారు. సొంత పార్టీ నేతల భూ దందాలను కాపాడుతూ, ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు బనాయించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి పాలన సాగుతోందని దుయ్యబట్టారు. గతంలో కాంగ్రెస్ అగ్రనేతలైన సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను అసభ్య పదజాలంతో దూషించిన రేవంత్ రెడ్డి, నేడు వారి భజన చేస్తూ రాజకీయ లబ్ధి పొందుతున్నారని, ఈ ద్వంద్వ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికలతో పాటు ఏ ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం గత ప్రభుత్వం రూ.9,700 కోట్లు ఖర్చు చేస్తే, ఈ ప్రభుత్వం కనీసం గుంతలు కూడా పూడ్చలేని స్థితిలో ఉందని ఎద్దేవా చేశారు. ఇకనైనా ప్రతీకార రాజకీయాలు మాని, మిగిలిన ఈ మూడేళ్లలో ప్రజలకు ఉపయోగపడే పనులు చేయకపోతే, కాంగ్రెస్ పార్టీని తెలంగాణ సమాజం శాశ్వతంగా తిరస్కరించడం ఖాయమని కేటీఆర్ తేల్చి చెప్పారు.

## మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూసే శక్తుల పట్ల అప్రమత్తత అవసరం



అమరావతి: శాంతి భద్రతల పరిరక్షణ వ్యవహారంలో కఠినంగా వ్యవహరించాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పోలీసు అధికారులకు సూచించారు. లా అండ్ ఆర్డర్ నిర్వహణ పకడ్బందీగా ఉంటూ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని, ఉల్లంఘనలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని తెలిపారు. కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూసే శక్తుల పట్ల అప్రమత్తతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. నిబంధనలకు అనుగుణంగా పని చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని చెప్పారు. కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయాన్ని నిన్న ఆయన సందర్శించారు. కమాండ్ కంట్రోల్ రూం, ఆఫీసర్స్ జిమ్ తదితర విభాగాలను పరిశీలించారు. కమాండ్ కంట్రోల్ రూంలో డయల్ 100 పనితీరుపై ఆరా తీశారు. అత్యవసర పరిస్థితుల్లో బాధితులు ఫోన్ చేసినప్పుడు సాంకేతికత సాయంతో వారి లొకేషన్ ఎలా గుర్తిస్తారు, దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ సిబ్బందికి సమాచారం ఎలా చేరవేస్తారు తదితర అంశాలను పోలీస్ అధికారులు ఆయనకు వివరించారు. స్నేహపూర్వక సేవలు అందిస్తూ పోలీస్ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి సూచించారు.

## కేరళలో విజయం మాదే.. కేంద్ర హోం మంత్రి అమిత్ షా

మొదటి పేజి తరువాయి



పినరయి విజయన్ ముఖ్యమంత్రిగా ఉన్నంతకాలం ఈ కేసు ముందుకు సాగదని అన్నారు. ఈ కేసును స్వతంత్ర ప్రాతిపదిక కలిగిన సంస్థకు అందించాలని అన్నారు. ఈ మేరకు నూతనంగా ఎన్నికైన బీజేపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అమిత్ షా ప్రసంగించారు. కేరళలో 2026 అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రచారాన్ని వేగవంతం చేశారు. కొచ్చిలో జనవరి 8న జరిగిన పార్టీ 'శక్తి కేంద్ర' సమావేశంలో ఆయన పినరయి విజయన్ నేతృత్వంలోని ప్రభుత్వమే లక్ష్యంగా కీలక వ్యాఖ్యలు చేశారు. శబరిమల ఆలయంలో బంగారం చోరీ, రాష్ట్రంలో పెరుగుతున్న రాజకీయ హింసపై ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. కేరళ శబరిమల ఆలయంలో బంగారం చోరీ కేసులో నిందితులను అక్కడి ఎల్డీఎఫ్ ప్రభుత్వం దాచిపెడుతోందని ఆరోపించారు. అమిత్ షా మాట్లాడుతూ.. శబరిమల ఆలయ హుండీ నుండి 31.5 కిలోల బంగారం చోరీకి గురైంది. ఇంతవరకు కేరళ ప్రభుత్వం నిందితులపై ఎటువంటి చర్యలూ తీసుకోలేదు" అని ఆరోపించారు. రాష్ట్రంలో రాజకీయ హింస పెరిగిందని మండిపడ్డారు. "2023లో 11 మంది బీజేపీ-ఆరెస్సెస్ కార్యకర్తలను పీఎఫ్ఐ కార్యకర్తలు దారుణంగా హత్య చేశారు. ఇలాంటి సంస్థలపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి, కానీ వారు ఆ పని చేయడం లేదు" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎన్?డీఏతోనే కేరళలో అభివృద్ధి సాధ్యం అని అమిత్ షా పేర్కొన్నారు. కేరళ ప్రజల్లో బీజేపీకి మద్దతు పెరుగుతోందని తెలిపారు. ఏటేటా కేరళలో బీజేపీకి ఓటింగ్ శాతం పెరుగుతోందని పేర్కొన్నారు. 2026 లో కేరళలో విజయం సాధించి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా బీజేపీ ముఖ్యమంత్రి ఎన్నికవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రాజధానిపై జగన్ చేసిన కామెంట్లపై యనమల కౌంటర్

అమరావతి: రాజ్యాంగంలో 'క్యాపిటల్' అనే పదమే లేదని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ చెప్పడం విడ్డూరమని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు విమర్శించారు. ఇది ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనమని మండిపడ్డారు. రాజధాని అంశంపై జగన్ గందరగోళంలో ఉన్నారని చెప్పారు. ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, అమరావతి రాజధాని నిర్మాణానికి 33 వేల ఎకరాలు అవసరమన్న జగన్.. ఆ తర్వాత ముఖ్యమంత్రిగా మూడు రాజధానుల సిద్ధాంతాన్ని తెచ్చారని గుర్తుచేశారు. ఒకే అంశంపై మూడు వేర్వేరు సందర్భాల్లో మూడు వేర్వేరు మాటలు చెప్పారని యనమల ఆరోపించారు. అమరావతి నదీ తీరంలో ఉండకూడదని జగన్ అన్నారని గుర్తుచేస్తూ.. ప్రపంచంలోని అనేక జాతీయ రాజధానులు, ప్రధాన నగరాలు నదీ తీరాలపైనే అభివృద్ధి చెందాయనే విషయం జగన్ తెలుసుకోవాలన్నారు. నీటి వనరులు, వాణిజ్యం, రవాణా వంటి కీలక అవసరాల కారణంగా నదీ పరివాహక ప్రాంతాల్లోనే రాజధానులు ఏర్పడ్డాయని యనమల చెప్పారు. డాన్యూబ్ నది తీరం వెంబడి నాలుగు దేశాల రాజధానులు (ఆస్ట్రియా, స్లోవేకియా, హంగేరీ, సెర్బియా) ఉన్నాయని ఆయన గుర్తుచేశారు. నైల్ నదిపై కైరో, థేమ్స్‌పై లండన్, సైన్‌పై పారిస్, పోటోమాక్‌పై వాషింగ్టన్ డీసీ వంటి రాజధానులు ఉన్నాయని చెప్పారు. అయితే, జగన్ వ్యాఖ్యల వెనుక ఉన్న అసలు ఉద్దేశం ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధి చెందకూడదనేదేనని యనమల ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ పెట్టుబడులు, నిధులు రాష్ట్రానికి రాకూడదన్నదే జగన్ లక్ష్యమని మండిపడ్డారు. అమరావతి అభివృద్ధి జరిగితే రాష్ట్రవ్యాప్తంగా ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయి, ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయి, సమగ్ర అభివృద్ధికి బలమైన ఎకోసిస్టమ్ ఏర్పడుతుందని చెప్పారు. ఇది జగన్ కు ఇష్టం లేకపోవడం దురదృష్టకరమని యనమల విమర్శించారు.

## మహిళపై దాడి కేసు... విశాఖ పోలీసుల పనితీరును ప్రశంసించిన సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి




సమాచారం ఇచ్చిన వెంటనే వారు స్పందించిన తీరు అద్భుతమని చెప్పారు. అనంతరం ఆమె స్వయంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి, నిందితుడిని చూసి అతను మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నట్లు నిర్ధారించుకున్నారు. ఈ నేపథ్యంలో, అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవద్దని, బదులుగా మానసిక ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించాలని పోలీసులకు ఆమె విజ్ఞప్తి చేయడం గమనార్హం. ఈ మొత్తం ఘటనపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, విశాఖలో శాంతిభద్రతలు ఎంత అద్భుతంగా ఉన్నాయో చెప్పడానికి ఈ ఘటనే నిదర్శనమని అన్నారు. మహిళల భద్రత విషయంలో విశాఖ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని గుర్తుచేశారు. ప్రజల భద్రతకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా మరింత అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులకు సూచించారు. చిన్న చిన్న ఘటనలను అడ్డం పెట్టుకుని ప్రభుత్వంపై బురద జల్లాలని చూస్తూ, విశాఖ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీయాలని ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

# ఒంటరి మహిళలకు పల్లె బ్రదర్స్ ఆసరా



కేశంపేటనేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట మండలం కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వడ్ల రాములు--రాధమ్మ కుమారుడు వడ్ల యాదగిరి (40) అదృశ్యమవడంతో, ఆయన భార్య సరితతో పాటు ఇద్దరు కూతుళ్లు రక్షిత, వైష్ణవి దుర్భర పరిస్థితుల్లో జీవనం గడుపుతున్నారు. వారి పరిస్థితిని గమనించిన పల్లె బ్రదర్స్ పల్లె ఆనంద్ కుమార్, పల్లె బాలేశ్వర్ మానవతా దృక్పథంతో స్పందించారు. కుటుంబ పోషణ నిమిత్తం ప్రతి నెల రూ.2000 ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించి, ఈ నెల నుంచే సహాయం ప్రారంభించారు. ఇప్పటికే గ్రామంలో ముగ్గురికి నెలవారీగా స్వంతంగా ఆసరా పింఛన్లు అందిస్తున్నామని, ఈ నెల నుంచి వడ్ల సరితకు కూడా ఆసరాగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుర్రి మల్లేష్ గౌడ్, బండ మల్లేష్ యాదవ్, కుమ్మరి కరుణాకర్ పాల్గొన్నారు.

## ఆకతాయి వేధింపులతో మైనర్ బాలిక ఆత్మహత్య ప్రయత్నం



(నేటి శుభోదయ): ఓ ఆకతాయి వేధింపులు తాళలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మైనర్ బాలిక సంఘటన నూజివీడు పట్టణంలో చోటుచేసుకుంది. నూజివీడు పట్టణంలోని రెల్లి పేటకు చెందిన తన కుమార్తె మైనర్ బాలిక ను ఆకతాయి శ్యామ్ సంతోష్ నిత్యం వేధింపులకు గురిచేస్తున్నట్లు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికురాలు



సింగంపల్లి శ్యామల ఆవేదన వ్యక్తం చేసింది. శ్యామ్ తన కుమార్తెను ప్రేమించాలని వేధిస్తూ దాడి చేయడంతో తట్టుకోలేక ఆత్మహత్య ప్రయత్నం చేసినట్లు బాధితురాలి తల్లి శ్యామల వాపోయింది. ఈ మేరకు నూజివీడు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ న్యాయం జరగకపోవడంతో నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న కు తమ గోడు వెళ్ళబోసుకున్నట్లు చెప్పారు. తమకు న్యాయం చేస్తామని సబ్ కలెక్టర్ హామీ ఇచ్చినట్లు బాలిక తల్లి శ్యామల వివరించారు. ఆకతాయి శ్యామ్ సంతోష్ నుండి తమకు ప్రాణభయం ఉన్నదని, రక్షణ కల్పించాలని బాలిక తల్లి శ్యామల విలపించింది.

# ప్రజల ఆరోగ్యం - కూటమి ప్రభుత్వ బాధ్యత

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేసిన ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, జూలకంటి బ్రహ్మానంద రెడ్డి



నేటి శుభోదయ 11జనవరి పలనాడు జిల్లా కారంపూడి : పల్నాడు జిల్లా, కారంపూడి మండలం: స్థానిక మండల కేంద్రంలో రూ.49 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శనివారం శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు మాచర్ల ఎమ్మెల్యే జులకంటి బ్రహ్మానంద రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలకు ఆధునిక వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కారంపూడి ప్రాంత ప్రజలకు ఈ నూతన ఆరోగ్య కేంద్రం ఎంతో మేలు చేకూరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తదుపరి ఎమ్మెల్యే జులకంటి బ్రహ్మానంద రెడ్డి గారు మాట్లాడుతూ, తల్లిదండ్రులు--పిల్లలు--వృద్ధులకు సకాలంలో వైద్య సేవలు అందేలా ఈ కేంద్రాన్ని అన్ని సదుపాయాలతో అభివృద్ధి చేస్తామని ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ప్రజల ఆరోగ్యం పట్ల టిడిపి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, టిడిపి నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## తీగల అనిత హరినాథ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మహమ్మద్ ఇర్షాద్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 11:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో మహేశ్వరం మండలంలోని గట్టుపల్లి గ్రామంలో. కెసిఆర్ రిసార్ట్ లో.. రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది తీగల అనిత హరినాథ్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మహేశ్వరం మండల్ చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్ తో పాటు మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల్ అధ్యక్షులు షేక్ హాజీ బాబా మహేశ్వరం మండల్ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నడికుడ రాకేష్ ముదిరాజ్ తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# విజేతగా నిలిచిన పెద్దపులి నాగారం కుండే పవన్

## ఎల్‌బీ స్టేడియంలో రాజీవ్ గాంధీ ఆల్ ఇండియా అండర్-19 క్రికెట్ టోర్నీ విజేత హైదరాబాద్ జట్టు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 11:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రం లోని పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన కుండే పవన్ హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన రాజీవ్ గాంధీ ఆల్ ఇండియా అండర్-19 క్రికెట్ టోర్నీలో హైదరాబాద్ జట్టు చాంపియన్‌గా నిలిచింది. ఈ టోర్నీలో 4 అంతర్జాతీయ జట్లు,8 రాష్ట్ర జట్లు పాల్గొనగా, హైదరాబాద్ జట్టు తరఫున ఆల్‌రౌండర్ ప్రదర్శనతో కుండే పవన్ (వయస్సు: 19) ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.కుండే చంద్రయ్య కుమారుడైన పవన్ ఫైనల్ మ్యాచ్‌లో 2 ఓవర్లు బౌలింగ్ చేసి 9 పరుగులు మాత్రమే ఇచ్చి 1 వికెట్ పడగొట్టి 4.50 ఎకానమీతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.ప్రస్తుతం పవన్ ఇంట్రెస్ట్ జౌనవల్లు,విద్యా వికాస్ స్కూల్ వెనుకభాగంలో ఉన్న తవక్కల్ క్రికెట్ అకాడమీలో శిక్షణ పొందుతున్నారని, ప్రతిభావంతులైన యువకులు ఈ అకాడమీలో చేరి తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకోవచ్చని కోచ్‌లు తెలిపారు.

## గ్రామీణ యువత ఉత్సాహానికి వేదికగా లేమామిడి ప్రీమియర్ లీగ్

### యువత క్రీడల వైపు మళ్లాలి: ఎస్ఐ రాజకుమార్



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట మండలం లేమామిడి గ్రామంలో నిర్వహిస్తున్న లేమామిడి గ్రామ ప్రీమియర్ లీగ్--9 క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం పోలీస్ ఎస్ఐ రాజకుమార్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఆటను ప్రారంభించి క్రీడాకారులకు, యువతకు శుభాకాంక్షలు తెలిపారు.గ్రామంలో క్రీడలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో గోగు వెంకట్ నారాయణ రెడ్డి, గోగు శశిధర్ రెడ్డి సహకారంతో, గ్రామ మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజకుమార్ మాట్లాడుతూ యువత క్రీడల వైపు మళ్లడం ఆరోగ్యానికి, సమాజానికి మేలు చేస్తుందని, ఇలాంటి పోటీలు క్రీడాస్ఫూర్తి, ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు.ఈ టోర్నమెంట్ ఈ నెల 16న ఫైనల్ మ్యాచ్‌తో ముగుస్తుందని, అనంతరం విజేతలకు నగదు బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సులోచన శ్రీనివాస్, మాజీ సర్పంచులు గోగు శశిధర్ రెడ్డి, శ్రీశైలం గౌడ్, ఉప సర్పంచ్ ప్రమోద్ రెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మహేశ్వరం నియోజకవర్గాన్ని ప్రత్యేక జోన్ చేసేందుకు కృషి: కేఎల్ఆర్

### జిహెచ్ఎంసి ఎన్నికల్లో సత్తా చాటుతాం: కాంగ్రెస్ నాయకుల హామీ



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 11:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో కేఎల్ఆర్ మాట్లాడుతూ... జిహెచ్ఎంసిలో విలీనం చేసిన నాదర్ గుల్, బడంగ్ పేట, బాలాపూర్ డివిజన్లను హైదరాబాద్ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కసరత్తు చేస్తున్నామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి చెప్పారు.త్వరలో డివిజన్ల వారీగా పార్టీ పదవులను భర్తీ చేయనున్న నేపథ్యంలో... నాదర్ గుల్, బడంగ్ పేట డివిజన్ల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వివిధ విభాగాల నేతలు తుక్కుగూడ కార్యాలయంలో కేఎల్ఆర్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... పార్టీ పదవుల్లో సామాజిక సమీకరణ, సీనియార్టీ, పనికి చేసే నాయకులకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని నాదర్ గుల్ కాంగ్రెస్ నేతలకు సూచించారు. యువజన కాంగ్రెస్ కు జిహెచ్ఎంసి ఎన్నికల్లో అవకాశం? త్వరలో జరగనున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ కు అవకాశం కల్పించాలని కెఎల్ఆర్ ను... ఆ విభాగం మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షులు సుభాన్ యాదవ్ కోరారు. ఆయన అభ్యర్థనపై స్పందించిన కిచ్చెన్న... టీపీసీసీ సహా పార్టీ అధినాయకత్వం దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. రిజర్వేషన్లు ఏవైనా హస్తందే హవా పాత బడంగ్ పేట కార్పొరేషన్ పరిధిలో మూడు డివిజన్లల్లో పార్టీ పదవులు భర్తీ తర్వాత... జిహెచ్ఎంసి ఎన్నికలపై దృష్టి పెట్టాలని నేతలను కిచ్చెన్న కోరారు.మహేశ్వరం నియోజకవర్గం సహా పక్క నియోజకవర్గాల డివిజన్లను కలుపుతూ... ప్రత్యేక జోన్ ఏర్పాటు చేసే ప్రక్రియను పరిశీలిస్తున్నట్లు లక్ష్మారెడ్డి.. కాంగ్రెస్ నేతలకు వివరించారు.ఈ కార్యక్రమంలో నాదర్ గుల్, బడంగ్ పేట, అల్మాస్ గూడ, గుర్రంగూడ, బాలాపూర్ గ్రామాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గట్టుపల్లి కేసీఆర్ రిసార్ట్ లో తీగల అనిత రెడ్డి ఘనంగా జన్మదిన వేడుకలు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 11:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గట్టుపల్లి గ్రామంలో.. కెసిఆర్ రిసార్ట్ లో రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో.. మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు వార్డు నెంబర్లు అభిమానులు కార్యకర్తలు అనిత హరినాథ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

# గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలి

### అందెల శ్రీరాములుని మర్యాదపూర్వకంగా కలిసిన అగర్ మియాగూడ గ్రామ సర్పంచ్ బెల్లి స్వప్న శ్రీనివాస్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 11:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల్ అగర్ మియాగూడ గ్రామ సర్పంచ్ బెల్లి స్వప్న శ్రీనివాస్ యాదవ్ రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బెల్లి స్వప్న శ్రీనివాస్ ని మరియు వారి పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ అగర్ మియాగూడ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచేందుకు సర్పంచ్, పాలకవర్గం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పన, రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, పచ్చదనం పెంపొందించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేయాలని, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రామ అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. అగర్ మియాగూడ గ్రామ అభివృద్ధికి తన పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, గ్రామ శాఖ బిజెపి నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# తుమ్మలూరు రోడ్డు సమస్యపై మల్ రెడ్డి రంగారెడ్డికి వినతి పత్రం

### తుమ్మలూరు రోడ్డు సమస్యపై టీఆర్‌డీసీ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డిని కలిసిన గ్రామ సర్పంచ్ తుమ్మటి అండాలు కృష్ణ.



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 11:): మహేశ్వరం మండల కేంద్రం నుంచి తుమ్మలూరు గేట్ వరకు చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమై మూడేళ్లు గడిచినా ఇప్పటికీ పూర్తి కాకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామ సర్పంచ్ తుమ్మటి అండాలు కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశంతో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ తుమ్మటి అండాలు కృష్ణ తెలంగాణ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఆర్‌డీసీ) చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. అసంపూర్ణంగా ఉన్న రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోందని,దుమ్ము కారణంగా ప్రయాణికులు,గ్రామస్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు.ప్రజల భద్రత దృష్ట్యా తుమ్మలూరు రోడ్డు పనులను తక్షణమే పూర్తి చేయాలని కోరారు.గ్రామ ప్రజల సమస్యను సానుకూలంగా స్పందించిన చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి సంక్రాంతి పండగ అనంతరం పెండింగ్ రోడ్డు పనులను తిరిగి ప్రారంభించి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.గ్రామ సర్పంచ్‌గా గెలిచిన రోజు నుంచే గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న తుమ్మటి అండాలు కృష్ణ, జటిలమైన తుమ్మలూరు రోడ్డు సమస్య పరిష్కారానికి ముందడుగు వేయడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌తో పాటు గ్రామ యువకులు పాల్గొన్నారు.


గ్రామపంచాయితి కార్యాలయము - తుమ్మలూరు
మం॥ మహేశ్వరం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
శ్రీమతి తుమ్మటి అండాలు
సర్పంచ్
సెల్:- 8106991451

# హిందువుల ఐక్యతను చాటిచెప్పే మహాసభను విజయవంతం చేయాలి : అందెల శ్రీరాములు

### రోహింగ్యాల అక్రమ నివాసాలతో భద్రతకు ముప్పు :ఆందోళన వ్యక్తం.



( నేటిశుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 10:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ సర్కిల్ మీర్‌పేట్ డివిజన్‌లో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఈ నెల 24న నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సమితి నాయకులు పిలుపునిచ్చారు.ఇటీవల బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా,అలాగే స్థానిక ప్రాంతాల్లో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాల అంశంపై ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు ఈ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా నిర్వహించిన సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు రాఘవ రెడ్డి,ప్రధాన కార్యదర్శి రావినూతల శశిధర్,మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు,ఉపాధ్యక్షులు ఆలే భాస్కర్ హాజరయ్యారు.సమావేశంలో రాఘవ రెడ్డి మాట్లాడుతూ,బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు తీవ్రంగా ఖండించదగినవని,ఇవి కేవలం ఒక వర్గంపై మాత్రమే కాకుండా మానవ హక్కులపై జరుగుతున్న దాడులుగా ప్రపంచం మొత్తం స్పందించాల్సిన అవసరం ఉందని అన్నారు. అనంతరం అందెల శ్రీరాములు మాట్లాడుతూ, ఎక్కడైనా హిందువులపై దాడులు జరిగితే హిందూ సమాజం మొత్తం ఐక్యంగా స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే మన ప్రాంతాల్లో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాల వల్ల దేశ భద్రతకు, స్థానిక ప్రజల జీవన విధానానికి ముప్పు ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ అంశంపై ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని,ప్రజల గొంతుకను ఈ మహాసభ ద్వారా బలంగా వినిపించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ సభ రాజకీయాలకు అతీతంగా హిందూ సమాజ ఆత్మగౌరవానికి సంబంధించినదని,ప్రతి ఒక్కరు కుటుంబ సమేతంగా పాల్గొని సభను చారిత్రాత్మకంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సభ నిర్వహణ,ప్రచారం,జనసమీకరణపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.హిందూ సంఘాలు,యువత,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ప్రణాళికలు రూపొందించాలని నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి నాయకులు సంజయ్ గణాతే,కీసర గోవర్ధన్ రెడ్డి,కోడూరు సోమేశ్వర్,చిల్లంపల్లి రాజశేఖర్,బీజేపీ అధ్యక్షులు ముఖేష్ ముదిరాజ్,బిక్షపతి చారి,పెండ్యాల నరసింహ,మాజీ కార్పొరేటర్లు,వివిధ క్షేత్రాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## తీగల అనిత హరినాథ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సమత ప్రకాష్

### మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 11:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గట్టుపల్లి గ్రామంలో కేసీఆర్ రిసార్ట్ లో తీగల అనిత రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.. సమత ప్రకాష్ మాట్లాడుతూ.. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఎల్లవేళలా సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాటుగా తెలియజేస్తూ రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలిచే విధంగా నా వంతు ప్రయత్నం చేస్తానని తెలియజేయడం జరిగింది

# మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ విస్తృతస్థాయి సమీక్షా సమావేశం..

### యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి రాష్ట్ర ఇంచార్జ్ రోషిని జస్వాలు నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్




మంథని, జనవరి-11, నేటి శుభోదయ: మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ విస్తృత సాయి సమీక్షా సమావేశాన్ని మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, యువ నాయకులు శ్రీను బాబు ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు చీమల సందీప్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ రోషిని జస్వాల్ , యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ మిట్టపల్లి వెంకటేష్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.....యువజన కాంగ్రెస్ ను గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు బలోపేతం చేస్తూ గ్రామ కమిటీలు మండల కమిటీలు వేయాలని అదేవిధంగా రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే దిశగా యువజన కాంగ్రెస్ పని చేయాలని వారు తెలియజేశారు. మీరు చేసే ప్రతి ఒక్క కార్యక్రమాన్ని విత్ ఐవైసీ ఆప్ లో అప్లోడ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లే విధంగా యువజన కాంగ్రెస్ కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి బండ కిషోర్ రెడ్డి, మధుకర్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంకూరి అవినాష్,మంథని మండల అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు పెంటరి రాజు, కమాన్పూర్ మండల అధ్యక్షుడు రాజ్ కుమార్, మంథని ముత్తారం మండల అధ్యక్షుడు వినీత్,రామగిరి మండల అధ్యక్షుడు అవినాష్,మల్హర్ మండల అధ్యక్షుడు గడ్డం క్రాంతి, కాటారం మండల అధ్యక్షుడు చిటూరి మహేష్,మహా ముత్తారం మండల అధ్యక్షుడు జాటోత్ వంశీ నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంథని ప్రభుత్వ బాలుర కళాశాల మైదానం లో నిర్వహిస్తున్న శ్రీపాద క్రికెట్ సంక్రాతి -2026 కప్ కు టాస్ వేసి ఇరు జట్లకు శుభాకాంక్షలు తెలిపారు.

## నందుపల్లి కాంగ్రెస్ పార్టీ తరపున అనిత హరినాథ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 11:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గట్టుపల్లి గ్రామంలో కేసీఆర్ రిసార్ట్ లో తీగల అనిత హరినాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో నందు పల్లి గ్రామస్తులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అజస్, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు షరీఫ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు హబీబ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రయ్య, సాయి శంకర్ తదితరులు యొక్క జన్మదిన వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

## మన సంస్కృతి - మన భవిష్యత్..,!

### రాజానగరం నియోజకవర్గంలో అంబారన్నంటిన సంక్రాంతి సంబరాలు..

### ఎమ్మెల్యే 'బత్తుల' దంపతులకు ఘన సత్కారం..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం ఈస్ట్ గోనగూడెం లో గల ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సు ఫర్ ఉమెన్ ( ఐ.ఎస్.టి.ఎస్.) కాలేజీ నందు సంక్రాంతి పండుగ శోభను ప్రతిబింబిస్తూ ఘనంగా జరిగిన సంక్రాంతి సంబరాలలో శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి ముఖ్యఅతిథిగా విచ్చేసారు. తెలుగు వారి ముఖ్య మైన పండుగ సంక్రాంతి సందర్భంగా విద్యార్థులకు కాలేజీ యాజమాన్యం వారు ఏర్పాటు చేసిన పలు పోటీలు మరియు సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసారు. అనంతరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణని, శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మిని కాలేజీ యాజమాన్యం దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థులు గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించే వేషధారణతో ప్రదర్శనలు ఇవ్వడం పండుగల ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలు తదుపరి తరాలకు చేరాలన్నదే ఇటువంటి కార్యక్రమాల ఉద్దేశమని పేర్కొన్నారు. సంక్రాంతి సందడితో నిండిన ఈ వేడుకలు విద్యార్థుల్లో సాంస్కృతిక అవగాహనను పెంపొందించేందుకు దోహదపదతాయన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మన భూమి మన హక్కు

### పట్టాదారు పాస్ పుస్తకం మన ఆస్తి మన హక్కు:- ఎంపీ,లావు ఎమ్మెల్యే జూలకంటి





నేటి శుభోదయ 11జనవరి పలనాడు జిల్లా కారంపూడి : పట్టాదార్ పాస్ పుస్తకం మన ఆస్తి మన హక్కు అని నరసరావుపేట,ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. కారంపూడి మండలపరిధిలోని ఒప్పిచర్ల గ్రామంలో ఆదివారం వీర లక్ష్మీపురం రెవిన్యూ పరిధిలోనీ రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ చేశారు. 265మంది రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు అందించినట్లు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ.. పట్టాదారు పాస్ పుస్తకం పొందిన రైతుల వివరాలు తప్పులుంటే తహసీల్దార్ కార్యాలయం వెళ్లి సరిదిద్దుకోవడానికి ప్రతి రైతుకి ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు. అలాగే కారంపూడి మండలంలోని మిగతా గ్రామాల్లో కూడా ప్రస్తుతం రీ సర్వే జరుగుతుంది కాబట్టి.. రైతులందరూ కార్యక్రమాన్ని వినియోగించుకొని పొలం ఉన్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వం నుండి రాజముద్ర తో కలిగిన పట్టాదార్ పాస్ పుస్తకాన్ని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ , ఆర్ ఐ వేముల శ్రీనివాస రావు, గ్రామ విఆర్వోలు,ఇతర అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## నాగారం గ్రామంలో ఆదివారం అంగడి వారాంతపు సంత ప్రారంభించిన 3 గ్రామాల సర్పంచులు



మంథని రూరల్, జనవరి-11, నేటి శుభోదయ : మంథని మండలం నాగారం గ్రామంలో కీర్తిశేషులు బూడిద లింగయ్య (లక్కారం లింగయ్య) గారి స్మారకార్థంగా ఏర్పాటు చేసిన ఆదివారం అంగడి (వారాంతపు సంత) ను నాగారం గ్రామ సర్పంచ్ బెల్లంకొండ శ్రీదేవి - సత్యనారాయణ రెడ్డి, పరిసర గ్రామలైన కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య , మల్లేపల్లి గ్రామ సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ ల చేతుల మీదుగా ఆదివారం నాగారం గ్రామంలో వారాంతపు సంతను ప్రారంభించారు. ఈ సందర్భంగా 3 గ్రామాల నూతన సర్పంచులు మాట్లాడుతూ.... సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా పోతారం మల్లేపల్లి కన్నాల నాగారం



గుంజపడుగు గ్రామాలకు అణువుగా నాగారం గ్రామంలో ఆదివారం అంగడి వారసంత ఏర్పాటు చేయడం వల్ల ప్రజలందరికీ చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఇట్టి ప్రతి ఆదివారం రోజున జరిగే అంగడిని మంథని మండల పరిధి గ్రామాలైన ప్రజలు నాగారం పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి తోకల మల్లేష్ కీర్తిశేషులు బూడిద లింగయ్య వారసులు మంథని గౌరక్క బూడిద శంకర్ బూడిద గట్టయ్య బూడిద శ్రీకాంత్ వార్డు మెంబర్లు బూడిద తిరుపతి తోకల శైలజ ఆర్ఎంపీ డాక్టర్ మచ్చ శంకరయ్య నాయకులు బూడిద విష్ణువర్ధన్ మద్రి శీను రేగళ్ల తిరుపతి మాజీ వార్డు సభ్యురాలు దాసరి తార కారోబార్ ఊరకొండ సురేష్ గ్రామపంచాయతీ సిబ్బంది గడ్డం రాజయ్య హమాలీ సంఘం నాయకులు మంథని రాజయ్య ఉడుత పర్వతాలు యాదవ్, కూరగాయల దుకాణదారులు తదితరులతో పాటు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిలో కాంగ్రెస్ సంక్రాంతి సందడి

### - పార్టీ సందేశాన్ని చేరవేసిన పతంగులు..!



నేటి శుభోదయ ప్రతినిధి కూకట్పల్లి: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని, కూకట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు ప్రజల్లో పార్టీ సందేశాన్ని వినూత్నంగా చేరవేశారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు కుక్కల వినయ్ ముద్గిరాజ్ ఆధ్వర్యంలో ఆదివారం ఫతేనగర్ పైప్ లైన్ రోడ్ వద్ద కాంగ్రెస్ అగ్ర నాయకుల చిత్రాలతో కూడిన ప్రత్యేక పతంగుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ హాజరై చిన్నారులు, యువకులతో కలిసి సంక్రాంతి సంబరాల్లో క్రియాశీలకంగా పాల్గొని వారికి పతంగులు పంపిణీ చేశారు. ముఖ్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, కూకట్‌పల్లి ఇంచార్జ్ బండి రమేష్, నిర్వాహకుడు వినయ్ ముదిరాజ్ చిత్రాలతో ముద్రించిన పతంగులు ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంక్రాంతి పండుగ వాతావరణంలో చిన్నారులు, యువత ఉత్సాహంగా పాలుపంచుకుంటూ ఆనందించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, ఇలాంటి ప్రజాకర్షక కార్యక్రమాల ద్వారా పండుగ ఉత్సాహాన్ని రెట్టింపు చేయడమే కాక, కాంగ్రెస్ పార్టీ సందేశాన్ని, ముఖ్య నాయకుల గుర్తింపును ప్రజలలోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు ఇది దోహదపడుతుందని తెలిపారు. పార్టీ సందేశం పతంగుల రూపంలో ఆకాశంలో విహరిస్తూ అందరికీ చేరవేస్తున్నామని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రోటోకాల్ కార్యదర్శి సూరజ్ తివారి, అశోక్, రమేష్, క్యాసరాజు ఇతర కాంగ్రెస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## వైఎస్ ఎంపీపీ మైనరబాబుని పరామర్శించిన ఎంపీపీ శ్రీవల్లీ వీరబాబు.



నేటిశుభోదయ-గోకవరం.: రాజమండ్రి డెల్టా హాస్పిటల్ లో గుండె శత్ర చికిత్స చేయించుకున్న జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం తంటికొండ గ్రామానికి చెందిన వైస్ ఎంపీపీ మరియు కాకినాడ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ మడికి మైనర్ బాబు ని పరామర్శించిన గోకవరం మండల పరిషత్ అధ్యక్షులు సుంకర శ్రీవల్లీ వీరబాబులు మైనర్ బాబు యొక్క యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.మైనర్ బాబు కుటుంబ సభ్యులుకి ధర్యం చెప్పి మీకు ఎటువంటి అవసరతలు ఉన్న మేము ఉన్నాం అని భరోసా ఇచ్చారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం వినోద్ రాథోడ్

### క్రీడాకారులకు నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి వినోద్ రాథోడ్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 11:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పడమటితండా గ్రామ సర్పంచ్ వినోద్ రాథోడ్ మాట్లాడుతూ.. గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం జరిగిందని క్రీడలతోనే మానసిక ఉల్లాసం, సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన అనంతరం గ్రామాలలో యువత క్రీడల పట్ల ఆసక్తి చూపటం శుభ పరిణామం అని అన్నారు క్రీడలలో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని యువ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి ఆటల పోటీలో ఎంతో దోహదపడతాయని అన్నారు క్రీడాకారులకు తన ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో... కే లక్ష్మణ్, పి భాస్కర్, కే మోహన్, వి శ్రీను, కే బాబులల్, అంబరు కే బాబు మాట్లాడుతూ మొదటి బహుమతిగా రెండో బహుమతిగా గెలుపొందిన వ్యక్తులకు గుర్తుండిపోయేలాగా బహుమతులు అందజేస్తామని తెలియజేయడం జరిగింది

## ఆదర్శ దంపతులు అవార్డు అందుకున్న డాక్టర్ చిరంజీవి శ్రీమతి హానీ ఫ్లోరెన్స్



నేటి శుభోదయ హైదరాబాద్: రవీంద్రభారతలో శ్రీ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆదర్శ దంపతుల అవార్డు కార్యక్రమానికి మాజీ కేంద్రమంత్రివర్యులు సముద్రాల వేణుగోపాల చారి మరియు దైవజ్ఞశర్మ గారు హాజరయ్యారు. పర్యావరణ రంగంలో సేవ చేసినందుకు గాను డాక్టర్ చిరంజీవి శ్రీమతి హనీ ఫ్లోరెన్స్ గారి నీ ఆదర్శ దంపతుల అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో డాక్టరేట్ అందుకున్నాను గురుతర మైన బాధ్యతతో సేవ చేస్తున్న సందర్భంగా వల్లూరి ఫౌండేషన్ అవార్డు తమ నవేగా సమస్త మీద ఇంకా ఉన్నతమైన బాధ్యతను పెంచిందని తెలిపారు. పర్యావరణ మీద తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తమ సంస్థ తరఫున విశేషంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బాపట్ల జిల్లాలో వైద్యరంగంలో విశేషంగా కృషి చేసినందుకుగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేకంగా అభినందించిందని డాక్టర్ చిరంజీవి తెలిపారు.

## బోనకల్ గ్రామపంచాయతీ పరిధిలో మంచినీరు-పారిశుద్ధ్య పనులపై గ్రామపంచాయతీ కార్యదర్శి కోల రాజేశ్వరి ఆకస్మిక తనిఖీలు



రాథోడ్, బోనకల్ :; **(నేటి శుభోదయ):** బోనకల్ గ్రామపంచాయతీలో కొనసాగుతున్న మంచినీటి సరఫరా, పారిశుద్ధ్య పనులను గ్రామపంచాయతీ కార్యదర్శి కోల రాజేశ్వరి దగ్గరుండి పరిశీలించారు. గ్రామంలో తాగునీరు నిరంతరంగా అందుతోందా, మిషన్ భగీరథ పైప్‌లైన్లు సక్రమంగా పనిచేస్తున్నాయా అనే అంశాలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ, చెత్త సేకరణ, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు. దీంతోపాటు నర్సరీ పనులను కూడా ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా శుభ్రత చర్యలు మరింత మెరుగుపరచాలని సంబంధిత పారిశుద్ధ్య సిబ్బంది కి ఆమె సూచనలు ఇచ్చారు.

## మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును కలిసిన ఆర్యవైశ్య సంఘం నాయకులు



ముత్తారం:నేటి శుభోదయ-11: ముత్తారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్యుల చిరకాల కోరికైన వాసవి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికై రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును వాసవి ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి,మండల కేంద్రంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని కోరుతూ మంత్రికి వినతి పత్రం అందజేశారు.సంఘం విన్నపంపై సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు వెంటనే నిధుల మంజూరు ప్రక్రియను చేపట్టాలని సంబంధిత అధికారులకు సిఫార్సు చేశారు.?ఈ సందర్భంగా ముత్తారం ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ.. ఆర్యవైశ్యుల విన్నపాన్ని మన్నించి తక్షణమే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబుకు,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కమ్యూనిటీ హాల్ నిర్మాణం వల్ల మండలంలోని ఆర్యవైశ్య కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని వారు ఆనందం వ్యక్తం చేశారు.?ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, అధ్యక్షుడు గడ్డం శ్రీధర్,ఉపాధ్యక్షుడు లింగ ఉమా శంకర్,జిల్లా కార్యవర్గ సభ్యుడు గౌరిశెట్టి సత్యనారాయణ, కోటగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చేవేళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య సమక్షంలో కాంగ్రెస్ లోకి మాజీ ఎంపీటీసీ సుమలత జైపాల్ రెడ్డి



**(నేటి శుభోదయ):** కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన, సంక్షేమ పథకాల అమలు నచ్చి బి ఆర్ ఎస్ పార్టీ పెద్ద మంగళవారం గ్రామ మాజీ ఎంపీటీసీ పాటి సుమలత జైపాల్ రెడ్డి, పాటి సుధాకర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథలయ చైర్మన్ ఎలాగంటి మధుసూదన్ రెడ్డి, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు షాబాద్ దర్శన్, మొయినాబాద్ మండల పిఏసిఎస్ చైర్మన్ మందాడి చంద్రారెడ్డి, పెద్ద మంగళారం మాజీ సర్పంచ్ చేగురి రామకృష్ణ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగ మాజీ ఎంపీటీసీ పాటి సుమలత జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాధరణ పొందుతూ సుస్థిర అభివృద్ధికై పాటుపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో బంగారు తెలంగాణ దిశగా అడుగులేస్తున్న చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం అదృష్టంగా భావిస్తున్నాని అన్నారు. కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాబన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి చంద్రారెడ్డి, మందాడి రాఘవరెడ్డి, హిమాయత్ నగర్ మాజీ సర్పంచ్ పల్లగొల్ల మల్లేష్ యాదవ్, సురంగల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం వెంకట్ రెడ్డి, పల్లగొల్ల అశోక్ యాదవ్, మాజీ ఎంపీటీసీ పట్నం రాం రెడ్డి, రేణుట్ల రాజు గౌడ్, బేగరి రాజు, కొత్తపల్లి విక్రంరెడ్డి, కమ్మరి యాదగిరి చారి, ఏం సురేందర్ రెడ్డి, రామ్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శిగా జెన్నపల్లి పద్మకృష్ణ



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 11:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని మాణిక్యమ్మ కూడా గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ జెన్నపల్లి పద్మకృష్ణ ని రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శిగా జిల్లా సర్పంచుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది మాణిక్యమ గూడా గ్రామ సర్పంచ్ పద్మకృష్ణ మాట్లాడుతూ... నాపై నమ్మకం ఉంచి ఈ యొక్క బాధ్యతను అప్పజెప్పినందుకుతెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు చింపుల సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాదేపల్లి సిద్ధార్థ సర్పంచుల సంఘం మందిపల్ వెంకట్ రాష్ట్ర సెక్రటరీ, మధుసూదన్ గుప్తా ఆధ్వర్యంలో. రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు లక్నాపురం శివశంకర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కార్యనిర్వాక అధ్యక్షులు మాధవి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శులు ఈ రవి, జె పద్మకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు.. గొటికే గోపాల్ రెడ్డి, జక్క రవీందర్ రెడ్డి, బొప్పిడి గోపాల్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి.. మూడవత్ శ్రీను రంగారెడ్డి జిల్లా సర్పంచులు అందరికీ పేరుపేరునా మాణిక్యమ్మ గూడ గ్రామ సర్పంచ్ జెన్నపల్లి పద్మకృష్ణ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు

## తెలంగాణ మూవీ టివి డిజిటల్ ఆర్టిస్టు యూనియన్ కార్యాలయంలో నేటి శుభోదయ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ





నేటి శుభోదయ హైదరాబాద్: అమీర్పేట తెలంగాణ మూవీ టీవీ ఆర్టిస్ట్ యూనియన్ ఆఫీసులో క్యాలెండర్ ఆవిష్కరణ ఈ కార్యక్రమానికి యూనియన్ అధ్యక్షుడు శ్రీ రాజశేఖర్ చేతుల మీదుగా ఎడిటర్ శ్రీ గోంగూర శ్రీనివాస్ సమక్షంలో క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది, ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీ నూకరాజు, కోశాధికారి శ్రీ ఎస్ ఆర్ ఎస్ ప్రసాద్, ఓ ఎస్ శ్రీ కే పుల్లారెడ్డి,జే ఎస్ శ్రీ రామ్మోహన్, ఈ సి సభ్యులు మల్లాది వేంకట కుటుంబ శర్మ, ర్యాలీ మోహన్ రావు, వాలి సత్య ప్రకాష్, సంజీవ్ రావు, సభ్యులు పలాది శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జడ్పీ చైర్పర్సన్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు ఎస్సీ సెల్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ నందిగామ నర్సింహా



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 11:): రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఈ రోజు రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఘనంగా శాలువాతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ నందిగామ నర్సింహా పాల్గొని,జడ్పీ చైర్పర్సన్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజాసేవలో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు

## రుద్రారం గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని /మలహార్, జనవరి-11, నేటి శుభోదయ: మంథని నియోజకవర్గం మల్హార్ మండలం లోని రుద్రారం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కొండ రాజయ్య,బడితల వెంకటస్వామి, కొండ వంశీ నాన్నమ్మ లను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రావిశెట్టి రాధమ్మ, రేగటి మణెమ్మ, పగడాల రాజవ్వ లు ఇటీవల మరణించగ వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్. అయన వెంట కుంభం రాఘవ రెడ్డి,బి ఆర్ ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.



# ప్రజల జీవన ప్రమాణాలు పెంపుకు ప్రభుత్వం కృషి...

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

- అర్హులైన పేదలకు రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు
- 96 లక్షల కుటుంబాలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా
- 800 మెగా వాట్ల నిర్మాణానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం
- 5 లక్షల ప్రభుత్వ ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా అమలు
- పేదలకు అండగా ఉన్న ఇందిరమ్మ ప్రభుత్వాన్ని ప్రజలు బలోపేతం చేయాలి
- రామగుండంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్ని లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం





మంథని / రామగుండం, జనవరి -11, నేటి శుభోదయ: ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దుదిల్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్



కుమార్ , ప్రభుత్వ సలహాదారు హర్క వేణుగోపాల్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్లు, జే.అరుణ శ్రీ డి. వేణు, ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, లతో కలిసి రామగుండంలో పర్యటించి నగరంలో వివిధ డివిజన్ లలో 80 కోట్ల 52 లక్షల రూపాయలతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు, టి.యూ.ఎఫ్.ఐ.డి ద్వారా 88 కోట్ల 90 లక్షల రూపాయలతో చేపట్టనున్న నీటి సరఫరా పైప్ లైన్ నిర్మాణ సరఫరా, ఆర్-బీ శాఖ ద్వారా చేపట్టనున్న 6.5 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం నగరంలో నిర్మించిన 633 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు ,494 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రామగుండం జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో లిడిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ఢిల్లీలో బడ్జెట్ తయారీ సంబంధిత సమావేశం ఉన్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే పట్టుబట్టి ఈ కార్యక్రమానికి తనను రప్పించారని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకుని పని చేయడం ప్రజా ప్రతినిధులు ఉండాల్సిన కీలకమైన అంశమని, రాష్ట్ర క్యాబినెట్ లోని మంత్రులందరిపై ఒత్తిడి పెంచుతూ రామగుండం ప్రాంతానికి అవసరమైన పనులు స్థానిక ఎమ్మెల్యే చేయించుకుంటున్నారని డిప్యూటీ సీఎం ప్రశంసించారు. గత పాలకులు పేదలకు వ్యతిరేకంగా పని చేశారని , ప్రజల కష్టాలను చూసి ప్రతిపక్ష నాయకుడిగా ఆ రోజులలో ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పీపుల్స్ మార్చ్ పేరిట పాదయాత్ర నిర్వహించి, ఈ ప్రాంత సమస్యలను ఆనాడే గుర్తించడం జరిగిందని అన్నారు. పేద ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే విధంగా ప్రజా ప్రభుత్వం మొదటి సంవత్సరమే 22 వేల 500 కోట్లతో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని అన్నారు. పేదలు ఆత్మగౌరవంతో జీవించాలని లక్ష్యంతో ప్రభుత్వం ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని చెప్పారు. పేద ప్రజలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకొని గృహప్రవేశం చేసినప్పుడే ప్రభుత్వానికి సంతోషం ఉంటుందని అన్నారు. 96 లక్షల కుటుంబాలకు ప్రభుత్వం లబ్ధిదారుడికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ప్రతినెల ఉచితంగా సరఫరా చేస్తుందని అన్నారు.

29 లక్షల వ్యవసాయ పంప్ సెట్లకు 24 గంటల త్రీ ఫేస్ విద్యుత్తు , 52 లక్షల పైగా నిరుపేద కుటుంబాలకు 200 యూనిట్ల చొప్పున ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, 8600 కోట్ల రూపాయలు ఖర్చు చేసి మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని అన్నారు. పేద మధ్య తరగతి కుటుంబాలను దృష్టిలో పెట్టుకుని పాలన కొనసాగిస్తున్నామని అన్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ ఆర్థిక శక్తిగా తెలంగాణ అభివృద్ధి చెందాలని లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పాలకుర్తి ఎత్తిపోతల పథకం పనులు త్వరలో చేపడతామని అన్నారు.స్థానికంగా రామగుండం ప్రాంత ప్రజలకు థర్మల్ పవర్ ప్రాజెక్ట్ తో భావోద్వేగ సంబంధం ఉందని, ఎమ్మెల్యే, మంత్రి శ్రీధర్ బాబు కృషి మేరకు రాష్ట్ర క్యాబినెట్ రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి ఆమోదం తెలిపిందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ,ఎన్టిపిసి , సింగరేణి, కేశోరాం సిమెంట్స్, ఎరువుల కర్మాగారం వంటి ప్రాజెక్టుల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత రామగుండం ప్రాంతంలో 10 సంవత్సరాలపాటు ఎటువంటి ప్రాజెక్టులు గత పాలకుల హాయంలో తేలేదని డిప్యూటీ సీఎం విమర్శించారు. సింగరేణి కాలరీస్ సంస్థ కాపాడేందుకు రేర్ ఎర్త్ మేటిరియల్స్ మైనింగ్ లో కూడా భాగస్వామ్యం అయ్యేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని తెలిపారు. సింగరేణి కార్మికులకు, జెన్ కో, డిస్కంలో పనిచేసే సిబ్బందికి ప్రభుత్వం కోటి రూపాయల ప్రమాద బీమా కల్పించిందని, అదే రీతిలో రాష్ట్రంలో పనిచేసే ఐదు లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులకు కూడా కోటి రూపాయల బీమా ప్రభుత్వం ప్రారంభిస్తుందని అన్నారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి మాట నెర వేరుస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉగాది నుంచి పేదలకు సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశామని అన్నారు. గత పాలకుల హయాంలో పేదల కోసం ఇల్లు నిర్మించ లేదని వారి కోసం మాత్రం పెద్ద పెద్ద భవనాలు కట్టుకున్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. రాజకీయాలకతీతంగా నిరు పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామని అన్నారు. కక్ష సాధింపు చర్యలకు తమ ప్రభుత్వం దూరంగా ఉంటుందని గత ప్రభుత్వం ఎంపిక చేసిన లబ్ధిదారుల పేర్లు మార్చకుండా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మౌలిక వసతులు కల్పించి అందిస్తున్నామని అన్నారు.కార్పొరేషన్ పరిధిలో మరో తహసిల్దార్ నియమించే దిశగా క్యాబినెట్ లో అవసరమైన నిర్ణయం త్వరలో తీసుకుంటామని తెలిపారు. రైతన్నలకు 21 వేల కోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ అందించామని తెలిపారు. మొండి గోడలుగా ఉన్న 633 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను రామగుండం నగరంలో నేడు పంపిణీ చేస్తున్నామని, మరో 300 ఇండ్లకు లబ్ధిదారులను ఫైనల్ చేస్తే వారికి నిధులు కేటాయించి పెండింగ్ పనులు పూర్తి చేయించే కార్యక్రమం చేపడతామని అన్నారు. 1717 లబ్ధిదారులకు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూం ఇండ్లు నేడు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సింగరేణి పరివాహక ప్రాంతంలో సింగరేణి కార్మికుల ఇంటి స్థలాలు క్రమబద్ధికరించేందుకు గతంలో వైయస్సార్ జారీ చేసిన 76 ఉత్తర్వులను నేడు మరోసారి అమలు చేసి అర్హులైన కార్మికులకు తప్పనిసరిగా ఇంటి పట్టాలు పంపిణీ చేస్తామని తెలిపారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రామగుండం ప్రాంతంలో ఉన్న నిరుపేదలు, యువకులు, కార్మికులకు మంచి చేయాలని ఉద్దేశంతో స్థానిక ఎమ్మెల్యే నిరంతరం పని చేస్తున్నారని మంత్రి ప్రశంసించారు. చివరి ఆయకట్టుకు సాగు నీరు అందించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే పని చేస్తున్నారని చెప్పారు. నగరంలో రోడ్డు వెడల్పు పనుల వల్ల నష్టపోయే నిర్వాసితులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాణిజ వ్యాపార సంస్థలు నగరంలో వృద్ధి చెందాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. నిరుద్యోగ యువతకు స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. నేడు 600 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు నాంధి పలికామని అన్నారు. ఇందిరమ్మ కమిటీ ఏర్పాటు చేసి పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేసి 479 మంది అర్హులకు నేడు ప్రొసీడింగ్ కాపీలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. అర్హత ఉండి ఇండ్లు రానివారు ఎవరు ఆందోళన చెందవద్దని, రాబోయే దశలలో మరిన్ని ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు. మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి 10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, నూతన రేషన్ కార్డుల జారీ, రేషన్ ద్వారా ప్రతి లభిదారుడుకు నెలకు 6 కిలోల సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. 800 మెగా వాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం జన్ కో లేదా ఎన్.టి.పి.సి ద్వారా ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. వైయస్సార్ హయంలో 18 వేల ఇండ్లకు క్రమబద్ధీకరణ పట్టాలు పంపిణీ చేశామని, పెండింగ్ దరఖాస్తులను త్వరలోనే పరిశీలించి పట్టాలు పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను వక్రీకరిస్తూ సామాజిక మాధ్యమాల ద్వారా చేస్తున్న అబద్ధపు ప్రచారాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నగరంలో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా తప్పనిసరిగా పరిష్కరిస్తామని అన్నారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, వెనుకబడిన రామగుండం ప్రాంతం అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. వైయస్సార్ హయాం నుంచి సింగరేణి ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి ప్రారంభమైందని అన్నారు. రాష్ట్రానికి అతి పెద్ద సంపద సింగరేణి సంస్థ , అర్హులైన సింగరేణి కార్మికులకు ఇంటి స్థలాలు అందించాలని రెవెన్యూ శాఖ మంత్రి మంత్రి విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులకు సొంతిల్లు నిర్మిస్తామని గతంలో కేసీఆర్ మోసం చేశారని, మన ప్రజా ప్రభుత్వం చిత్ర స్థాయిలో పనిచేసే ప్రతి అర్హులైన జర్నలిస్టులకు సొంత ఇండ్లు మంజూరు చేస్తుందని మంత్రి తెలిపారు. సమాజంలో చిన్న చూపు ఉన్న ట్రాన్స్ జెండర్లకు పెన్షన్ మంజూరు చేయాలని గత ప్రభుత్వంలో అసెంబ్లీలో ప్రశ్నించినప్పటికీ అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని, మన ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. రామగుండంలో ఆలయాల అభివృద్ధి కోసం సుమారు మూడు కోట్ల రూపాయలు దేవాదాయ శాఖ తరపున మంజూరు చేస్తామని, అవసరమైన మరిన్ని నిధులు ముఖ్యమంత్రి ఎస్. డి ఎఫ్ నుంచి మంజూరు చేసుకునేందుకు కృషి చేయాలని మంత్రి సూచించారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమ కార్యక్రమాల చేస్తూనే ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన పై దృష్టి సారించిందని అన్నారు. రామగుండం నగర సర్వతో ముఖాభివృద్ధికి ఎమ్మెల్యే చిత్తశుద్ధితో పని చేస్తున్నారని అన్నారు. సింగరేణి మెడికల్ బోర్డు నుంచి కార్మికులకు ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. చిన్నతనంలో తాము చదువుకున్న పాఠశాలకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయాలని అన్నారు.

ఎస్సీ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాన్ని ప్రతిపాదనలు పంపాలని మంత్రి ఎమ్మెల్యే కు సూచించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, 10 నుంచి 15 సంవత్సరాలు పెండింగ్ ఉన్న అంశాలను పరిష్కరించి నేడు 1700 పైగా నిరుపేద కుటుంబాలకు వివిధ పథకాల ఇండ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు.మేడిపల్లి గ్రామంలో దారిద్ర రేఖ దిగివకు ఉన్న 212 నిరుపేద కుటుంబాలకు, జనగామ గ్రామంలో 31 మంది ట్రాన్స్ జెండర్లకు, గోదావరిఖనిలో వరద ప్రభావిత ప్రాంతాలకు చెందిన 129 మంది పేద కుటుంబాలకు, మారేడు పాక గ్రామంలో చాలా కాలంగా పెండింగ్ ఉన్న సింగరేణి భూ సమస్య పరిష్కారం చేసి 162 కుటుంబాలకు, జిఓ 76 పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించి పట్టాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. నేడు పట్టాలు పంపిణీ చేసిన 633 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు 2 నెలల లోపు గృహప్రవేశం చేసే విధంగా అవసరమైన డ్రైనేజీ, ఇతర మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారు. రామగుండం నగర వ్యాప్తంగా 494 మంది నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇళ్ల పట్టాల పంపిణీ మాత్రమే కాకుండా రామగుండం నగర అభివృద్ధి కోసం 169 కోట్ల పైగా నిధులతో చేపట్టిన త్రాగునీటి సరఫరా, సివరేజ్ ప్లాంట్ల నిర్మాణం వంటి పనులకు శంకుస్థాపన చేసుకున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాల కాలంలో రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో 562 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, గత 10 సంవత్సరాల పాటు రామగుండం నగరాన్ని అప్పటి పాలకులు నిర్లక్ష్యానికి గురి చేశారని అన్నారుఅబశ్రీశ్రీ. 800 మెగా వాట్ల థర్మల్ విద్యుత్ కేంద్ర ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను ప్రభుత్వం గుర్తించి సంస్థ లాభాల్లో వాటా కింద బోనస్ అందించిందని అన్నారు. మేడిపల్లి లో పీపీఏ పద్దతులో విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. గతంలో వైఎస్ఆర్ 18 వేల నిరుపేదలకు పట్టాలు పంపిణీ చేశారని, మరో 7 వేల పేదలకు పట్టాల పంపిణీ అవసరం ఉందని అన్నారు. రామగుండం నగరంలో మరో తహసిల్దార్ కార్యాలయం, జూనియర్ కళాశాల భవనం అవసరం ఉందని , వెంటనే మంజూరు చేయాలని కోరారు. ట్రాన్స్ జెండర్ సంక్షేమం కోసం ప్రభుత్వం మొదటి సారి హైదరాబాద్ లో ట్రాఫిక్ పోలీస్ ఉద్యోగం అందించారని, నేడు మన రామగుండం లో మరో 50 మంది ట్రాన్స్ జెండర్ లకు ఇంటి పట్టాలు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు.రామగుండం జనరల్ ఆసుపత్రి నిర్మాణానికి మరో 50 కోట్ల మంజూరు చేసి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అన్నారు. వ్యాపార, వైద్య, పర్యాటక కేంద్రంగా రామగుండం అభివృద్ధి చేస్తామని తెలిపారు. రామగుండం లో దేవాలయాలను పురావస్తు శాఖ ద్వారా 12 కోట్ల అభివృద్ధి చేయాలని కోరారు. నగరంలో నిర్మించిన 700 ఇండ్లకు మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు పంపిణీ చేశామని, పెండింగ్లో ఉన్న మరో 150 ఇండ్లకు నిదుర మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అంతర్గా లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పూర్తి చేసామని, అదేవిధంగా ప్రభుత్వం పాలకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు 450 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని, డిపిఆర్ తయారీ పనులు వేగవంతం చేయించాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డి.వేణు, జే.అరుణశ్రీ, డిసిపి రాంరెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ , పిడి హౌసింగ్ రాజేశ్వరరావు,ప్రజా ప్రతినిదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

### ఉత్సవ భరితంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో

## గురువులకు ఘన సన్మానం

**పిండిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1981... 82 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం.**







తిరుమలాయపాలెం జనవరి 10 ( నేటి శుభోదయ): తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిండిప్రోలు వివిధ గ్రామాలకు చెందిన ఎస్ ఎస్ సి 1981.. 82 బ్యాచ్ పూర్వ విద్యార్థులు 44 వసంతాల సమ్మేళనం సందర్భంగా గురువులకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆదివారం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా తమ జీవితాలకు దిశానిర్దేశం చేసిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దటంలో గురువుల పాత్ర అనిర్వేచనీయమని ఈ సందర్భంగా పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు జి శంకరయ్య, ఏ బాపూజీ రావు, ఆర్ రామాంజనేయ స్వామి, హైమావతి ఎస్, బి జమాల్ సాబ్ ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు నామవరపు బాబు, ఉపాధ్యాయులు ను ఘనంగా సన్మానించారు. ఈ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు ఉన్నం శ్రీనివాసరావు, రావూరి భరద్వాజ, ఇంజమ్ యాకుబ్రావ్, డి శ్రీనివాస్, చామకూరి వెంకన్న, గుర్రం అమ్మయ్య, వడ్లమూడి వెంకన్న, బి జనార్దన్, జి అరుణ, డి సుజాత, ఇందిరా తదితరులు ఆనాటి మొదటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ గురువుల సేవలను కొనియాడారు. గురువులు మాట్లాడుతూ విద్యార్థులు వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి గర్వకారణం అని తెలిపారు. ఇలాంటి పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు తరతరాల మధ్య అనుబంధాన్ని మరింత బలపరుస్తాయని అభిప్రాయం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో పూర్వ విద్యార్థులు అందరం ఒక కమిటీగా ఏర్పడి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు.

---

## కార్మిక కర్షక జాతకు తిరుమలాయపాలెం మండల కమిటీ ఘన స్వాగతం



తిరుమలాయపాలెం జనవరి 10 (నేటి శుభోదయ): కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడలను వెంటనే రద్దు చేయాలని మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి, బిబి జిరాంజీ పేరుతో కూలీలను మోసం చేసే చట్టాన్ని రద్దు చేయాలని, విద్యుత్తు చట్టాన్ని ప్రైవేటు పరం చేయొద్దని కేంద్రంలో నరేంద్ర మోడీ అవలంబిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాన్ని నిరసిస్తూ జీపుజాత గ్రామ గ్రామాలు తిరుగుతూ విస్తృతంగా మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం కొనసాగిస్తున్నారు. ఈ జాత లో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కళ్యాణం వెంకటేశ్వరరావు, తుమ్మ విష్ణువర్ధన్, రైతు సంఘం నాయకులు మాదినేని రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు మెరుగు సత్యనారాయణ, పొన్నం వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ బిజెపి పాలన కార్మికుల పట్ల వ్యవసాయ కూలీల పట్ల రైతు కూలీల పట్ల నిరంకుశంగా పాలన సాగిస్తున్నాడని యావత్ ప్రజానీకానికి నష్టం కలిగిస్తున్న నాలుగు లేబర్ కోడలు తీసుకొచ్చి తీవ్ర నష్టం కలిగించడాన్ని వారు ఈ సందర్భంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ జాతాలో సిఐటియు జిల్లా శ్రామిక మహిళా కన్వీనర్ పిన్నింటి రమ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పెరుమాళ్ళపల్లి మోహన్ రావు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జిల్లా ఉపేందర్, సిఐటియు జిల్లా నాయకులు ఎస్కే బషీరుద్దీన్, డోనోజు లక్ష్మయ్య, డివిజన్ కార్యదర్శి సంద్ర ప్రసాద్, కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు కొమ్ము శ్రీను, సిఐటియు మండల కన్వీనర్ వసపంగు వీరన్న, రైతు సంఘం మండల అధ్యక్షులు తుళ్లూరు నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కొత్తపల్లి వెంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ నాయకులు అంగిరేకుల నరసయ్య, నెరుసుల వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కొల్చలం స్వామి, కెవిపిఎస్ నాయకులు పోలపొంగ ముత్తయ్య, రైతు సంఘం నాయకులు పోలబోయిన ముత్తయ్య, గ్రామపంచాయతీ వర్కర్స్ మండల అధ్యక్షుడు ఎస్కే బషీర్ , రవి మధ్యాహ్న భోజన సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఉపేంద్ర, ఉప్పమ్మ, భాగ్యమ్మ, హమాలీ కార్మిక సంఘం మండల నాయకులు అశోకు, తదితరులు ఈ జాతాలో పాల్గొని జయప్రదం చేశారు.

---

### చిన్న మేడారం సమ్మక్కసారాలమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరించిన

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య**



యాదాద్రి భువనగిరి జిల్లా (నేటి శుభోదయ): రాజపేట మండలం కుర్రారం చిన్న మేడారం గ్రామంలో నిర్వహించనున్న శ్రీ సమ్మక్కసారాలమ్మ జాతరకు సంబంధించిన పోస్టర్ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమ్మక్క--సారాలమ్మ జాతర గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మహత్తర పండుగ అని పేర్కొన్నారు. జాతరను భక్తిశ్రద్ధలతో, శాంతియుతంగా నిర్వహించుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. ప్రభుత్వం తరపున జాతర నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సమర్ధవంతంగా చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

---



## విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి

నేటి శుభోదయ ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా: పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా

## ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు గత ఐదు నెలలుగా అందని వేతనాలు



నేటి శుభోదయ వికారాబాద్ 11 జనవరి : ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న అవుట్ సోర్స్ ఉద్యోగులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ఐదు నెలలుగా జీతాలు రాకపోవడం వల్ల వారి జీవనం బహుళ ఒత్తిడికి గురవుతోంది. జీతాలు ఆలస్యం కావడం వల్ల కుటుంబాల నిర్వహణ దాదాపు అసాధ్యమవుతోంది. రోజువారి అవసరాలు తీర్చుకోవడం, పిల్లల చదువు, వైద్య ఖర్చులు వంటి ప్రాథమిక అవసరాలకే తగినంత డబ్బు లేక ఇబ్బందులు పడుతున్నారు. వేతనాలు రావడం ఆలస్యం అవుతున్నప్పటికీ, వారు విధులకు హాజరవుతూ విధులను నిర్వర్తిస్తున్నారు. ఇది వారి కర్తవ్య నిబద్ధతకు నిదర్శనం. అయితే, ప్రభుత్వం ఇప్పటికైనా ఈ సమస్యను ప్రాధాన్యతగా తీసుకుని వారి పరిస్థితిని అర్థం చేసుకోవాలి. ప్రతి నెలా రెగ్యులర్గా వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు కోరుతున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల సాధారణ జీవితం గాడితప్పే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగుల శ్రమకు తగిన గౌరవం ఇచ్చి, వారి వేతనాలను నిలకడగా చెల్లించే విధంగా విధానాలు రూపొందించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## యువతకు క్రీడా కిట్లు పంపిణీ చేసిన మాజీ ఉప సర్పంచ్ వంగ వెంకటరమణారెడ్డి



శామీర్పేట, జనవరి 11: యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల ద్వారా శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం పెంపొందించుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎంసీపల్లి మాజీ ఉపసర్పంచ్ వంగ వెంకటరమణారెడ్డి పిలుపునిచ్చారు. మూడు చింతలపల్లి మండలంలోని క్రీడామైదానంలో ఆదివారం ఆయన స్వంత ఖర్చులతో స్థానిక యువకులకు వివిధ రకాల క్రీడా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు కేవలం వినోదం కోసమే కాకుండా క్రమశిక్షణ, సహనం, జట్టు భావన వంటి విలువలను పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రాంత యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని, సరైన ప్రోత్సాహం లభిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలోనూ ప్రతిభ చాటే అవకాశం ఉందన్నారు. యువత తమ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ క్రీడలపై దృష్టి పెట్టాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. గ్రామాల్లో క్రీడా వసతులు పెంచడం ద్వారా యువతలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, భవిష్యత్లో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని వంగ వెంకటరమణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, క్రీడాభిమానులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన

### గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం 11 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఆదివారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో సారధి న్యూస్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా సారధి న్యూస్ ఛానల్ నిలవాలని కోరారు, జర్నలిజం విలువలను కాపాడుతూ, ప్రజా సమస్యలను ప్రభుత్వానికి చేరే విధంగా చూడాలని కోరుతూ సారధి న్యూస్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాడిపల్లి శ్రీనివాస్, జంగం రమేష్ గౌడ్, జకీర్, అరుణ్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు

## 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరు నమోదు కార్యక్రమంను వినియోగించుకోవాలి..

### రంగారెడ్డి జిల్లా బిజెపి బీసీ మోర్చా అధ్యక్షులు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్..



మియాపూర్ నేటి శుభోదయ ప్రతినిధి..: మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎం.ఎ నగర్ లో శనివారం ఆదివారం రెండు రోజులు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఓటరు నమోదు కార్యక్రమం ను నిర్వహించారు. స్థానిక యువత ఆకుల మన్యం, ఉమ్మగోని ప్రకాశ్ గౌడ్, డి బాలు, ఉమ్మగోని ప్రవీణ్ గౌడ్, సిద్దు, కురుమూర్తి, రమేష్ లు ఈ కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమం కు హాజరైన రంగారెడ్డి జిల్లా బిజెపి బిసి మోర్చ అధ్యక్షులు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ప్రతీ ఒక్కరూ బాధ్యతగా ఓటు నమోదు చేసుకోవాలి అని ఓటు హక్కు ద్వారానే స్ఫూర్తివంతమైన సేవా భావం ఉన్న ప్రజా ప్రతినిధులను ఎన్నుకోగలమని, అందుకోసం బాధ్యతగా ఓటు నమోదు చేసు కోవాలని ఈ ఓటరు నమోదు కార్యక్రమం ను మియాపూర్ డివిజన్ లోనీ అన్నీ కాలనీలలో బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశంను అందరూ వినియోగించు కోవాలని ఈ సందర్భంగా నాగేశ్వర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ బిజెపి ప్రెసిడెంట్ ఆకుల లక్ష్మణ్, గుండె గణేష్ ముదిరాజ్, శ్రీనివాస్, జె రాము, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఒత్తిడిని దూరం చేస్తాయి

### తిమ్మాపూర్ లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన సర్పంచ్ పోసాన్ పల్లి రాజు



గజ్వేల్ నియోజకవర్గం 11 జనవరి 2026 : నేటి శు భోదయ: సిద్దిపేట జిల్లా : తిమ్మాపూర్ గ్రామంలో సంక్రాతి పండుగ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సంక్రాతి ఆటల పోటీలు నిర్వహించారు. అందులో భాగంగా ఈ రోజు క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక గ్రామ సర్పంచ్ పోసానిపల్లి రాజు హాజరై క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పోసాన్ పల్లి రాజు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఒత్తిడిని దూరం చేస్తాయని అన్నారు. క్రీడాలవల్ల యువత కు ఫిట్నెస్ పెరుగుతుంది అన్నారు. సెల్ ఫోన్ అందుబాటులో కీ వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాతల్లో యువత ఆటలను మరచిపోయారని. ప్రతి రోజు గ్రామాల్లో ఉన్నా యువత కచ్చితంగా కొంత సమయం కేటాయించి ఆటలు ఆడాలని సూచించారు. ఈ సంక్రాతి పండుగ సందర్భంగా వాలీబాల్, క్రికెట్, చెస్ మరియు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని ఈ పోటీలలో తిమ్మాపూర్ గ్రామ యువత అందరు పాల్గొని విజవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ అక్కరాజు నాగరాజు, గ్రామ కార్యదర్శి విక్రమ్, వార్డు మెంబెర్స్ వడ్లకొండ భార్గవి, మహేష్, కొంతం,రాంచంద్రం తుప్పతి ప్రశాంత్, కిష్టయ్య, వీరబత్తిని కుమార్, శ్రీశైలం నిర్వహణ కమిటీ సభ్యులు కృష్ణంరాజు, స్వామి, మురళి, నవీన్ తదితరులు పాల్గొన్నారు

## రాజకీయ నాయకులపై నిరాధార వ్యక్తిగత ఆరోపణలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



నేటి శుభోదయ వికారాబాద్ 11 జనవరి : వికారాబాద్లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కాంగ్రెస్ పార్టీ నేతలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కొన్ని టీవీ ఛానెల్లు కావాలనే ఉద్దేశంతో తెలంగాణ మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ లపై, అలాగే ఒక ఐఏఎస్ అధికారిపై తప్పుడు వార్తలు ప్రసారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దారాసింగ్, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, సీనియర్ నేత పట్లోళ్ల మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ - తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నేతలపై ఇటువంటి దుష్ప్రచారం చేయడం అనైతికమని పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఒక ఆంధ్ర ఛానల్ ఉద్దేశపూర్వకంగా తెలంగాణలో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తోంది అని ఆరోపించారు. ఈ తప్పుడు ప్రచారాల ద్వారా తెలంగాణ ప్రజలను తప్పుదారి పట్టించాలనుకోవడం ఎంతమాత్రం క్షమించదగినది కాదని, ఇలాంటి తప్పుడు వార్తలు పెట్టే ముందు కనీస మానవతా భావన ఉండాలన్నారు. కుటుంబాల పరువు తీసేలా వ్యవహరించడం దారుణమని, ప్రజలు ఈ విధమైన చనిపోయిన ప్రచారాలను నమ్మరని, మీడియా కూడా బాధ్యతతో వ్యవహరించాలని హెచ్చరించారు.

## కోడేరు గ్రామంలో జే కే సి ట్రస్ట్ ఆధ్వర్యంలో బోరు మరమ్మత్తులు




చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): మండలంలోని ఏజి కోడేరు గ్రామంలో గత కొంతకాలంగా త్రాగునీటి బోరు మరమ్మత్తులు గురి కావడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ విషయాన్ని గ్రామ పెద్దలు జెకె సీట్ ట్రస్ట్ చైర్మన్ తెలుగుదేశం చింతూరు మండల అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ దృష్టికి తీసుకురాగా వెంటనే బోరింగు మరమ్మత్తులకు కావలసిన పైపులను మరియు బోరింగ్ మెకానిక్ ను కోడేరు గ్రామానికి పంపించి మరమ్మత్తులను చేసి త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించడం జరిగింది. త్రాగునీరు లేక ఇబ్బందులు పడుతున్న కోడేరు గ్రామ ప్రజలు జమాల్ ఖాన్ చేసిన సహాయానికి కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కోడేరు గ్రామ పెద్దలు కూరా బాబురావు. బత్తుల శ్రీనివాసరావు మరియు మహిళలు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కొమిరిశెట్టి ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి..: మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ , 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది.



దీనిలో భాగంగా ఆదివారం ఆదర్శ్ నగర్ కాలనీ రోడ్డు నెంబరు 2లో , బాలాజీ నగర్ శారదా హైస్కూల్ దగ్గర మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు" అని అన్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరం కూడా మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము అని అన్నారు. ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపుపిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటిలోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీరక భంగిమలలో పనిచేయవలసి ఉంటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశవ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు" అని అన్నారు. ఈ పోటీలలో 25 o 25 మంది మహిళలు పాల్గొన్నారు. విజయలక్ష్మి కస్తూరి విజేతలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాళ్ళు రాణి, వరలక్ష్మి , ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, అమ్మయ్య చౌదరి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో ఘనంగా వడ్డె ఓబన్న జయంతి వేడుకలు



మంథని/భూపాలపల్లి, జనవరి-11 నేటి శుభోదయ: స్వాతంత్ర్య పోరాటంలో వడ్డె ఓబన్న ప్రదర్శించిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమైనవని జిల్లా బిసి సంక్షేమ అధికారి ఇ ఇందిర తెలిపారు. ఆదివారం ఐడిఓసి సమావేశ మందిరంలోని బిసి సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న అని కొనియాడారు. ఓబన్న అనాడు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జరిపిన సాయుధ పోరులో సైన్యాధ్యక్షుడిగా వీరోచిత పోరాటం చేశారని గుర్తు చేశారు. వడ్డె ఓబన్న ఆశయాల సాధన కోసం కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ బిసి సంక్షేమ అధికారి క్రాంతి కిరణ్, వడ్డెర సగర జిల్లా అధ్యక్షులు దారంగి మంజుల, శివరాత్రి రమేష్, మిర్యాల మల్లయ్య, వడ్డెర సగర సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి కామ్రేడ్ సవలం బుచ్చిబాబు ఆశయాలను కొనసాగిస్తాం



చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): ఏడుగురాళ్లపల్లి పంచాయతీ లో సీపీఎం పార్టీ తరుపున మూడు సార్లు సర్పంచ్ గా గిలుపొంది ఆ ప్రాంత ఆదివాసీ గ్రామాలలో సమస్య పైన పోరాటలు చేసేవారు. అనంతరం అమరజీవి మాజీ సర్పంచ్,కామ్రేడ్ సవలం బుచ్చిబాబు స్తూప ఆవిష్కరణ. అనంతరం పార్టీ సినీయర్ నాయకులు ఎర్రంశెటీ శ్రీనివాస్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పార్టీ సినీయర్ నాయకులు ఎర్రంశెటీ శ్రీనివాస్. సీసం సురేష్ లు మాట్లాడు అమరజీవి కామ్రేడ్ సవలం బుచ్చిబాబు ఏడుగురాళ్లపల్లి పంచాయతీ లో సీపీఎం పార్టీ తరపున మూడు సార్లు సర్పంచ్ గా గెలిసి ఆదివాసీ గ్రామ సమస్య లు మీద అధ్యాయము చేచి పోరాటం రూపం లో పరిష్కారం చేసేవారు పోరాటం చేసేవారు. ఈ రోజుల్లో కూడా నాయకులు పార్టీ లు మారుతున్న రోజుల్లో కూడా నేను చినిపోయి వరుకు సీపీఎం పార్టీ లో కొనసాగుతాను అన్ని చేపిన వ్యక్తి సవలం బుచ్చిబాబు అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి పల్లపు వెంకట్. పార్టీ మండల నాయకులు మల్లం సుబ్బమ్మ. పొడియం లక్ష్మణ్. సవలం కన్నయ్య. కారం సుబ్బారావు. సవలం దేశయ్య. వరి సతీమణి రాజమ్మ. వారి కూతుర్లు. అల్లుడులు. కుటుంబ సభ్యులు తదితరులు పాలుగోన్నారు

## కూనవరం ఘనంగా ఓణీల ఫంక్షన్ కి హాజరైన సి.పి.ఎం. బృందం..



కూనవరం, జనవరి 11: (నేటి శుభోదయం): మండల పరిధిలోని ఓణీల ఫంక్షన్ లో పాల్గొన్న సి.పి.ఎం. నాయకులు. మండలంలోని రేగులపాడు గ్రామానికి చెందిన సీపీఎం. పార్టీ సభ్యుడు బొగ్గ రామారావు దంపతుల ప్రథమ పుత్రిక ఓణీల వేడుకలో పాల్గొని ఆశీర్వాదించారు.ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు సి.పి.ఎం. పార్టీ ముఖ్య నాయకులు ముఖ్య అతిథులుగా హాజరై సందడి చేశారు.?గ్రామ సాంప్రదాయం ప్రకారం జరిగిన ఈ వేడుకలో చిన్నారులు, యువతులు సాంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోయారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల కోలాహలం మధ్య వేడుక కంటికి పండువలా సాగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ:?తెలుగు వారి ఆచార వ్యవహారాలు, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.?గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి వేడుకలు బంధుత్వాలను, ఆత్మీయతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.?వేడుక జరుపుకుంటున్న అమ్మాయిని దీవించి, కుటుంబ సభ్యులకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు,పాయం సీతారామయ్య,బాబు బొర్రయ్య,తాళ్లూరి శ్రీనివాసరావు, కొండా ఈశ్వర్లుపాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం

### వెల్జాల్ వేదాద్రి బ్రహ్మోత్సవాలకు తరలి వచ్చిన వేల మంది భక్తులు

### ముఖ్య అతిథులుగా ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ శాసనసభ్యులు గుర్క జయపాల్ యాదవ్,రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు చారకొండ వెంకటేష్, టాస్క్ సీఈవో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యులు ఠాగూర్ బాలాజీ సింగ్, ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ, ఆలయ ధర్మకర్త జి శ్రీనివాసమూర్తి

జనవరి 8 తలకొండపల్లి: నేటిశుభోదయ: తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో వేదాద్రి గుట్టపై వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మూడు రోజులపాటు బ్రహ్మోత్సవాలు



కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథులుగా ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,మాజీ శాసనసభ్యులు గుర్క జయపాల్



యాదవ్,రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు చారకొండ వెంకటేష్,టాస్క్ సీఈవో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యులు ఠాగూర్ బాలాజీ సింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మాజీ ఎంపీపీ లు శ్రీనివాస్ యాదవ్, నిర్మల శ్రీశైలం గౌడ్,వివిధ పార్టీల నాయకులు,గ్రామంలోని నూతన పాలకవర్గం సభ్యులు,పెద్ద ఎత్తున పాల్గొని బ్రహ్మోత్సవాలకు సహకరించి విజయవంతం చేయడం జరిగిందని ఆలయ ధర్మకర్త శ్రీనివాసమూర్తి



తెలిపారు. శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ ఈ శుక్రవారం నుండి ఆదివారం వరకు వేదాద్రి గుట్టపై శ్రీ శ్రీ స్వయంభూగా వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా దిగ్విజయంగా కన్నుల పండుగ జరుగాయని ఈ వేడుకను చూడడానికి చుట్టుపక్కల గ్రామ ప్రజలే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా భక్తులు రావడం జరిగిందని ,తెలిపారు. వచ్చిన అతిథులకు ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఉదయం గణపతి పూజ,గోపూజ, శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి అభిషేకము, లక్ష పుష్పార్చన, అగ్ని ప్రతిష్ట,సాయంత్రం తీర్థ ప్రసాదాలు,సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి,శనివారం మండప పూజలు పుష్పార్చన అభిషేకం,నవగ్రహ మహా సుదర్శన హోమం,సాయంత్రం బండ్లు త్రిప్పుట,పుష్పార్చన,వేద పండితులు కాకునూరు సూర్యనారాయణ మూర్తి దివ్య ప్రవచనములు,భజన కీర్తనలు కార్యక్రమాలు జరుగుతాయి.ఆదివారం గణపతి ప్రార్థన మండప పూజ చక్రతీర్థం,ఆలయ బలి,పూర్ణాహుతి అనంతరం వేదాద్రి గుట్టపై స్వయం భువు గా వెలసిన శ్రీ వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా, వేదాద్రి వాస గోవిందా అనే నామస్మరణతో కళ్యాణం కన్నుల పండుగగా వేద పండితులు గూడ యాదగిరి నరసింహయ్య శాస్త్రి, కుటుంబ సభ్యులు,వేద పండితులు,మురళి శర్మ బృందం అద్భుతంగా స్వామివారి కళ్యాణాన్ని నిర్వహించడం జరిగింది.అనంతరం భక్తులకు అన్నదానం చేసిన భక్తులు గ్రామ సర్పంచ్ వారణాసి రాములమ్మ,రామలింగం కొడుకు వారణాసి వెంకటేష్, మరియు తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరు ప్రభాకర్ రెడ్డి,లింగరావుపల్లి సర్పంచ్ కాసు లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి అన్న ప్రసాద దాతలుగా నిర్వహించడం జరిగింది. శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ జరుగుతాయి.ధర్మో రక్షతి రక్షితః ధర్మమును కాపాడితే ఆ ధర్మమే మనల్ని రక్షిస్తుంది.ఈ బ్రహ్మోత్సవాలకు తలకొండపల్లి పోలీస్ శాఖ ఎస్సై శ్రీకాంత్ వారి బృందం బ్రహ్మోత్సవాలకు చక్కగా సహకరించారని వారిని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.ఆలయ అభివృద్ధికి అందరూ మన ధర్మముగా భావించి యధాశక్తిగా ధన,వస్తు రూపంలో సహకరించగలరని తెలిపారు.రాత్రి స్వామివారిని పల్లకిలో ఊరేగింపు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వారణాసి రాములమ్మ ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి,వేద పండితులు మురళీ శర్మ,వారి బృందం,మాజీ ఎంపిటిసి అంబాజీ, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కూన రవికుమార్, గ్రామ వార్డు సభ్యులు, కార్యదర్శి శరత్,వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచులు, దేవాలయం కమిటీ సభ్యులు, గ్రామంలోని యువత, మహిళలు, చిన్నారులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని బ్రహ్మోత్సవాల్లో పాలుపంచుకున్నారు.

## మియాపూర్ ప్రభుత్వ భూముల కబ్జా పై హైడ్రా -కఠిన చర్యలు ..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి.. : మియాపూర్ మక్తా మహబూబ్ పేట్ సర్వేనంబర్ 44 లో ఆక్రమణలపై హైడ్రా అధికారులు ఎట్టకేలకు చర్యలు చేపట్టారు. ఈ స్థలంపై గత కొన్నాళ్లుగా వివాదాలు నెలకొన్న నేపథ్యంలో ప్రభుత్వ స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేశారంటూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇప్పటికే సబ్ రిజిస్టర్ ను సస్పెండ్ చేశారు. అంతేకాకుండా ఆయన పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని ఆదేశించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం సర్వేనంబర్ 44 లో కబ్జాలకు గురైన స్థలం చుట్టూ భారీ బందోబస్తు మధ్య హైడ్రా సిబ్బంది ఫెనింగ్స్ వేశారు. సర్వే నంబర్ 44 లో 15 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమిని కాపాడారు. ఇదే సర్వే నంబర్లో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురి అవుతున్నట్టు హైడ్రా ప్రజావానికి గతంలో ఫిర్యాదులు కూడా అందాయి. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు గతంలోనే 5 ఎకరాలను స్వాధీనం చేసుకున్న హైడ్రా.. మియాపూర్ బాచుపల్లి ప్రధాన రహదారికి సమాంతరంగా ఉన్న చెరువు కట్టపై 200ల మీటర్ల మేర వేసిన 18 షెట్టర్లను హైడ్రా గతంలోనే తొలగించింది. తాజాగా మక్తా మహబూబ్ పేటలోని సర్వే నంబరు 44లోని ప్రభుత్వ భూమికి సంబంధించి అక్రమ రిజిస్ట్రేషన్లతో పాటు సంబంధిత సబ్ రిజిస్ట్రార్ సస్పెన్షన్ కు సంబంధించిన వార్తల నేపథ్యంలో హైడ్రా మరోసారి విచారణ చేపట్టింది.తప్పుడు పత్రాలతో అక్కడి 43 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు ప్రయత్నాలు జరుగుతున్నట్టు నిర్ధారించుకున్న హైడ్రా. 159 సర్వే నంబర్ లోని భూమి పత్రాలతో సర్వే నంబర్ 44లోని ప్రభుత్వ భూమిలో ఎకరన్నర వరకూ కబ్జా చేసిన ఇమ్రాన్ అనే వ్యక్తిపై ఇప్పటికే కేసు నమోదు చేసింది. స్వాధీనం చేసుకున్న ప్రభుత్వ భూమి చుట్టూ ఫెన్సింగ్ వేశారు. ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ హైడ్రా సిబ్బంది బోర్డులు ఏర్పాటు చేశారు. మియాపూర్ లో జి హెచ్ ఎం సి నుండి మొదలైన ఫిర్యాదులు కలెక్టర్ ఆఫీస్ లకి చేరి చివరికి హైడ్రా దృష్టిలో పడి చర్యలు తీసుకున్నారని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హైడ్రా ఆధ్వర్యంలో కబ్జాలపై సత్వరం చర్యలు తీసుకోవడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేసారు.



## రైతు ప్రదర్శన క్షేత్రం కు తరలి వెళ్లిన తిరుమలాయపాలెం మండలం రైతులు

### శ్రీ గంగా సీడ్స్ మరిపెడ బంగ్లా డిస్ట్రిబ్యూటర్ మహేష్




తిరుమలాయపాలెం జనవరి 10 ( నేటి శుభోదయ): రైతు ప్రదర్శన క్షేత్రం నాంగ్ వూ సీడ్ వారి మహి7422 అనే మిరప విత్తనాన్ని సాగు చేసినటువంటి రైతు ఆడెపు ఉపేందర్, గ్రామము శెట్టి గూడెం, ఆత్మకూరు మండలం, సూర్యపేట జిల్లా. ఈ యొక్క డిస్ట్రిబ్యూటర్ శ్రీ గంగా సీడ్స్ మరిపెడ బంగ్లా యజమానీ మహేష్, గణేష్ ,కంపెనీ జనరల్ మేనేజర్ వెంకట్, రీజనల్ మేనేజర్ రామకృష్ణ, సురేష, నరేష్ ఈ యొక్క విత్తనం నల్లి వైరస్ తెగులను తట్టుకోగల సామర్థ్యం ఉన్నదని దిగుబడి 35 క్వింటాలకి పైబడి వస్తుందని తెలియడంతో తిరుమలాయపాలెం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అనేక మంది రైతులు అక్కడికి వెళ్లి మిర్చి పంటను పరిశీలించి సాగు దిగుబడి ఎక్కువ వస్తుందని రైతులు పేర్కొన్నారు.

## బత్తుల బాబురావు ఆధ్వర్యంలో ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు



మాచర్ల: ఆర్ సి ఇన్చార్జి జనవరి 11;నేటి శుభోదయ: బ్రిటిష్ పాలకుల గుండెల్లో నిద్రపోయిన స్వాతంత్ర్య సమరయోధుడు,వడ్డెర కులం ఆరాధ్య దైవం వడ్డే ఓబన్న జయంతి వేడుకలు మాచర్లలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి.వడ్డెర సంఘం నాయకులు బత్తుల బాబురావు (వకీల్ సాబ్) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భారీగా కుల బాంధవులు పాల్గొని ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు."జై ఓబన్న.. జై వడ్డేర" అనే నినాదాలతో పరిసర ప్రాంతాలు మారుమోగిపోయాయి, ఆయన చేసిన పోరాటాలను స్మరించుకుంటూ బత్తుల బాబురావు మాట్లాడుతూ..."బ్రిటిష్ సైన్యాన్ని గడగడలాడించిన వీర వడ్డే ఓబన్న చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని.ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యంలో సేనాధిపతిగా ఉండి, దేశం కోసం ప్రాణాలర్పించిన మహోన్నత వ్యక్తి ఆయన,కేవలం ఒక కులానికే పరిమితం కాకుండా,ఆయన చేసిన త్యాగాన్ని ప్రభుత్వం అధికారికంగా గుర్తించి,పాఠ్యపుస్తకాల్లో ఆయన చరిత్రను చేర్చాలి"అని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వడ్డేర కుల అభివృద్ధి కోసం, వడ్డే ఓబన్న జయంతిని ప్రభుత్వమే అధికారికంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నందున.వడ్డేర కార్పొరేషన్‌కు తగినన్ని నిధులు కేటాయించి కులస్తులను ఆర్థికంగా ఆదుకోవాలి.నగరాల్లోని ప్రధాన కూడళ్లలో ఓబన్న విగ్రహాలను ఏర్పాటు చేయాలి.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ వేముల నాగయ్య, అడ్వకేట్ ఉప్పు లక్ష్మీనారాయణ,మంజుల అంకయ్య,ఓర్సు క్రాంతి కుమార్, చల్లా రాజారత్నం, గుంజా కృష్ణ, ఉప్పుతోళ్ల భవానీ ప్రసాద్, బత్తుల భవాని ప్రసాద్, బత్తుల శివ,కొమెర శ్రీను, రమణయ్య,యువజన సంఘాల ప్రతినిధులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.చివరగా, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి వేడుకలను ముగించారు.వడ్డే ఓబన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా పోరాడాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

## సేవాలాల్ మహారాజ్ గుడి కి స్థలాన్ని ఇప్పించండి

### సేవా లాల్ మహారాజ్ కమిటీ సభ్యులు వైరా ఎమ్మెల్యే కు వినతిపత్రం.




ఏన్కూరు ,(నేటి శుభోదయ):: సేవాలాల్ మహారాజ్ గుడికి స్థలాన్ని కేటాయించాలని ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో సేవాలాల్ మహా రాజ్ కమిటీ సభ్యులు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ను కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఏన్కూరు మండల పరిధిలోని తిమ్మారావుపేట గ్రామానికి చెందిన చిట్యాల కాలనీలోని సేవాలాల్ మహారాజ్ కమిటీ సభ్యులు వినతి పత్రంలో కోరారు. ఈసందర్భంగా సేవాలాల్ మహారాజ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.... వాటర్ ట్యాంక్ సరిహద్దు గల స్థలాన్ని ఇప్పించాలని వినతి పత్రం అంద జేశామని వివరించారు. ఎమ్మెల్యే దీనికి సానుకూలంగా హామీ ఇచ్చినట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో సేవాలాల్ మహారాజ్ కమిటీ సభ్యులు భూక్య రమేష్, బానోతు శివకుమార్, ఆంగోత్ రామ, తదితరులు పాల్గొన్నారు.

## పల్నాటి పోతన సుబ్బయ్య తాతయ్యగారు..!

### 144వ ఆరాధన ఉత్సవాల్లో లావు, జూలకంటి..!



దుర్గి: ఆర్ సి ఇన్చార్జి జనవరి 11; నేటి శుభోదయ: పల్నాటి పోతనగా చిరుమామిళ్ల సుబ్బయ్య తాతయ్య తనదైన ఆధ్యాత్మిక ముద్ర వేసుకున్నారని ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి చెప్పారు. ఆదివారం మండల పరిధిలోని ధర్మవరం గ్రామంలో శ్రీ



చిరుమామిళ్ల సుబ్రహ్మణ్యేశ్వర గురుస్వామి వారి 144వ ఆరాధన ఉత్సవాల్లో ఎంపీ లావు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ముందుగా గ్రామస్తులు అతిథులను ఘనంగా స్వాగతించి, ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఉత్సవాల నేపథ్యంలో ఏర్పాటు చేసి రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు నగదు బహుమతులను వారు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఐ నేత చుండూరి ముత్తయ్య మృతి

### నివాళులర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

### పలు పార్టీల నేతలు, శ్రేయోభిలాషులు

### కన్నీటి పర్యంతమైన సిపిఐ కార్యకర్తలు, కుటుంబ సభ్యులు



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెం గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకుడు చుండూరి ముత్తయ్య( 75) గుండెపోటుతో ఇంటి వద్ద మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కడదాకా కమ్యూనిస్టుగా కొనసాగిన ఆయన జీవితం ఆదర్శనీయమన్నారు. అటువంటి గొప్ప సిద్ధాంతకర్తను కోల్పోవడం సిపిఐ పార్టీకి తీరని లోటుగా పేర్కొన్నారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. కాగా చుండూరి ముత్తయ్య మరణ వార్త తెలుసుకొని సిపిఐ కార్యకర్తలు, కన్నీటి పర్యంతమయ్యారు. తమ ఎర్ర సూర్యుడిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పుచ్చకాయల కమలాకర్, సిపిఐ పాలేరు నియోజకవర్గ నాయకుడు లింగా వెంకటనారాయణ( మేనల్లుడు), జిల్లా కాంగ్రెస్ నాయకుడు మద్ది మల్లారెడ్డి ,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, ఎంఎల్ పార్టీ రాష్ట్ర నాయకుడు గుర్రం అచ్చయ్య, తుమ్మల శ్రీను, కుమారుడు-కోడలు చుండూరి కృష్ణ, సృజన(సర్పంచ్) తదితరులు పాల్గొన్నారు.

### బచ్చోడు గ్రామంలో కందాల ఉపేందర్ రెడ్డి పేరుతో

## స్వచ్ఛంద సేవలు ప్రారంభం

### చనిపోయిన పేద కుటుంబానికి రూ. 5000/- ఆర్థిక సహాయం!

### ఆదివారం 9వ వార్డులో దుండి వెంకయ్య మరణంతో ప్రారంభమైన కార్యక్రమం.!




తిరుమలాయపాలెం జనవరి 11( నేటి శుభోదయ): పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి 66 వ పుట్టిన రోజు జనవరి 09 తేదీన శుక్రవారం బచ్చోడు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 10కేజీల కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం 8వ వార్డులో అంబేద్కర్ విగ్రహం వద్ద సుమారు 1500 మందికి భోజనాలు ఏర్పాటు చేసి మండలంలోని ఆదర్శంగా నిలిచారు. అంతేకాకుండా గతంలో కందాల ఉపేందర్ రెడ్డి చేసిన స్వచ్ఛంద సేవ కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకొని ఆయన పుట్టినరోజు సందర్భంగా, చనిపోయిన ప్రతి పేద కుటుంబానికి రూ. 5000/- ఆర్థిక సాయం కందాల యూత్ అనే పేరుతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. బచ్చోడు గ్రామంలో 9వ వార్డులో ఇటీవల అనారోగ్యంతో మరణించిన దుండి వెంకయ్య వారి కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించి రూ.5000/- ఆర్థిక సహాయం అందించారు.వారి కుటుంబానికి ఏ ఆపద వచ్చిన బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపులు రాజకీయంగా ఎదగాలి

### మున్నూరు కాపు జిల్లా సంఘం అధ్యక్షుడు,మాజీ మేయర్ ధర్మపురి సంజయ్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 11 నేటి శుభోదయ: ఐకమత్యంతో ఉండి మున్నూరు కాపులా సత్తా చాటుదామని,మున్నూరు కాపులు రాజకీయంగా ఎదగాలని మున్నూరు కాపు జిల్లా సంఘం అధ్యక్షుడు,మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ అన్నారు.ఆదివారం మున్నూరు కాపు జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఇటీవల గెలుపొందిన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు మెంబర్ల సన్మాన కార్యక్రమం నగరంలోని ప్రగతి నగర్ మున్నూరు కాపు సంఘంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా శివాజీ నగర్ నుంచి ప్రగతి నగర్ మున్నూరు కాపు సంఘం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఇక్కడకు వచ్చేసినటువంటి సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లకు శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు.అలాగే ఇటీవల కాలంలో ప్రెస్ క్లబ్ లో జరిగిన ఎన్నికలలో మున్నూరు కాపు ముద్దుబిడ్డ పంచారెడ్డి శ్రీకాంత్ గెలిచిన సందర్భంగా శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు.ఈ సందర్భంగా గెలిచిన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులను ఉద్దేశించి ధర్మపురి సంజయ్ మాట్లాడుతూ..మున్నూరు కాపులు రాజకీయంగా ఎదగాలని,ఏ కష్టం వచ్చినా జిల్లా కేంద్రంలో నేనున్నానని మర్చిపోవద్దన్నారు.రాజకీయంగా ఎదుగుదలకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఇక్కడ సింహాలు ఉన్నాయని,ఏ విషయంలోనైనా అండగా ఉంటానన్నారు.జిల్లాలో 450 పైచిలుకు సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు మెంబర్లుగా గెలవడం గొప్ప విషయమని,ఇంతమందిని ఒకే వేదికపై సన్మానించడం సంతోషంగా ఉందన్నారు.రాబోవు రోజుల్లో మున్నూరు కాపులతో బ్రహ్మాండంగా సభ నిర్వహించనున్నామని చెప్పకనే చెప్పారు.సన్మాన కార్యక్రమం వెనుక ఎంతో మంది శ్రమ దాగి ఉందని,వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.మీ అందరిని ఇలా చూస్తుంటే ఆనాటి ధర్మపురి శ్రీనివాస్ గుర్తొస్తున్నారన్నారు.ఆయన సంఘానికి ఎంతో సేవ చేశారని,ఆయన అడుగుజాడల్లో నడుస్తూ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు.ఐకమత్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలమని ,గ్రామ,మండల స్థాయిలలో మున్నూరు కాపులు ఏకం కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్,ఆకుల లలిత,ఆకుల సుజాత,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పంచరెడ్డి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే రైతు సంక్షేమం..!

### వేల కోట్లతో అగ్రపథంలో వ్యవసాయ రంగం..!

### ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి



కారంపూడి: ఆర్ సి ఇన్చార్జి జనవరి 11;నేటి శుభోదయ: కూటమి ప్రభుత్వంతోనే రైతు సంక్షేమం సాధ్యపడుతోందని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఆకాంక్షించారు. ఆదివారం మండల పరిధిలోని ఒప్పిచర్ల గ్రామంలో "మీ భూమి -- మీ హక్కు" కార్యక్రమంలో భాగంగా రైతులకు రాజముద్రతో కూడిన పట్టదారు పాసు పుస్తకాల పంపిణీ చేసే కార్యక్రమంలో ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొని, రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ లావు మాట్లాడుతూ.., ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వంగా ముద్ర వేసుకుటుందన్నారు. రైతాంగానికి కేటాయిస్తున్న నిధులు.., అందిస్తున్న సంక్షేమమే ఇందుకు నిదర్శనమని అన్నారు. గతంలో ఎన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో రైతుకు వెన్నుదన్నుగా నిలిచే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని చెప్పుకొచ్చారు. భూ సర్వేలో ఇంకా లోపాలు ఉంటే రెవిన్యూ అధికారులను సంప్రదించి, సరిచేసుకోవాలని కోరారు.



### వేల కోట్లతో అగ్రపథంలో వ్యవసాయ రంగం..!

రైతును ఉన్నత పథంలో నిలిపేందుకు కూటమి ప్రభుత్వం బడ్జెట్లో వేల కోట్లు నిధులు వ్యవసాయ రంగానికి కేటాయిస్తోందని ఎమ్మెల్యే జూలకంటి ఉద్ఘాటించారు. గత వైసీపీ ప్రభుత్వం పార్టీ ప్రచారం కోసం పట్టాదారు పాసుపుస్తకాలను వాడుకుంటే.., నేడు ముఖ్యమంత్రి నేతృత్వంలో చంద్రబాబు రాజముద్రతో పాసుపుస్తకాలను అందజేస్తున్నారని చెప్పారు. విత్తనం నుంచి పంట గిట్టుబాటు వరకు అన్నీ రకాల జాగ్రత్తలు తీసుకుంటూ రైతుకు వెన్నుదన్నుగా ప్రభుత్వం నిలుస్తోందని వివరించారు. జగన్ రెడ్డి రాక్షస పాలనలో రాష్ట్రంలోని అన్నీ వర్గాల వారు ఇబ్బందులు పడ్డారని.., నేడు కూటమి ప్రభుత్వంలో అభివృద్ధే ధ్యేయంగా అడుగులు వేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాలతో లోగిళ్లు శోభిల్లాలి..!

### శోభారాణి జూలకంటి



మాచర్ల: ఆర్ సి ఇన్చార్జి జనవరి 11; నేటి శుభోదయ: సంక్రాంతి సంబరాలతో ప్రతిఒక్కరి లోగిళ్లు శోభిల్లాలని ఎమ్మెల్యే



జూలకంటి బ్రహ్మానందరెడ్డి సతీమణి శోభారాణి జూలకంటి ఆకాంక్షించారు. ఆదివారం పట్టణంలో జనసేన ఆధ్వర్యంలో 26 వ వార్డు నందు, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో 15వ వార్డు నందు జరిగిన సంక్రాంతి సంబరాల్లో శోభారాణి, యువ నాయకులు గౌతమ్ రెడ్డి, అక్కిరెడ్డి లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. రంగవల్లుల పోటీల్లో ముగ్గులను తీర్చి, విజేతలుగా నిలిచిన మహిళామణులకు వారు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సంక్రాంతి పండుగను ఉద్దేశించి గౌతమ్, అక్కిరెడ్డి ప్రసంగించి, అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, వాసవి క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## విజయ్ పాల్లి ప్లాంట్ సమీపంలో రోడ్డు ప్రమాదం

### లారీ ఢీకొని వ్యక్తి మృతి నిర్లక్ష్యమే కారణమని ఆరోపణలు,



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 11: రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో విజయ్ పాల్లి ప్లాంట్ కంపెనీ సమీపంలోని వెయ్‌బ్రిడ్జ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన కొత్తూరులో చోటుచేసుకుంది ఈ సంఘటన 11-01-2026 తేదీన ఉదయం 8.00 గంటల నుంచి 11.10 గంటల మధ్య చోటు చేసుకున్నట్లు సమాచారం వెయ్‌బ్రిడ్జ్ ప్రాంతంలో నిర్లక్ష్యంగా ప్రయాణిస్తున్న లారీ ఒక్కసారిగా ఎదురుగా వచ్చిన వ్యక్తిని ఢీకొట్టడంతో అతడు తీవ్ర గాయాలపాలై అక్కడే మృతి చెందినట్లు స్థానికులు అంటున్నారు ఈ ప్రమాదానికి ప్రధాన కారణం లారీ డ్రైవర్ నిర్లక్ష్యం అధిక వేగం అలాగే వెయ్‌బ్రిడ్జ్ పరిసరాల్లో సరైన భద్రతా చర్యలు లేకపోవడమేనని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు గతంలో కూడా ఈ ప్రాంతంలో అనేక ప్రమాదాలు జరిగినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని వారు కోరుతున్నారు అలాగే వెయ్‌బ్రిడ్జ్ పరిసరాల్లో ట్రాఫిక్ నియంత్రణ హెచ్చరిక బోర్డులు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు

## నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతర కృషి

### - అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 11 నేటి శుభోదయ: నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా తాను అసెంబ్లీలో నిరంతరం ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి నిధుల మంజూరుకు కృషి చేస్తున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో ప్రతి డివిజన్‌కు కోటి రూపాయల చొప్పున మొత్తం 60 కోట్ల రూపాయలతో జారీ చేసిన జీవోను కొనసాగిస్తూ,తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తొలిరోజు నుంచే నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ప్రభుత్వాన్ని కోరుతున్నానని పేర్కొన్నారు.నగరంలోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,వీధి దీపాల మరమ్మత్తులు,సెంట్రల్ లైటింగ్ సిస్టమ్,ప్రతి డివిజన్‌లో సీసీ రోడ్లు,తారు రోడ్లు,డ్రైనేజీలు,కల్వర్టుల నిర్మాణాలకు అవసరమైన నిధుల మంజూరు కోసం అసెంబ్లీలో ప్రశ్నించడంతో పాటు ముఖ్యమంత్రి దృష్టికి కూడా ఈ అంశాలను తీసుకెళ్లినట్లు తెలిపారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని వినాయక నగర్ హనుమాన్ జంక్షన్ వద్ద డివిజన్ నెంబర్ 1 నుంచి 60 వరకు అంతర్గత రోడ్లు,సీసీ రోడ్లు,డ్రైనేజీలు,కల్వర్టుల నిర్మాణాలకు సంబంధించి 60 కోట్ల రూపాయలతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించామని చెప్పారు.ఈ నిధుల మంజూరు నిజామాబాద్ అర్బన్ ప్రజలకు ఎంతో ఆనందాన్ని కలిగించే విషయం అని,డివిజన్‌కు కోటి రూపాయల చొప్పున అభివృద్ధి పనులు ప్రారంభం కావడం నగర అభివృద్ధిలో కీలక అడుగుగా భావిస్తున్నామని అన్నారు.అసెంబ్లీకి వెళ్లిన తొలి రోజు నుంచీ ఇప్పటివరకు నిజామాబాద్ నగర అభివృద్ధి,ప్రజల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని,భవిష్యత్తులో కూడా అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనుల కోసం నిరంతరం కృషి చేస్తానని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ తెలిపారు.

## లైన్మెన్ దేవి సింగ్ జన్మదిన వేడుకలు

### ముఖ్యఅతిథిగా ఇన్ముల్ నర్వ గ్రామ మాజీ సర్పంచ్ మీట్టు నాయక్ విచ్చేసి

### పూలమాల శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

### ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని దీవినిచ్చారు




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 11: షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండల పరిధిలోని ఇన్ముల్ నర్వ గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్ విద్యుత్ అధికారి లైన్మెన్ దేవ్ సింగ్ గ్రామ ప్రజలు, అభిమానులతో కలిసిఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా ఇన్ముల్ నర్వ గ్రామ మాజీ సర్పంచ్ మిట్టు నాయక్ పాల్గొని పూలమాల శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో రోజుల నుండి లైన్మెన్ గా బాధ్యతలు నిర్వహించి గ్రామ ప్రజలకు ఎలాంటి విద్యుత్ సౌకర్యం లో లోటు లేకుండా సమయానికి విద్యుత్ అందిస్తూ సహకరిస్తున్న దేవ్ సింగ్ ను అభినందించారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకుంటూ గ్రామ ప్రజలతో కలిసి మెలిసి తోడు నీడల జీవించాలని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో బుచ్చి బాబు, భూపతి రెడ్డి, సతీష్ గుప్తా, రవికుమార్, రమేష్ యాదవ్, పి అజయ్ నాయక్, కొర్ర రవి, మొహమ్మద్ నవాజ్, సయ్యద్ మసూద్, ఎండి నవాజ్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణించి గుర్తింపు పొందాలి

**బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్**

**చింతకుంట తండా ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ ప్రారంభించిన రవీందర్ యాదవ్, హాజరైన బీఆర్ఎస్ శ్రేణులు**

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆర్థిక సహాయంతో చింతకుంట తండాలో క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 11 : యువత పట్టుదల అంకితభావంతో క్రీడల్లో రాణించి గుర్తింపు పొందాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ గారు అన్నారు. షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారి ఆర్థిక సహాయంతో నిర్వహిస్తున్న చింతకుంట తండా ప్రీమియర్ లీగ్ – 2 క్రికెట్ టోర్నమెంట్ స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చదువు, వ్యాపార, ఉద్యోగ రంగాలతో పాటు క్రీడల్లో కూడా రాణించి మన ప్రాంత కీర్తిని చాటి చెప్పాలన్నారు. భవిష్యత్తులో కూడా క్రీడలకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తానని తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ నియోజకవర్గ ప్రజలకు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు హాఫీజ్, మాజీ జడ్పీటీసీ స్వరూప రాములు, మాజీ పీఎసీఎస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, సర్పంచులు దేవి రాంచరణ్, అక్రమ్, మోహన చారి, జంగయ్య, రవి నాయక్, దామోదర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు సత్య ప్రమోద్, రాములు, రాజు నాయక్, మాజీ సర్పంచులు హరి, హన్మంత్ రెడ్డి, నాయకులు జిల్లేడు వెంకటేష్, లక్ష్మయ్య, కిషన్ నాయక్, మన్య నాయక్, వినోద్ నాయక్, గబ్రూ నాయక్, రమేష్ నాయక్, మల్లేష్, నర్సింలు, సంజీవ రెడ్డి, నారాయణ గౌడ్, రామచంద్రయ్య, గోపాల్, వెంకన్న, ఇస్మాయిల్, శివరాజ్, శ్రీనివాస్, చందు గౌడ్, శివ, యాదయ్య, అనిల్, మల్లేష్, అసిఫ్, దీక్షిత్ రెడ్డి, నరేష్ గౌడ్, భువనేశ్వర్ రెడ్డి, జమాల్, గుండు అశోక్, నవీన్, రాఘవేందర్ గౌడ్ తదితరులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఆ రోజు జరిగింది బూటకపు ఎన్కౌంటర్

**ఎన్కౌంటర్ చేసింది 14 మందిని ప్రకటించింది ఇద్దరినే**

**మావోయిస్టు పార్టీ దక్షిణ బస్తర్ డివిజన్ కమిటీ అధికార ప్రతినిధి గంగా పేరుతో సంచలన ప్రకటన**



भारत की कम्युनिस्ट पार्टी (माओवादी)
दक्षिण बस्तर डिविजन कमेटी
प्रेस विज्ञप्ति
11 जनवरी 2026

हैदराबाद , నేటి శుభోదయ ::: ఛత్తీస్ గఢ్ రాష్ట్రం లో ఇటీవల జరిగిన బస్తర్ ఎన్ కౌంటర్ ఘటనపై మావోయిస్టు పార్టీ దక్షిణ బస్తర్ డివిజన్ కమిటీ అధికార ప్రతినిధి గంగా పేరుతో ఆదివారం సంచలన ప్రకటన విడుదల చేసింది. జనవరి 3న జరిగిన ఎన్ కౌంటర్ ఘటనలో 14 మంది సభ్యులు మృతి చెందినట్టు పేర్కొన్నారు. దక్షిణ బస్తర్ డివిజన్ కమిటీ సభ్యుడు, కోంటా ఏరియా ఏసీ ఇన్చార్జ్ వెట్టి మంగడు, డివిజన్ కమి టీ సభ్యురాలు పోడియం జోగా, కోంటా ఏరియా ఏసీ కార్యదర్శి కామ్రేడ్ మాడ్వి హితేశ్, కొందరు ఏరియా కమిటీ సభ్యులు, పార్టీ సభ్యులపై ఆరోజు ఉదయం సుమారు 9 గంటల ప్రాంతంలో బుర్కలంక, పామ లూర్, గట్టాపాడ్ గ్రామాల అటవీ ప్రాంతం లో భద్రతా బలగాలు దాడి చేయగా 12 మంది తమ సహచరులు అమరులయ్యారని వెల్లడించారు. అదే రోజు అర్ధరాత్రి సుమారు 2 గంటల ప్రాంతంలో బాసాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగనపాడ్ గ్రామంలో పామేడ్ ఏరియా కమిటీ సభ్యుడు మడ్కం హుంగా దాదా, ఆయనతోపాటు ఉన్న ఆయతేను పోలీసులు పట్టుకున్నారని, వారిని అత్యంత క్రూరంగా హింసించి, బూటకపు ఎన్ కౌంటర్ చేసి చంపేశారని ఆరోపించారు. పోలీసులు మాత్రం ఇద్దరు నక్సలైట్లు మాత్రమే మృతి చెందినట్టు ప్రకటించినట్టు ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఘటనలో మర ణించిన వారంతా ఆదివాసీ ప్రాంతాల్లో ప్రజల హక్కుల కోసం, జల్–జంగల్–జమీన్ పరిరక్షణ కోసం పనిచేసిన విప్లవకా రులని పార్టీ వెల్లడించింది. మరోవైపు ఆర్ఎస్ఎస్, బీజేపీ మనువాదులు దేశ సంపదను, ప్రకృతి వనరులను ‘వికాసం’ పేరుతో కార్పొరేట్లకు దోచి పెడుతున్నారని ఆరోపించారు. ఎన్నికల సంఘం మోడీ ‘గోదీ’ సంఘంగా మారిపోయిందని తీవ్రంగా విమర్శించారు.



दक्षिण बस्तर डिविजन कमेटी
भारत की कम्युनिस्ट पार्टी (माओवादी)

# క్షీరసాగర్ లో ఘనంగా ముగ్గుల పోటీలు

**సంస్కృతి సంప్రదాయాలను చాటేలా వైవిధ్య రూపాల్లో ముగ్గులు వేసిన మహిళలు**



గజ్వేల్ నియోజకవర్గం 11 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : ములుగు మండలం క్షీరసార్ ముగ్గుల పోటీలు చూస్తే భీమవరంలో ఉన్నట్లుగా తలపిస్తున్నాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు గ్రామస్తులు. సంక్రాంతి సంప్రదాయాలు చాటేలా విభిన్న రూపాల్లో రంగు రంగుల ముగ్గులు వేశారు మహిళలు, మహిళలను ప్రోత్సహించి ఇంత గొప్ప పోటీలను నిర్వహించిన నిర్వహకుడు రాజును అభినందించారు గ్రామస్తులు, ములుగు మండలం క్షీరసాగర్ లో ఆదివారం సంక్రాంతి పండగ సంబరాలను పురస్కరించుకుని ముగ్గుల పోటీలను కేబుల్ టీవీ అశ్వినీ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు గ్రామంలోని మహిళలు, యువతులు ఉత్సాహంగా పెద్ద ఎత్తున తరలివచ్చి వైవిధ్య రూపాల్లో ముగ్గులు వేశారు. దీంతో వీధులు ఈరోజే సంక్రాంతినీ పండుగను తలపించాయి. కాగా మన సంక్రాంతి, సంప్రదాయాలు చాటే విధంగా ముగ్గులు వేసిన యువతి నందినికి మొదటి బహుమతి దక్కింది, కాయితీ మానస, స్రవంతికి రెండో బహుమతి, గడ్డమీది లావణ్యకు మూడో బహుమతితో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతిని అందజేశారు. మహిళలకు సంప్రదాయాలు గుర్తుకు వచ్చేలా, ఇంటి ముందు ముగ్గులను వేసుకునే వారిని ప్రోత్సహించేలా ఈ ముగ్గుల పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. సంక్రాంతి అంటేనే ముగ్గుల పండగా అని, మా గ్రామంలోని అక్క చెల్లెల కళ్లలో ఆనందం చూసేందుకే ఈ ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందని, పోటీల నిర్వాహకుడు రాజు తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలు గుర్తు చేసేలా ముగ్గుల పోటీలకు తరలివచ్చిన వారందరికీ సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపారు నిర్వాహకుడు రాజు. ఈ కార్యక్రమంలో నాయకులు కొన్యాల నరసింహా రెడ్డి, ఇర్కుల ఆనంద్ కుమార్, నల్ల శ్రీను, బొగ్గుల నరేందర్, బొగ్గుల అశోక్, మహేష్, బొగ్గుల నర్సింలు,బొగ్గుల రవి, పాండల రవి, బహిలంపూర్ రవి, కాయితీ అశోక్ మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు..



# ఎమ్పీజే నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన

**మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) సంస్థ రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, సమాజంలో శాంతి, న్యాయం, సామరస్యాన్ని పెంపొందించడంలో మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) సంస్థ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ప్రజల్లో మానవ విలువలు, సామాజిక బాధ్యతను పెంపొందించే కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఖాసిం, జిల్లా కోశాధికారి ఎండి హకీమ్, సెక్రటరీ ఎండి రజబ్ అలీ, మాజీ సిటీ లైబ్రరీ చైర్మన్ ఎండి అశ్రిఫ్, బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్, కాంగ్రెస్ లీడర్ ఎండి సాద్, ఎంపీజే జిల్లా సభ్యులు ఎస్.కె హుస్సేన్ మియా, సయ్యద్ ఇస్మాయిల్, ఎస్ కే జానీ, ఎస్ డి రఫీక్, తదితరులు పాల్గొన్నారు

# ఎగువ పల్నాడు అభివృద్ధికి బాటలెయ్యడమే లక్ష్యం..!

**హోరెత్తె నిధులతో పనులు పరుగులు పెడుతున్నాయి..!**

**రూ.2.30 కోట్లతో అభివృద్ధికి లావు, జూలకంటి శ్రీకారం..!**



కారంపూడి: ఆర్ సి ఇన్చార్జి జనవరి 11 ;నేటి శుభోదయ: అత్యంత వెనుకబడిన ఎగువ పల్నాడు ప్రాంతాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు ఉద్ఘాటించారు. ఆదివారం మండల పరిధిలో దాదాపు రూ. 2. 30 కోట్ల ప్రభుత్వ నిధులతో పలు అభివృద్ధి పనులకు ఎంపీ లావు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎంపీ లావు మాట్లాడుతూ.. జిల్లాలో మాచర్ల నియోజకవర్గానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యధిక నిధులు కేటాయిస్తోందని, కుప్పంతో సమానంగా అభివృద్ధి చేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీకి కట్టుబడి నిధులు అందజేస్తున్నారని గుర్తు చేశారు.

**హోరెత్తె నిధులతో పనులు పరుగులు పెడుతున్నాయి..!**

నియోజకవర్గానికి నిధులు హోరెత్తుతున్న వేళా.. పరుగులు పెడుతున్న అభివృద్ధిని చూసి వైసీపీ బ్యాచ్ కు నిద్రపట్టడం లేదని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి విమర్శించారు. ఒక వైపు అరాచకశక్తులుగా వైసీపీ మూకలు రెచ్చిపోతుంటే.., మరోవైపు ప్రాంతాలు అభివృద్ధి పథంలో దూసుకుపోయేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు.

**కారంపూడి మండల పరిధిలో రూ. 2. 30 కోట్ల పనులకు శ్రీకారం..!**

మండల కేంద్రంలో రూ. 49 లక్షలతో సామాజిక ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి, రూ. 50 లక్షలతో గురుకుల పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణాలకు భూమి పూజ చేసి.., రూ. 2.30 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన మిని గోకుల షెడ్ ను ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి ప్రారంభించారు. అనంతరం ఒప్పిచర్ల గ్రామంలో రూ. 2.30 లక్షలతో నూతనంగా నిర్మించిన మిని గోకుల షెడ్ ను ప్రారంభించారు. అనంతరం మిర్యాల గ్రామంలో రూ. 40 లక్షలో నిర్మించిన సీసీ, డ్రైన్ల ను ప్రారంభించి, రూ. 30 లక్షల నిధులతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి భూమి పూజ చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. తరువాత నరమాలపాడు గ్రామంలో రూ. 36 లక్షలతో నూతనంగా నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, రూ. 15 లక్షలతో నిర్మించిన సీసీ, సైడ్ డ్రైన్ ప్రారంభించారు. అలానే రూ. 2.30 లక్షలతో నిర్మించిన మిని గోకుల షెడ్డును వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో నివాసయోగ్య నగరంగా ఖమ్మం

**తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**54వ డివిజన్ లో ఎన్టీఆర్ పార్క్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల**



ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్టంలో నివాస యోగ్య నగరంగా ఖమ్మం ముందు వరుసలో ఉందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు, ఆదివారం ఖమ్మం నగరం 54వ డివిజన్ లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ పార్క్ ను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన పార్క్ ను మంచిగా నిర్వహణ చేస్తూ, ఇంకనూ కావాల్సిన సిసి కెమెరాలు, గ్రాస్ కార్పెట్ తదితరాలను సమకూర్చుకోని అభివృద్ధి పర్చుకోవాలన్నారు. రోడ్లను ఆక్రమించు కోవద్దని, పేదలకు గృహ వసతి కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, రోడ్ల విస్తరణకు సహకరించాలని అన్నారు. నీటి ప్రవాహానికి అడ్డంకులు పెట్టడంతో సమస్యలు వస్తున్నాయని, అధికారుల ప్లాన్ ప్రకారం సహకరించాలని అన్నారు. ఇబ్బందులు తాత్కాలికంగా ఇబ్బందులు వచ్చిన విస్తరణతో అభివృద్ధి తో పాటు



వ్యాపారాలు మంచిగా జరుగుతాయని అన్నారు. కొంతమందికి ఇబ్బంది కల్గిన, ఎంతో మందికి లబ్ది చేకూరుతుందని అన్నారు. నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి తెలిపారు. తెలంగాణ లో ఖమ్మం నగరం ఒక్కటే నివాసయోగ్య నగరంగా మారిందని, శాంతి భద్రతలు, పచ్చదనం, పరిశుభ్రత పాటిస్తే అంత అభివృద్ధి సాధ్యమని అన్నారు. జాతీయ రహదారులు ఖమ్మం మీదుగా వెళుతున్నాయని, రాబోయే కొద్ది రోజుల్లో రాజమండ్రి కి గంటన్నర, హైదరాబాద్ కు రెండున్నర గంటల్లో వెళ్లొచ్చని అన్నారు. ప్రజలు రోడ్ల వెడల్పుకు సహకరిస్తే, ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని, రోడ్ల వెడల్పుతో వ్యాపారం అభివృద్ధి తో పాటు, నగరం అందంగా ఉంటుందని మంత్రి అన్నారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యంగా వుండే నగరం అందించే బాధ్యత అందరిపై ఉందని, కాలుష్యం తగ్గించాలని, నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని మంత్రి అన్నారు. ప్రజలకు ఉపయోగ కరమైన పనులు నగరంలో చేపడుతున్నామని, ఈ పనులను స్థానిక నాయకులు, అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించి నాణ్యతతో, త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని మంత్రి అన్నారు. ఖమ్మం నగర జనాభా 5 లక్షలకు చేరిందని, రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా త్రాగునీటి సరఫరా, నూతన డ్రెయిన్ లు, రోడ్డు సౌకర్యం, పేదలకు ఇండ్లు వంటి అనేక కార్యక్రమాలను చేయాలని, దీనికి ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తెలిపారు. ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ 54వ డివిజన్ నందు 93.70 లక్షల రూపాయలతో పార్క్ అభివృద్ధి చేశామని అన్నారు. అన్ని అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు, నగరంలో మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు అన్నారు. నగరాన్ని పచ్చదనం తో, పరిశుభ్రంగా ఉంచేలే సహకరించాలని తెలిపారు. నగరంలోని అన్ని డివిజన్లలో



ఫుట్ పాత్, పార్కుల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమంత రావు, స్థానిక కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల, నరేందర్ , కార్పొరేటర్లు, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, డిఇ ధరణి కుమార్,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నారా “భువనేశ్వరి”కి అవార్డు ప్రశంసనీయం

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు..**

**పాడి ప్రగతిలో ‘భువన’ విజయం..**

**నారా భువనేశ్వరీకి అవుట్ స్టాండింగ్ డెయిరీ ప్రొఫెషనల్ అవార్డు పట్ల అభినందనలు..**

**భువనేశ్వరికి పురస్కారంపై హర్షం..**

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 11: రాష్ట్ర ప్రగతి లక్ష్యంగా తలచి.. సాఫ్ట్వేర్ రంగంతో నిరుద్యోగ సమస్యను గెలిచి.. అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణ ముఖ్యమంత్రిగా అద్భుతాలు సృష్టించాడు చంద్రబాబు నాయుడు.. ఇక్కడ పాడి ప్రగతి ఆశయంగా డెయిరీ రంగాన్ని దేశవ్యాప్తంగా





అభివృద్ధి చేసి ఆయనకు తగిన జోడి అని నిరూపించుకున్నారు నారా భువనేశ్వరి అని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు ప్రశంసించారు. డెయిరీ రంగంలో తాను చేసిన అభివృద్ధికి గాను ఇండియన్ డైరీ అసోసియేషన్ సౌత్ జోన్ ద్వారా అవుట్ స్టాండింగ్ డైరీ ప్రొఫెషనల్ అవార్డును నర భువనేశ్వరి అందుకోవడం పట్ల మాజీ ఎమ్మెల్యే బక్కని హర్షం ప్రకటించారు. కేరళ రాష్ట్రంలోని కాళీకోడు ట్రేడ్ సెంటర్లో 2026 ప్రారంభ సభలో ఈ అవార్డును ఆమె స్వీకరించారనీ హెరిటేజ్ ఫుడ్ సంస్థ ద్వారా గ్రామ గ్రామాలలో పాడి అభివృద్ధికి ఆమె చేసిన కృషి కి దక్కిన ఫలితమిది. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు నారా భువనేశ్వరీకి పురస్కారం వరించడంపై అభినందనలు తెలిపారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని కోస్గి, కొడంగల్ తదితర ప్రాంతాలలో ఆమె వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధి కోసం కృషిచేసి రైతుల అభ్యున్నతికి తన వంతు కృషి చేయడం విశేషం అని బక్కని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

**ఆమె అడుగులు ఆదర్శవంతం..**

పాడి పరిశ్రమల అభివృద్ధి దిశగా హెరిటేజ్ పరిశ్రమ ద్వారా నారా భువనేశ్వరి వేసిన అడుగులు ఆదర్శవంతమని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. ఆమెకు ప్రతిష్టాత్మక ఔట్ స్టాండింగ్ డెయిరీ ప్రొఫెషనల్ అవార్డు రావడం హర్షనీయమని అన్నారు. నారా చంద్రబాబునాయుడు కుటుంబానికి మొదటి నుంచి రైతుల పట్ల అభిమానం ఉందని, వ్యవసాయంతో పాటు వ్యవసాయ అనుబంధ వనరుల ద్వారా రైతులకు భవిష్యత్తు ఉంటుందని భావించి ఆమె ఈ రంగం వైపు దృష్టి సారించి రైతులలో చైతన్యం తీసుకువచ్చారని ప్రశంసించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఆమె పాడి అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు చేపట్టారని ఆ కార్యక్రమాలకు తాను కూడా హాజరయ్యానని ఆ సమయంలో తను జిల్లా టిడిపి అధ్యక్షుడిగా పనిచేసినట్లు గుర్తు చేశారు. అదేవిధంగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా టిడిపిలోనే అప్పుడు ఉన్నారని ఈ సందర్భంగా జ్ఞాపకం తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. హెరిటేజ్ సంస్థ అంటే కేవలం వ్యాపార పరమైన సంస్థ కాదని, వాడిని అభివృద్ధి చేసే విధంగా రైతులకు దిశా నిర్దేశం చేసే ఒక సామాజిక సేవ సంస్థ అని ఆయన వెల్లడించారు. గతంలో కోస్గిలో జరిగిన కార్యక్రమంలో ఆమె రైతులను పాడి పరిశ్రమల దిశగా ప్రోత్సహించేందుకు గాను 129 మంది రైతులకు పాడి పశువుల కొనుగోలు నిమిత్తం 78 లక్షలు చెల్లించారని ఆయన గుర్తు చేశారు. రైతులకు సేవ చేస్తే అది దేశానికి చేసినట్లేనని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రాంతానికి నారా భువనేశ్వరి కూడా సేవ చేసిన రోజులు మరువలేనివని బక్కని గుర్తు చేశారు..

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## సీనియర్ జర్నలిస్టు మాధవచారికి జన్మదిన శుభాకాంక్షలు

### విశ్వకర్మ సంఘ సభ్యులు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 11 : రాజేంద్రనగర్ నియోజకవర్గ శంషాబాద్ శంషాబాద్ మండలు సీనియర్ జర్నలిస్ పెద్దోజు మాధవాచారికి పుట్టినరోజు సందర్భంగా విశ్వకర్మ సంఘ సభ్యులు గ్రామంలోని శాలవతో సన్మానం చేసి కేక్ కట్ చేసి పూల బోక్కె తో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దోజు మాధవాచారి మాట్లాడుతూ ఎల్లప్పుడూ మన సంఘం కోసం నా వంతు కృషి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్కూడ విశ్వకర్మ సంఘం ఉపాధ్యక్షుడు ప్రకాచారి, సెక్రటరీ సుదర్శన చారి, కోశాధికారి పాండు చారి, నరసింహ ,ప్రభు చారి రాజు చారి వేణు చారి ,కమ్మరి శ్రీధర్ చారి, శ్రీధర్ చారి ,శ్రీశైలం చారి, విశ్వకర్మ సంఘం సభ్యులు,గ్రామ తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు



గుడివాడ, జనవరి 11 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) రోటరీ ఆధ్వర్యంలో గుడివాడ రోటరీ క్లబ్ కుటుంబ సభ్యులతో సంక్రాంతి సంబరాలు స్థానిక రాజేంద్రనగర్ లోని జీవి పూర్ణచంద్రరావు కమ్యూనిటీ హాల్లో అత్యంత వైభవంగా, ఉత్సాహంగా, సాంప్రదాయ బద్ధంగా జరిగాయి. తొలుత ఆడపడుచుల కోసం నిర్వహించిన రంగవల్లి ముగ్గుల పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి. స్థానిక వైద్యులు డాక్టర్ అజయ్ రాజ్ చేత భోగి మంటను ప్రారంభింపజేశారు. భోగి మంట వద్ద రోటరీ కుటుంబ సభ్యులు నిచ్చలచిత్రాలను తీసుకుని పదిలపరుచుకున్నారు. ఈ వేడుకలో కోలాట ప్రదర్శన పిల్లలకు భోగి పళ్ళు వేయించటం, హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల వారితో ప్రదర్శన ,మహిళలతో కుర్చీలాట, కోడిపందాలు, ఎడ్ల బండి మీద విహరించటం లాంటి కార్యక్రమాలను సభ్యులు ఎంతో ఆసక్తికరంగా వీక్షించారు. ఒక పండగ లాంటి వాతావరణాన్ని సభ్యులందరిచేత సమిష్టిగా నిర్వహించిన రోటరీ అధ్యక్ష కార్యదర్శులు యలమంచిలి నాగేశ్వరరావు, గుళ్ళపల్లి కిరణ్ బాబు, పూర్వ నాయకులైన జి శ్రీకర్ బాబు, ఎం రమణమూర్తి, బలుసు శంకర్రావు, అడుసుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వర రావు, తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రెంటచింతల మండలం తుమ్మకోట గ్రామంలో ముందస్తు స్వామి వివేకానంద 164వ జయంతి ఉత్సవాలు



మాచర్ల: ఆర్సి ఇన్చార్జి జనవరి 11;నేటి శుభోదయ: శ్రీ రామకృష్ణ సేవా సమితి పల్నాడు జిల్లా రెంటచింతల మండలం తుమ్మకోట గ్రామంలో ముందస్తు స్వామి వివేకానంద 164 వ జయంతి ఉత్సవాలు 10.01.2026 శుక్రవారం రాత్రి రామాలయంలో ఘనంగా నిర్వహించినట్లు శ్రీ రామకృష్ణ సేవా సమితి తుమ్మికోట అధ్యక్షులు రామయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దలు శ్రీరామకృష్ణ సేవా సమితి మాచర్ల అధ్యక్షులు మరియు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి హాజరై మాట్లాడుతూ గొప్ప త్యాగశీలి, దేశభక్తుడు, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను మరియు ఆధ్యాత్మిక పరిమళాలను ప్రపంచానికి వ్యాప్తి చేసిన మాతృమూర్తి స్వామి వివేకానంద 164 వ జయంతి జనవరి 12వ తేదీని భారత ప్రభుత్వం జాతీయ యువజన దినోత్సవం గా ప్రకటించినదని స్వామి వివేకానంద దేహాన్ని త్యాగం చేసి 123 సంవత్సరాలు అయినప్పటికీ కొన్ని లక్షల మంది ప్రజలు స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకొని పనిచేస్తూ ఉన్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. స్వామి వివేకానంద జీవితం మొత్తం కూడా పేద ప్రజల కోసం, సమాజం కోసం,, దేశం కోసం త్యాగం చేశారని సేవ చేశారని తెలిపారు. ఒక వ్యక్తి మారితే సమాజం మారుతుందని మార్పు అనేది మనతోనే మొదలవ్వాలని స్వామి వివేకానంద కోరుకున్న నవభారత నిర్మాణం జరగాలంటే ప్రతి ఒక్కరు కూడా కులా,మతా, భాష రహితంగా సోదర, సోదరీమణులాగా జీవనము సాగించాలని గోవింద రెడ్డి పిలుపునిచ్చారు .మానవసేవే ,మాధవ సేవ అన్న స్వామి వివేకానంద సిద్ధాంతాన్ని ప్రతి ఒక్కరు కూడా తూచ తప్పకుండా పాటించి తోటి మనిషే నీ ఆరాధ్య దైవం అన్న భావనతో జీవించాలని, ప్రతి మనిషిలోనూ భగవంతుడు ఉన్నాడని, ప్రతి జీవిలోనూ భగవంతుడున్నాడని భావనతో జీవన విధానం కొనసాగించి, ఆ మహానుభావుని యొక్క రచనలు క్షుణ్ణంగా చదివి ఆయన కలలు కన్నా నవభారత నిర్మాణానికి పునాదులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుమ్మకోట గ్రామం ప్రజలు ముఖ్యంగా యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖమ్మం లో వడ్డే ఓబన్న జయంతి కార్యక్రమం



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, ఖమ్మం ఆధ్వర్యంలో ఐడీఓసీ మీటింగ్ హాల్, మొదటి అంతస్తు నందు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని అదనపు జిల్లా కలెక్టర్ (రెవెన్యూ) ఖమ్మం పి.శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించి, వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఖమ్మం సిబ్బంది, బీసీ సంఘ నాయకుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పి.శ్రీనివాస్ రెడ్డి, అదనపు జిల్లా కలెక్టర్ (రెవెన్యూ) ఖమ్మం, శ్రీజ, (ట్రైనీ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి), ఐ.గ్రేసమ్మ, (సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి),



డి.వెంగళరావు, (సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి), ఎం. చంద్రశేఖర్, (ఏఓ) జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, ఖమ్మం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో వల్లెపు సోమరాజు, చైర్మన్, బత్తుల వీరబాబు సభాధ్యక్షులు, దేరంగుల బ్రహ్మం, ఆహ్వాన సంఘ అధ్యక్షులు, నర్రా మల్లయ్య , ఆహ్వాన సంఘ అధ్యక్షులు, కె.వెంకటేశ్వర్లు, ఆహ్వాన సంఘ అధ్యక్షులు, గుండాల (ఆర్.జె.సి) కృష్ణ , వడ్డెర సంఘాల నాయకులు కుంచపు లింగయ్య , టి.మల్లయ్య , కె.కుమార్, జి.వెంకటేశ్వర రావు , వి.వెంకట నారాయణ, సి.వెంకటేశ్వర రావు, బి.నాగేశ్వర రావు, సి.నాగబాబు, కె.వెంకన్న, సి.హెచ్. హరి , డి.వెంకన్న , ఓ.నాగేంద్ర రావు , బి.ప్రసాద్, ఓ. శ్రీను , కత్తి నెహ్రూ, పి.వెంకటరమణ , వి.నాగరాజు, మేకల సుగుణ రావు, జ్యోతి బోసు, తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలియచేశారు.

## వడ్డెర కాలనీలో వడ్డే ఓబన్న 219వ జయంతి వేడుకలు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 11 నేటి శుభోదయ: నిజామాబాద్ పట్టణం లోని వడ్డెర కాలనీలో బ్రిటిష్ నిరంకుశత్వానికి ఎదిరించిన స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న 219వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన విగ్రహాన్ని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆవిష్కరించి,అనంతరం జరిగిన సభలో పాల్గొన్నారు.షబ్బీర్ అలీ మాట్లాడుతూ వడ్డే ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి కుడిభుజంగా నిలిచి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు.నల్లమల అడవుల్లో వడ్డెరలు,బోయలు,చెంచులతో కూడిన సైన్యాన్ని నడిపి ఈస్ట్ ఇండియా కంపెనీ సైన్యాన్ని ఎదుర్కొన్న ధైర్యవంతుడని కొనియాడారు.వడ్డే ఓబన్న త్యాగాలు భావితరాలకు స్ఫూర్తినివ్వాలని,ఆయన చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా,జిల్లా అధ్యక్షుడు నగేష్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ,గడుగు గంగాధర్,రత్నాకర్,రాంభూపాల్ తదితరులు పాల్గొన్నారు.



# ‘గ్రామాల్లో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వం...’

**సంక్రాంతి కానుకగా 3.10 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించే ఆర్-బి రోడ్లకు శంకుస్థాపన...**

**నియోజకవర్గంలో వాడ వాడల అభివృద్ధి పనులు...**

**గ్రామాల అభివృద్ధి తన ధ్యేయమన్న ఎమ్మెల్యే గోరంట్ల...**



రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. ఆర్ అండ్ బి శాఖ వారి ఆధ్వర్యంలో కడియం నుండి జేగురుపాడు వరకు సిసి మరియు బిటి రోడ్డు, కడియపులంక నుండి వీరవరం వయా పొట్టిలంక సిసి రోడ్డుకు అడిషనల్ ప్లాన్ నుండి 3.10 కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయిన సందర్భంగా పొట్టిలంక, కడియపుసావరం గ్రామాలలో నూతన రోడ్లు నిర్మించేందుకు



శంకుస్థాపన చేశారు. అలాగే మడికి నుండి మర్నిపాడు వరకు వయా దుళ్ల 38 లక్షల రూపాయలు రోడ్డు మరమ్మతులకు మంజూరైన సందర్భంగా దుళ్ల గ్రామంలో మరమ్మత్తుల పనులను ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్ తో కలిసి ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రారంభించారు. కడియపుసావరం గ్రామంలో సర్పంచ్ చెక్కపల్లి మురళీకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే గోరంట్ల పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ కోట్లాది రూపాయలతో రూరల్ నియోజకవర్గంలో వాడవాడలా అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, ఈరోజు 3.48 కోట్ల రూపాయలతో పనులు ప్రారంభించేందుకు శంకుస్థాపన చేశామని, కడియం నుండి వెలగతోడు వరకు వెళ్లే ప్రధాన రహదారి నూతన నిర్మాణం చేసేందుకు 6.50 కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని, టెండర్ అయిన వెంటనే త్వరలోనే పనులు మొదలు పెడతామని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల రాష్ట్రంలో అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కూడా, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. అనంతరం సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు వెలుగుబంటి రఘురాం, వైస్ ఎంపీపీలు పంతం గణపతి, కలిదిండి గోవింద్, ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాన్ని సత్యనారాయణ, సర్పంచులు అన్నందేవుల చంటి, వెంకటేశ్వరరావు, గట్టి సుబ్బారావు, చెల్లుబోయిన శ్రీనివాస్, ప్రత్తిపాటి రామారావు చౌదరి, వాసిరెడ్డి బాబి, కొత్తపల్లి శ్రీరామ్, గుర్రపు సత్యనారాయణ, నాగిరెడ్డి రామకృష్ణ, వట్టికూటి దత్తుడు, తూము శ్రీను, సూరపురెడ్డి భరత్, చిట్టూరి అమ్మిరాజు, ముమ్మిడి నాగేశ్వరరావు, గుత్తుల హరిప్రసాద్, వరగోగుల వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, రుద్రయ్య, మర్రెడ్డి రమేష్, కంటిపూడి శ్రీను, శీలం రవి, కలిదిండి సత్యనారాయణ, కాయల సత్యనారాయణ, మల్లు శివ, డి.ఈ సాయి సతీష్, ఎమ్మార్వో సునీల్, ఎంపీడీవో రమేష్, జే.ఈ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పోట్రు మనోజ్ కళ్యాణ్, ఉడతనేని వికాస్ ముఠా సైబర్ దోపిడీ రూ. 547.00 కోట్లు

- అంతర్జాతీయ సైబర్ క్రైమ్ నేరస్థులతో జతకట్టి విదేశాలలో కాల్ సెంటర్ల ద్వారా మోసం
- తుంబూరుకు చెందిన మోదుగ సాయికిరణ్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు
- 24 మందిపై కేసు నమోదు, కేసులో మొత్తం 18 మంది అరెస్టు
- క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న దర్యాప్తు, ఎవరిని ఉపేక్షించేది లేదు
- సైబర్ నేరగాళ్ల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి
- వియం బంజారా పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: సైబర్ నేరాలకు పాల్పడడం ద్వారా ఖమ్మం జిల్లా సత్తుపల్లికి చెందిన పోట్రు మనోజ్ కళ్యాణ్, ఉడతనేని వికాస్ చౌదరి అండ్ ముఠా దోపిడీ చేసిన నగదు మొత్తం రూ. 547.00 కోట్లుగా ఖమ్మం జిల్లా పోలీసులు తేల్చారు. ఈ ముఠా సైబర్ దోపిడీకి సహకరించిన మొత్తం 18 మంది వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పెనుబల్లి పోలీస్ స్టేషన్ లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. సీపీ సునీల్ దత్ వెల్లడించిన వివరాల ప్రకారం.. గత నెల 24వ తేదీన సత్తుపల్లి మండలం తుంబూరుకు చెందిన మోదుగ సాయికిరణ్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ జరిపారు.నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన పేరుతో వలవిసిరి ఉడతనేని వికాస్ చౌదరి, పోట్రు మనోజ్ కళ్యాణ్, పోట్రు ప్రవీణ్, మేడ భానుప్రకాష్, మేడా సతీష్, మోరంపూడి చెన్నకేశవ అనే వ్యక్తులు సైబర్ నేరాలకు పాల్పడడం ద్వారా రూ. 547.00 కోట్ల భారీ మొత్తాన్ని కొల్లగొట్టారని గుర్తించామన్నారు. కేసు విచారణలో భాగంగా నిందితులైన ఉడతనేని వికాస్ చౌదరి, పోట్రు మనోజ్ కళ్యాణ్ ల కుటుంబ సభ్యుల, అనుచరుల బ్యాంక్ అకౌంట్లను పోలీసులు పరిశీలించగా దిగ్భ్రాంతి కలిగించే అంశాలు వెల్లడయ్యాయి. పోట్రు మనోజ్ కళ్యాణ్ బ్యాంకు ఖాతాలో రూ. 114.18 కోట్లు, అతని భార్య మేడా భానుప్రియకు చెందిన రెండు బ్యాంకు ఖాతాల్లో రూ. 45.62 కోట్లు, మనోజ్ కళ్యాణ్ బామ్మర్ది అయినటువంటి మేడా సతీష్



ఖాతాలో రూ. 135.48 కోట్లు, బొమ్మిడాల నాగలక్ష్మి ఖాతాలో రూ. 81.72 కోట్లు, కరీంనగర్ కు చెందిన తాటికొండ రాజు అనే వ్యక్తికి చెందిన నరసింహ కిరాణం అండ్ డెయిరీ ఖ్షాతాలో రూ. 92.54 కోట్లు, ఉడతనేని వికాస్ చౌదరి ఖాతాలో రూ. 80.41 కోట్ల చొప్పున లావాదేవీలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. సత్తుపల్లి పరిసర గ్రామాలకు చెందిన నిరుద్యోగ యువకులను ఉద్యోగాల కల్పన పేరుతో పిలిపించుకుని, వారికి ఉద్యోగం ఇచ్చి, వారితో ప్రముఖ బ్యాంకుల్లో ఖాతాను తెరిపించి, ఆయా అకౌంట్లలో క్రెడెన్షియల్స్ ను తీసుకుని నిందితులు కోట్ల రూపాయల సైబర్ క్రైమ్ నేరాల సొత్తును జమ చేయడానికి వినియోగించారు. ఈ నేరస్తులు అంతర్జాతీయ సైబర్ క్రైమ్ నేరస్థులతో జతకట్టి విదేశాలలో కాల్ సెంటర్లు నిర్వహిస్తూ వాటి ద్వారా దేశంలోని పౌరులకు పెట్టుబడి, మ్యాట్రిమోనీ, రివార్డు పాయింట్లు, గేమింగ్, బెట్టింగ్, షేర్ మార్కెట్లో పెట్టుబడులు మరియు క్రిప్టో కరెన్సీ ట్రేడింగ్ పేరుతో మోసగించి, ఎవరైనా బాధితుడు వారి మాటలకు ఆకర్షించబడితే అతనిని వారి టెలిగ్రామ్ గ్రూపులలో సభ్యునిగా చేర్చి, తర్వాత వారికి మోసపూరిత లింకులు పంపి వారి అకౌంట్లో నుండి డబ్బులను ఖాళీ చేయడం జరుగుతుంది. వీరు మొదట సైబర్ క్రైమ్ ద్వారా వచ్చిన నేరపు సొత్తును, వీరి ఏజెంట్ల ద్వారా తెరిపించిన బ్యాంక్ అకౌంట్లోకి బదిలాయించేవారు. తర్వాత ఇట్టి సొమ్మును కొన్ని కరెంట్ ఎకౌంట్లోకి మార్చి, చివరగా తమ పర్సనల్ ఎకౌంట్లోకి అట్టి డబ్బులు చేర్చి, యుఎస్ డాలర్ మరియు క్రాఫ్టో కరెన్సీ రూపంలోకి మార్చినట్టుగా తేలినది. ఇట్టి కేసు విచారణలో భాగంగా మొదట పోట్రు ప్రవీణ్ ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచడం జరిగినది. అలాగే నిందితుల బ్యాంక్ అకౌంట్లో సహాయంతో వారికి ఎకౌంట్లు ఇచ్చి సహకరించిన పలువురు వ్యక్తులను మరియు అకౌంట్స్ ను గుర్తించడం జరుగుతున్నది. క్షేత్రస్థాయిలో కేసు దర్యాప్తు కొనసాగుతుందని నిందితులేవరిని ఉపేక్షించేది లేదని చట్టపకారం చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ తెలిపారు. సైబర్ నేరగాళ్ళ పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని అత్యాశకుపోయి కేసుల్లో ఇరుకోవద్దని సూచించారు. ఈ సైబర్ నేరాల రాకెట్ లో నిందితులకు సహకరించి నందుకుగాను సదాశివపాలెం, సీతారాంపురం, రామానగరం, తుమ్మూరు గ్రామాలకు చెందిన జుంజునూరి శివక్రిష్ణ, వడ్లమూడి నరేంద్ర, మల్లాది శివ, సాధు పవన సందీప్, సాదు సంధ్య, సాధు లేఖలను అరెస్ట్ చేశారు. అదేవిధంగా లింగపాలెం గ్రామానికి చెందిన జొన్నాదుల తిరుమల, కందుకూరి మణికంఠ, తన్నీరు మహేష్, గోళ్లమూడి నాగముఖేష్, కంచపోగు శ్రీనివాస్, రాయల అజయ్ కుమార్, రాయల గోపి, పల్లా గణేష్, రాయల గోపిచంద్, కందుకూరి జగదీష్, కరీంగనర్ కు చెందిన తాటికొండ రాజులను అరెస్ట్ చేశారు. ఈ కేసులో పోట్రు ప్రవీణ్ ను ఇప్పటికే అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చినట్లు సీపీ సునీల్ దత్ వివరించారు.

## బాపట్ల ను నేర రహిత బాపట్లగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తాం

**బాపట్ల డిఎస్పి రామాంజనేయులు**

**బాపట్ల పట్టణంలోని రైలు పేటలో కార్డన్ అండ్ సెర్చ్**

**ఆదివారం ఉదయం 4 గంటల నుండి ఇండ్లలో తనిఖీలు**

**ప్రతి ఇంటిలోని వాహనంతోపాటు ఆధార్ కార్డులను తనిఖీ**

**అసాంఘిక కార్యక్రమాలు జరిగే ప్రాంతాలు గుర్తించి పరిశీలన**

**అనుమానితులు నివసిస్తూ ఉంటే పోలీసు వారికి సమాచారం అందించాలి**

**పత్రాలు సరిగా లేని 50 ద్విచక్ర వాహనాలు, 1 ఆటో స్వాధీనం**



బాపట్ల నేటి శుభోదయ జనవరి 11 :బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాలమేరకు బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు నేతృత్వంలో బాపట్ల రైల్ పేట్ నందు బాపట్ల పట్టణ సీఐ రాంబాబు ఆధ్వర్యంలో బాపట్ల పట్టణ పోలీసులు, బాపట్ల రూరల్ పోలీసులు, బాపట్ల రూరల్ సర్కిల్ పోలీసులు ఈగల్ టీమ్ కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు మాట్లాడుతూ ఆదివారం ఉదయం 4 గంటల నుండి కార్డన్ సెర్చ్ నిర్వహించామని అన్నారు. ప్రతి ఇంటిలోని వాహనంతోపాటు ఆధార్ కార్డులను తనిఖీ చేశారు. అనుమానం వచ్చిన ప్రతి ఒక్కరి వివరాలు సేకరించి వారి ఆధార్ కార్డులతో ఆన్‌లైన్‌లో సరిచూసుకున్నారని అన్నారు అసాంఘిక కార్యక్రమాలు జరిగే ప్రాంతాలను కూడా పరిశీలించడం జరిగిందని అన్నారు. సాంప్రదాయ క్రీడలు ఎడ్ల పందాలు ముగ్గుల పోటీలు నిర్వహించుకోవాలి.జూద క్రీడలు పేకాట,కోడిపందాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అన్నారు సంక్రాంతి పండుగ పురస్కరించుకొని యువకులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని అన్నారు ఎవరైనా అనుమానితులుగా నివసిస్తూ ఉంటే తక్షణమే పోలీస్ వారికి సమాచారం అందించాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ సిఐ రాంబాబు, బాపట్ల రూరల్ సీఐ శ్రీనివాసరావు, బాపట్ల సర్కిల్ సీఐ హరికృష్ణ, పట్టణ ఎస్ఐ విజయ్ కుమార్ ఉమెన్ ఎస్సై చంద్రావతి, చందోలు ఎస్ఐ రాజ్యలక్ష్మి, ఈగల్ టీమ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల ఆధ్వర్యంలో సంక్రాంత్రి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు



బాపట్ల నేటి శుభోదయ: జనవరి 11 తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు నిలువుటద్దం రంగవల్లులు రోటరీ క్లబ్ బాపట్ల అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు నిలువుటద్దం రంగవల్లులు అని రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు చెప్పారు. ఆదివారం పట్టణంలోని రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల ఆధ్వర్యంలో రోటరీ కళ్యాణ మండపం వద్ద రంగవల్లుల పోటీలో నిర్వహించారు. ఈ పోటీలలో బాలికలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ ముగ్గులను చూసిన ప్రతి ఒక్కరు హరివిల్లులను చూసిన అనుభూతి కలుగుతుందని తెలిపారు. ఈ ముగ్గులు వేసిన ప్రతి ఒక్కరు వారి రంగవల్లుల ద్వారా పర్యావరణాన్ని కాపాడాలని, ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలని, హరిదాసుల బొమ్మలు, గొబ్బెమ్మలు, కాలుష్యం నుంచి భూమాతను కాపాడాలని సందేశం ఇచ్చారు. ఈ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన మహిళలు తులసి కుమారి, ఎస్ నందిని శ్రీ, విన్నకోట దీపిక వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గ్రీన్ చెఫ్ వారి ఆర్థిక సహకారంతో తర్వాతి 4-8 స్థానాలకు కూడా కన్సలేషన్ బహుమతులను అందజేశారు. ఈ ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి మహిళకు కోశాధికారి కొత్త సుబ్బారావు ఆర్థిక సహకారంతో బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలు భారతీయ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ఎంతో ఉత్సాహంగా సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. చుక్కల ముగ్గులు ఈనాటి తరం వారి కి తెలియదని అలాంటి వాటిని నేటి తరానికి తెలియజేయడం కోసం ఈ ముగ్గుల పోటీలు నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. ఈ ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేసిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి రత్న, అనంత కుమారిలు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, ఇ .హరిబాబు, బుర్లె రామ సుబ్బారావు, జెవీ కృష్ణారావు, ఎం. సుధీర్ కుమార్, కె. ఉపేంద్ర గుప్త, మల్లికార్జునరావు, టి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక ప్రాంతాలను పరిశీలిస్తున్న

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్



బాపట్ల నేటి శుభోదయ జనవరి 11 : ఆదివారం ఉదయం పర్యాటక,పంచాయతీ, అటవీ,అగ్నిమాపక, సర్వే,పోలీసు శాఖల అధికారులతో కలిసి బాపట్ల మండలం,ఆదర్శకాలని నుండి నిజాంపట్నం వరకు బోటు లో (6కి)నిర్వహిస్తూ, ప్రయాణిస్తూ పర్యాటక ప్రాంతాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్, జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి యల్.ప్రభాకర్ రావ్, జిల్లా అగ్నిమాపక అధికారి,కె.వినయ్,తహశీల్దార్ షేక్ సలీమ, యం పి డి ఓ.బాబు రావ్, వివిధ శాఖల జిల్లా అధికారులు ఉన్నారు.

## నిజామాబాద్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 11 నేటి శుభోదయ: నిజామాబాద్ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్)చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్,టీపీసీసీ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై అర్హులైన లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ..అనారోగ్యం,ప్రమాదాల వల్ల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు సీఎంఆర్ఎఫ్ పెద్ద భరోసాగా నిలుస్తోందన్నారు.నిజామాబాద్ పట్టణంలోని పలు డివిజన్లకు చెందిన 32 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.26 లక్షల చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు.మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. పేదలను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,అత్యంత పారదర్శకంగా మధ్యవర్తులు లేకుండా నేరుగా లబ్ధిదారులకు సహాయం అందుతున్నదని పేర్కొన్నారు.

## విద్యార్థులు విద్యార్థి దశ నుంచే క్రీడలలో రాణించాలి

### రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామప్రసాద్ గౌడ్



అవనిగడ్డ, జనవరి 11 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): ప్రతి విద్యార్థి విద్యార్థి దశనుండే క్రీడలలోకూడా రాణించాలని రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామప్రసాద్ గౌడ్ అన్నారు. నాగాయలంక మండలం పరదివర పంచాయతీ పెదగొడ పాలెం గ్రామంలో సంక్రాంతి సందర్భంగా పదవి విరమణ చేసిన మోర్ల వెంకటేశ్వరరావు, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలు నియోజకవర్గ స్థాయిలో నిర్వహించడం జరిగినదన్నారు. ఈ కబడ్డీ పోటీలలో విన్నర్స్ గా అవనిగడ్డ హై స్కూల్ విద్యార్థులు నిలవగా రన్నర్స్ గా కోడూరు మండలం స్వతంత్రపురానికి చెందిన విద్యార్థులు నిలిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న నాగాయలంక మండల స్టేషన్ ఎస్సై కె రాజేష్ గ మరియు రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్, గ్రామ పెద్దలు కబడ్డీలో గెలుపొందిన విద్యార్థులను శాలువాతో సత్కరించి నగదు బహుమతులు అందజేసి అభినందించారు. రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ ఆటలలో గెలుపొందిన వీరందరిని స్ఫూర్తిగా తీసుకుని చదువుకునే విద్యార్థులందరూ కూడా ఆటల పోటీల్లో బాగా రాణించాలని, ప్రతి ఒక్క విద్యార్థి కూడా విద్యార్థి దశనుండే ఆటపాటల్లో కూడా రాణించాలని కోరారు. యువత దారి తప్పకుండా, సెల్ ఫోన్స్ అతి తక్కువగా వాడుతూ, గ్రామాల్లో ఈలాంటి ఆటల పోటీలు నిర్వహిస్తూ, అందరు కూడా చెడు అలవాటులకు లోను కాకుండా మంచిగా ఉండాలని మంచి ఆరోగ్యముతో ఉండాలని కోరారు. మన యువ నాయకులు, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ కూడా విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టారని, నైపుణ్యం ఉన్న విద్యార్థులకు నారా లోకేష్ ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా మంచి ఉద్యోగాలు కల్పిస్తారని, క్రీడలలో రాణించిన విద్యార్థులకు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, మీఅందదరికీ మంచి భవిషత్ ఉంటుందని, కూటమి ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని విద్యార్థులకు భరోసా కల్పించారు.

## 'నారావారి పల్లె'లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన చీఫ్ మినిస్టర్ ప్రోగ్రామ్స్ కో-ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); తెలుగు ప్రజలు తమ కుటుంబ సభ్యులతో ముఖ్యంగా జరుపుకునే పెద్ద పండుగ సంక్రాంతికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులతో కలిసి తన స్వగ్రామమైన నారావారి పల్లెకు రానున్నారు. ఈ సందర్భంగా అక్కడి ముందస్తు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, ఎమ్మెల్యే పులివర్తి నాని, మరియు జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి చీఫ్ మినిస్టర్ ప్రోగ్రామ్స్ కో-ఆర్డినేటర్ (క్యాబినెట్ మినిస్టర్ ర్యాంక్), రాజానగరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పెందుర్తి వెంకటేష్ పర్యవేక్షించారు. పలు సూచనలను, సలహాలను చేసారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అక్కడి అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.



## నిజామాబాద్‌లో రూ.66 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 11 నేటి శుభోదయ: నిజామాబాద్ పట్టణంలోని వినాయక్ నగర్‌లో రూ.60 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు,అలాగే రూ.6 కోట్లతో 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్,టీపీసీసీ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ శంకుస్థాపన చేశారు.నగరంలోని 60 డివిజన్లకు ఒక్కో డివిజన్‌కు రూ.కోటి చొప్పున కేటాయించి రోడ్లు,డ్రైనేజీలు,వీధి దీపాల అభివృద్ధి చేపడుతున్నట్లు తెలిపారు.కొత్త సబ్ స్టేషన్‌తో విద్యుత్ సమస్యలు తగ్గుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా,నూడా చైర్మన్ కేశవ వేణు,కాంగ్రెస్ నాయకులు,అధికారులు పాల్గొన్నారు.



## అకాల మరణం కుటుంబానికి అండగా మారిన మానవతా హృదయాలు



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: మండల పరిధిలోని బొదునంపల్లి గ్రామానికి చెందిన చాకలి తులసమ్మ శనివారం మృతి చెందగా, ఆమె కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. ఈ విషయం తెలియగానే కేశంపేట మాజీ జెడ్పిటిసి సభ్యురాలు తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి మానవతా దృక్పథంతో స్పందించి రూ.5,000 నగదు సాయం పంపించారు.అలాగే గ్రామ సర్పంచ్ ఎదిరే నాగేష్ రూ.2,000, బీరప్ప రూ.1,000 విరాళంగా అందించడంతో మొత్తం రూ.8,000ను మృతురాలు కుటుంబ సభ్యులకు సర్పంచ్ నాగేష్ అందజేశారు.ఈ కార్యక్రమంలో నరసింహ నరేందర్, కృష్ణయ్య, బాలరాజ్, అశోక్, పెంటయ్య, యాదయ్య, మల్లయ్య, ఐలయ్య, రాములు, మల్లేష్, భాస్కర్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో ఈ సహాయ చర్య మానవతా విలువలకు నిదర్శనంగా నిలిచింది.

## నిజామాబాద్‌లో వాకింగ్ ట్రాక్ పనులకు శంకుస్థాపన



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 11 నేటి శుభోదయ: నిజామాబాద్ పట్టణంలోని పాలిటెక్నిక్ మైదానంలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు కోసం రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న పనులకు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్,టీపీసీసీ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులు చేపడుతోందన్నారు.నిజామాబాద్ పట్టణ అభివృద్ధికి ఇప్పటికే రూ.10 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేసి రోడ్లు,డ్రైనేజీలు,కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు.అమృత్ పథకం కింద రూ.300 కోట్లతో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని చెప్పారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.పాలిటెక్నిక్ మైదానంలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు విద్యార్థులు,క్రీడాకారులు,సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.జిల్లా అభివృద్ధికి తన పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.

## సంక్రాంతి శుభవేళ గ్రామాలను తీర్చిదిద్దాలి

### డిప్యూటీ ఎంపిడివో వంగా శ్రీనివాస్



పెదపారుపూడి, జనవరి 11 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ప్రభుత్వ ఆదేశానుసారం సంక్రాంతి వేళ పల్లెల్ని పరిశుభ్రంగా తీర్చిదిద్ది స్వచ్ఛ సంక్రాంతి ని స్వాగతిస్తున్నామని పెదపారు పూడి మండల పరిషత్ ఉప అభివృద్ధి అధికారి వంగా శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు పత్రికల వారికి ఒక ప్రకటన విడుదల చేస్తూ..గౌరవ పంచాయతీ రాజ్ కమీషనర్ వారి ఆదేశాలను అనుసరించి జిల్లా పంచాయతీ అధికారి వారి సూచనల మేరకు గత నెల 26 నుండి జనవరి 4 వరకు మండలం లోని గ్రామాల్లో స్వచ్ఛ సంక్రాంతి ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించడం జరిగిందని..5 వ తేదీ న అన్ని గ్రామ పంచాయతీ లలో గ్రామసభలు నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో చెత్త కుప్పల తొలగింపు, డ్రైన్స్ పూడికతీత, జంగిల్ క్లియరెన్స్ చేయించడం తో పాటుగా గ్రామాల సరిహద్దుల మొదటిలోనూ.. చివరిలోనూ సుస్వాగతం మరియు ధన్యవాదములు బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందని.. జమీ దింటకుర్రు, ఈదులమద్దాలి గ్రామాలలో ప్రత్యేకంగా రచ్చ బండలకు నిర్దేశిత రంగులు వేయించడం జరిగిందని, అక్కడక్కడ వాల్ పెయింట్స్ వేయించి.. స్వచ్ఛతా నినాదాలు వ్రాయించడం జరిగిందని అన్నారు.దీంతో గత సంక్రాంతి కన్నా భిన్నంగా ఈ సంక్రాంతి కొత్తగా ఉండి గ్రామాలు శుభ్రం గా కనిపించాలన్న ప్రభుత్వం యొక్క ఆశయం నెరవేర్చి నట్లు అయ్యిందని శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమాలు సజావుగా నిర్వహించిన పంచాయతీ అభివృద్ధి అధికారులకు.. సహకరించిన సర్పంచ్ లకు ధన్యవాదములని డిప్యూటీ ఎంపీడీఓ పేర్కొన్నారు.

## నిజామాబాద్‌లో మాల మహానాడు సన్మాన కార్యక్రమం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 11 నేటి శుభోదయ: నిజామాబాద్ అర్బన్‌లోని నూతన అంబేద్కర్ భవన్‌లో జిల్లా మాల మహానాడు ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు,ఉప సర్పంచ్‌లు,వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్,మంత్రి జి. వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథులుగా హాజరై సన్మానం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో ప్రజాప్రతినిధుల పాత్ర కీలకమని,దళితుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా,మాల మహానాడు నాయకులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## వేముల నర్వలో వీపీల్ సీజన్-5 క్రికెట్ సందడి

### క్రీడా స్ఫూర్తితోనే విజయం: చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

### గ్రామీణ యువత జాతీయ స్థాయికి ఎదగాలి



కేశంపేట,నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట మండలం వేముల నర్వ గ్రామంలో నిర్వహిస్తున్న వీపీల్ సీజన్--5 క్రికెట్ పోటీలను షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆటల్లో గెలుపోటములు సహజమని, అయితే చివరి వరకు పోరాడే తత్వం ఉండాలని యువతకు సూచించారు. ప్రతి ఒక్కరిలో టీమ్ స్పిరిట్ ఉంటేనే విజయం సాధ్యమవుతుందన్నారు. గ్రామీణ యువత చదువు, క్రీడలపై దృష్టి సారించి జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా నైపుణ్యాభివృద్ధి సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, వేముల నర్వ సర్పంచ్ కావలి సువర్ణ చిన్న నరసింహులు, డిప్యూటీ సర్పంచ్ కాట్రాతి రమేష్, మాజీ సర్పంచ్ మంజుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## యువతకు క్రీడలే బంగారు భవిష్యత్-బీఆర్ఎస్ నేతల పిలుపు

### యువత క్రీడల్లో దూకాలి.. గెలుపు మనదే! - రవీందర్ యాదవ్

### గ్రామీణ యువతే భవిష్యత్తు - ప్రీమియర్ లీగ్‌కు మాస్ స్టార్ట్



కేశంపేట,నేటి శుభోదయ ప్రతినిధి: యువత పట్టుదల అంకితభావంతో క్రీడల్లో రాణించి గుర్తింపు పొందాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ గారు అన్నారు. షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారి ఆర్థిక సహాయంతో నిర్వహిస్తున్న చింతకుంట తండా ప్రీమియర్ లీగ్ - 2 క్రికెట్ టోర్నమెంట్ స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చదువు, వ్యాపార, ఉద్యోగ రంగాలతో పాటు క్రీడల్లో కూడా రాణించి మన ప్రాంత కీర్తిని చాటి చెప్పాలన్నారు. భవిష్యత్తులో కూడా క్రీడలకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తానని తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ నియోజకవర్గ ప్రజలకు ఉంటాయని తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు హఫీజ్, మాజీ జడ్పీటీసీ స్వరూప రాములు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, సర్పంచులు దేవి రాంచరణ్, అక్రమ్, మోహన చారి, జంగయ్య, రవి నాయక్, దామోదర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు సత్య ప్రమోద్, రాములు, రాజు నాయక్, మాజీ సర్పంచులు హరి, హన్మంత్ రెడ్డి, నాయకులు జిల్లేడు వెంకటేష్, లక్ష్మయ్య, కిషన్ నాయక్, మన్య నాయక్, వినోద్ నాయక్, గబ్రూ నాయక్, రమేష్ నాయక్, మల్లేష్, నర్సింలు, సంజీవ రెడ్డి, నారాయణ గౌడ్, రామచంద్రయ్య, గోపాల్, వెంకన్న, ఇస్మాయిల్, శివరాజ్, శ్రీనివాస్, చందు గౌడ్, శివ, యాదయ్య, అనిల్, మల్లేష్, అసిఫ్, దీక్షిత్ రెడ్డి, నరేష్ గౌడ్, భువనేశ్వర్ రెడ్డి, జమాల్, గుండు అశోక్, నవీన్, రాఘవేందర్ గౌడ్ తదితరులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## డొంకేశ్వర్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 11 నేటి శుభోదయ: డొంకేశ్వర్ గ్రామంలో ఆదివారం బీజేపీ నాయకులు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేపట్టారు.రూ.1,88,500/- విలువ గల చెక్కులను పలువురు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లోపోతుగంటి సురేందర్,ఏనుగందుల సాగర్,బూత్ అధ్యక్షులు గైని లింగం,మాడబోయి శేఖర్ తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.లబ్ధిదారులు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన మస్జిద్ ప్రారంభోత్సవంలో హిందూ-ముస్లిం ఐక్యత



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 11 నేటి శుభోదయ: నందిపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన మస్జిద్--ఏ--అమద్ బీ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఐక్యత,సోదరభావానికి చిరునామాగా నిలిచిన నందిపేట గ్రామంలో ఈ కార్యక్రమం మరో శుభ ఘట్టంగా నిలిచింది.ప్రేమ,శాంతి,సామరస్యం అనే విలువలతో నిర్వహించిన ఈ వేడుకలో ముస్లింలతో పాటు హిందూ సోదరులు కూడా పాల్గొని మత సామరస్యాన్ని చాటారు.గ్రామ పెద్దలు,ప్రజలు సమిష్టిగా హాజరై ఆశీర్వాదాలు అందించగా,మతాలకు అతీతంగా అందరూ ఒక్కటిగా నిలిచిన ఈ కార్యక్రమం గ్రామ చరిత్రలో ఒక మధురమైన జ్ఞాపకంగా నిలిచింది.

## కొండారెడ్డిపల్లిలో ఆదర్శంగా నిలిచిన సేవా కార్యక్రమం

### ఒంటరి మహిళకు పల్లె బ్రదర్స్ భరోసా



కేశంపేట,నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట మండలం కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వడ్ల రాములు--రాధమ్మ కుమారుడు వడ్ల యాదగిరి (40) అదృశ్యమవడంతో, అతని భార్య వడ్ల సరిత ఇద్దరు కూతుర్లు రక్షిత, వైష్ణవిల జీవన పరిస్థితి తీవ్రంగా మారింది. ఈ విషయాన్ని తెలుసుకున్న పల్లె బ్రదర్స్ పల్లె ఆనంద్ కుమార్, పల్లె బాలేశ్వర్ మానవతా దృక్పథంతో స్పందించి కుటుంబానికి ఆసరాగా నిలిచారు. కుటుంబ పోషణ నిమిత్తం ప్రతి నెల రూ.2000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చి, ఈ నెల నుంచే ప్రారంభించారు. ఇప్పటికే గ్రామంలోని ముగ్గురికి నెలవారీ ఆసరా పింఛన్లు అందిస్తున్నామని, ఇకపై వడ్ల సరిత కుటుంబానికి కూడా నిరంతరం అండగా ఉంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుర్రి మల్లేష్ గౌడ్, బండ మల్లేష్ యాదవ్, కుమ్మరి కరుణాకర్ పాల్గొన్నారు.

## వాకింగ్ చేయడం అంటేనే సర్వరోగ నివారిణి

### - అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 11 నేటి శుభోదయ: కరోనా మహమ్మారి అనంతరం ప్రతి ఒక్కరిలో ఆరోగ్యం పట్ల అవగాహన పెరిగిందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు.జిల్లా కేంద్రంలోని కంటేశ్వర్ ప్రాంతం,పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఆదివారం సాయంత్రం నూడా ఫండ్స్ ద్వారా మంజూరైన రూ.9 లక్షల నిధులతో నిర్మించనున్న వాకింగ్ ట్రాక్‌కు సంబంధించి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ,నూడా చైర్మన్ కేశవేణు,వాకింగ్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..వాకింగ్ అనేది సర్వరోగ నివారిణి అని,ప్రతి వ్యక్తి రోజుకు కనీసం అరగంట వాకింగ్ చేస్తే సంపూర్ణ ఆరోగ్యంతో జీవించవచ్చని తెలిపారు.ముఖ్యంగా కరోనా తరువాత ప్రజలు ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ చూపుతున్నారని అన్నారు.పాలిటెక్నిక్ మైదానానికి ప్రతిరోజూ 5 వేల నుంచి 10 వేల మంది వరకు వాకింగ్ కోసం వస్తుంటారని,అలాంటి వారి అవసరాలను దృష్టిలో ఉంచుకొని వాకింగ్ ట్రాక్ నిర్మాణం అభినందనీయమని పేర్కొన్నారు.అలాగే గత 12 సంవత్సరాలుగా నిరంతరం వాకింగ్‌కు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అశోక్ ఎక్స్ సర్వీస్ మాన్ తన శక్తి మేరకు సహకరిస్తున్నారని తన దృష్టికి వచ్చిందని,ఆరోగ్యంపై ఉన్న అవగాహనతో ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే కొనియాడారు.ప్రభుత్వం ద్వారా రూ.9 లక్షల నూడా నిధులు మంజూరైనప్పటికీ,అవి సరిపోకపోతే తన వంతుగా ఉడతా భక్తిగా సహాయం చేసి,శాశ్వతంగా ప్రజలకు ఉపయోగపడేలా అన్ని సౌకర్యాలతో వాకింగ్ ట్రాక్‌ను అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.అదేవిధంగా జిల్లా కేంద్రంతో పాటు జిల్లా వ్యాప్తంగా క్రీడారంగాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని,సరైన కోచింగ్ లేకున్నా జిల్లాకు చెందిన ఎంతో మంది క్రీడాకారులు జాతీయస్థాయిలో ప్రతిభ కనబరుస్తున్నారని అన్నారు.పాత కలెక్టరేట్ మైదానం,నగరంలోని స్టేడియంలు,ఇతర క్రీడా మైదానాలను అభివృద్ధి చేసి ఇందూరు క్రీడాకారుల ప్రతిభను దేశవ్యాప్తంగా చాటిచెప్పాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే తెలిపారు.



## గ్రామీణ యువతను ప్రోత్సహించిన ఎస్‌పీఎల్ టోర్నమెంట్





కేశంపేట,నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట మండల పరిధిలోని సంతాపూర్ గ్రామంలో ఆదివారం ఎస్‌పీఎల్ సీజన్--12 క్రికెట్ టోర్నమెంట్‌ను బీఆర్ఎస్ యువ నాయకుడు ఎండి సాజిద్ స్పాన్సర్‌గా ఘనంగా నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం ఏడు జట్లు ఉత్సాహంగా పాల్గొని ఉత్కంఠభరిత పోటీలతో క్రీడాభిమానులను అలరించాయి.టోర్నమెంట్ విజేతలకు నిర్వాహకులు నగదు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిగా రూ.5,000, రెండో బహుమతిగా రూ.3,000, మూడో, నాలుగో, ఐదో బహుమతులుగా ఒక్కోటి రూ.1,500 చొప్పున ప్రకటించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, యువత క్రీడల్లో ముందుండాలని, ఇలాంటి క్రీడా పోటీలు గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా ప్రతిభను వెలికి తీస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదయ్య, మాజీ సర్పంచ్ ఎద్దు రాములు, బీజేపీ నాయకుడు అశోక్, నరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శివానంద్, చంద్రశేఖర్, ఎజాస్, శ్రీరాములు, సురేష్, కెప్టెన్లు బాబు యాదవ్, నాగరాజు, గుర్రముని నరసింహ, శశిధర్, సురేందర్, బషీర్ తదితరులు పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించారు.

## అజీజ్‌నగర్ పోచమ్మ ఆలయంలో మంత్రి వివేక్ పూజలు



చేవెళ్ల, నేటి శుభోదయ జనవరి 11: మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అజీజ్‌నగర్ పోచమ్మ ఆలయంలో మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం బోనాల పండుగ సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు అజీజ్ నగర్‌కు వచ్చిన మంత్రికి నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోచమ్మకు ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించిన ఆయన ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. గతంలో అనేకసార్లు పోచమ్మ ఆలయాన్ని దర్శించుకున్నానని, అయితే బోనాల పండుగ సందర్భంగా రావడం ఇదే తొలిసారి అని తెలిపారు. ఆలయ నిర్మాణం అద్భుతంగా ఉందని, పండుగకు విస్తృత ఏర్పాట్లు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ తీసుకున్న చర్యలను మంత్రి ప్రశంసించారు. అంతకు ముందు మంత్రి వివేక్ వెంకటస్వామిని ఆలయ కమిటీ శాలువాతో ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వివిధ పార్టీల రాజకీయ నాయకులు పాల్గొన్నారు

## అజీజ్‌నగర్ పోచమ్మ ఆలయంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రత్యేక పూజలు...

### ఘనంగా బోనాల పండుగ సంబరాలు శివశక్తుల విన్యాసాలు, డప్పుల, మూతతో దద్దరిల్లిన అజిత్ నగర్



చేవెళ్ల, నేటి శుభోదయ ప్రతి నిధి జనవరి 11: మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అజీజ్‌నగర్ పోచమ్మ ఆలయంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం బోనాల పండుగ సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు అజీజ్ నగర్‌కు వచ్చిన ఎమ్మెల్యేకు నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోచమ్మకు ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించిన ఆయన ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. గతంలో అనేకసార్లు పోచమ్మ ఆలయాన్ని నిర్మాణం అద్భుతంగా ఉందని, పండుగకు విస్తృత ఏర్పాట్లు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

### చింతూరు సి ఐ గోపాలకృష్ణ,యస్.ఐ రమేష్





చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): చింతూరు మండలంలో కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చింతూరు సిఐ గోపాలకృష్ణ, ఎస్సై రమేష్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. హైకోర్టు ఉత్తర్వులు మేరకు సంక్రాంతి పండగకు కోడి పందేలు నిర్వహిస్తే జంతుహింస నిరోధక చట్టం 1960, ఎపి జూద నిరోధక చట్టం-1974 కింద చర్యలు తీసుకోవాలని జిల్లాల కలెక్టర్లు, ఎస్.పిలను హైకోర్టు ఆదేశించిందని, ఈ మేరకు పోలవరం జిల్లా ఎస్పీ అమిత్ బర్ధార్, చింతూరు ఎ యస్ పి బొడ్డు హేమంత్ కుమార్ ఆదేశాల మేరకు చింతూరు మండలంలో కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకొని కేసులు పెడతామని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా దాడులు నిర్వహించగా బొడ్రాయి గూడెం శివారున కోడిపందాలు నిర్వహిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని వారి వద్ద రెండు కోడిపుంజులు రెండు కత్తులు 520 రూపాయలు సీజ్ చేసి, కేసు నమోదు చేయడం జరిగింది. అదేవిధంగా ఈరోజు వరకు 23 మంది జూదారులను మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వద్ద బైండోవర్ చేయడం జరిగింది అని చింతూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి. రమేష్ తెలియజేశారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఘనంగా ముగిసిన సప్తహ మహోత్సవములు





మంథని/ రామగిరి, జనవరి-11 నేటి శుభోదయ: రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలోని పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఆదివారం సప్తహ మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా ముగిశాయి. ఈ నెల 4న ప్రారంభమైన భజన సప్తహ మహోత్సవములు 11న స్వామివారి ఉత్సవ విగ్రహాలను పట్టణ పురవీలగుండా ఊరేగించారు. ఆలయంలో నిర్వహించిన గోపాల కాలువలు కార్యక్రమంలో భక్తులు భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఏడు రోజులపాటు నిరంతర నిత్య భజన కార్యక్రమం నిర్వహించారు. అలాగే ఏడు రోజులపాటు నిత్యాన్నదానం కార్యక్రమంలో వేలాది మంది భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రుద్రభట్ల జయంత్ మాట్లాడుతూ ఎంతో మహిమాన్వితం కలిగిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో శాస్త్రృత్తంగా ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాలు నిర్వహిస్తుంటామని తెలిపారు.

## ఆల్ ఇండియా బార్ అసోసేషన్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన ఇంజనీర్ శ్రీనివాస్ మేడా



విస్సన్నపేట:నేటిశుభోదయ(ప్రతినిధి కమలాకర్): విస్సన్నపేట మండలంలోని తాతకుంట్ల గ్రామ పంచాయితీ మిట్టగూడెం గ్రామానికి చెందిన మేడా వెంకటేశ్వరరావు(రైతు) కుమారుడు ఇంజనీర్ శ్రీనివాసరావు ఆల్ ఇండియా బార్ అసోసేషన్ పరీక్ష నందు ఉత్తీర్ణత సాధించడంతో గ్రామ మరియు తాతకుంట్ల పంచాయితీలోని ప్రజలు తదితర శ్రేయోభిలాషులు ఆత్మీయులు పరిచయస్తులు పరిసర ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు,ఆదికవి నన్నయ యూనివర్సిటీ నందు ఎల్.ఎల్.బి లో ప్రథమ శ్రేణి సాధించిన అనంతరం కృషి పట్టుదలతో తన కళలను సకారం చేసుకుంటూ కష్టపడి ఆల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్ నందు విజయం సాధించడం తిరువూరు నియోజకవర్గానికే తలమానికమని సర్వత్రా అభినందనలతో తమ సంతోషాన్ని చర్చించుకుంటున్నారు సమాచారం తెలుసుకున్న ఆయన శ్రేయోభిలాషులు వ్యాపారస్తులు గెజిటెడ్ నాన్ గేటెడ్ ఉద్యోగులు రాజకీయ నాయకులు వివిధ మాద్యమాల ద్వారా మరియు ప్రత్యక్షంగా మేడా శ్రీనివాస్ అలియాస్ ఇంజనీర్ శ్రీనివాస్ కి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# ఐకమత్యంతో మున్నూరు కాపు సత్తా చాటుదాం

### మున్నూరు కాపులు రాజకీయంగా ఎదగాలి

### మున్నూరు కాపు ఆధ్వర్యంలో ఘనంగా సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డ్ సభ్యుల సన్మానం.



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 11 నేటి శుభోదయ: ఐకమత్యంతో ఉండి మున్నూరు కాపులా సత్తా చాటుదామని మాజీ మేయర్,మున్నూరు కాపు జిల్లా సంఘం అధ్యక్షుడు ధర్మపురి సంజయ్ అన్నారు.ఆదివారం మున్నూరు కాపు జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఇటీవల గెలుపొందిన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యుల సన్మాన మహోత్సవం,ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నగరంలోని ప్రగతి నగర్ మున్నూరు కాపు సంఘంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా శివాజీ నగర్ నుంచి ప్రగతి నగర్ మున్నూరు కాపు సంఘం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా గెలిచిన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులను ఉద్దేశించి ధర్మపురి సంజయ్ మాట్లాడుతూ..మున్నూరు కాపులు రాజకీయంగా ఎదగాలని,ఏ కష్టం వచ్చినా జిల్లా కేంద్రంలో నేనున్నానని మర్చిపోవద్దన్నారు.రాజకీయంగా ఎదుగుదలకు నా



వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఇక్కడ సింహాలు ఉన్నాయని,ఏ విషయంలోనైనా అండగా ఉంటానన్నారు.జిల్లాలో 450 పైచిలుకు సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు మెంబర్లుగా గెలవడం గొప్ప విషయమని,ఇంతమందిని ఒకే వేదికపై సన్మానించడం సంతోషంగా ఉందన్నారు.గ్రీన్ కండువాలు ఒకటి ఒకటి ముడివేస్తే నిజామాబాద్ జిల్లాకు రావచ్చన్నారు.రాబోవు రోజుల్లో మున్నూరు కాపులతో బ్రహ్మాండంగా సభ నిర్వహించనున్నామని చెప్పకనే చెప్పారు.సన్మాన కార్యక్రమం కోసం ఎంతోమంది శ్రమ దాగిందని,వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.మీ అందరిని ఇలా చూస్తుంటే ఆనాడు తన తండ్రి ధర్మపురి శ్రీనివాస్ గుర్తొస్తున్నారన్నారు.ఆయన సంఘానికి ఎంతో సేవ చేశారని,ఆయన అడుగుజాడల్లో నడుస్తూ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు.ఐకమత్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలమని,గ్రామ మండల స్థాయిలలో మున్నూరు కాపులు ఏకం కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లా చరిత్రను తిరగరాసే నాయకుడిగా సంజయ్ ఎదగాలని కోరుకుంటు న్నామన్నారు. మున్నూరు కాపు సంఘానికి ధర్మపురి సంజయ్ రాకతో వైభవం సంతరించుకున్నది అన్నారు.తండ్రికి తగ్గ తనయుడిగా సంఘ సేవ చేయడం గొప్ప విషయం అన్నారు.ఆనాడు ధర్మపురి శ్రీనివాస్ జిల్లాలో మున్నూరు కాపు సంఘంతో పాటు అన్ని సంఘాల బలోపేతం కోసం కృషి చేశారని,ఈనాడు తండ్రి బాటలో నడుస్తూ తనయుడు విజయం సాధించాలన్నారు.మున్నూరు కాపులు అంటేనే దేశానికి అన్నం పెట్టి రైతులు,ఆ రైతులు ఈనాడు ప్రజా ప్రతినిధులుగా గెలువడం సంతోషంగా ఉందన్నారు.ఆనాడు శీనన్నతో పని చేశా,ధర్మపురి సంజయ్ తో పనిచేసే అవకాశం రావడం సంతోషకర విషయం అన్నారు.ఈనాడు ఈ సన్మాన మహోత్సవం జిల్లాలో నిర్వహించడం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రాధాన్యత సంచరించుకుంటుందన్నారు. అనంతరం గెలుపొందిన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డ్ సభ్యులకు శాలువా పూలమాలతో జిల్లా అధ్యక్షుడు ధర్మపురి సంజయ్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత,ధర్మపురి సురేందర్,మాజీ మేయర్ ఆకుల సుజాత,రామ్మూర్తి గంగాధర్,ఆకుల చిన్న రాజేశ్వర్,బంటు బలరాం,ఆకుల శ్రీశైలం,తోట రాజశేఖర్,మిద్దె రవీందర్,దారం పోతన్న,అంగిరేకుల సాయిలు,వరాల రాజు,ఆంజనేయులు కాపు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మేధస్సు పెరుగుతుంది

### మత్తు పానీయాలను మానేద్దాం,క్రీడల వైపు వెళ్దాం

### నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో 10 ఎకరాలతో క్రీడల స్టేడియం మంజూరు

### ఆర్ పి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 11 నేటి శుభోదయ: సమయపాలనతో క్రీడలు ఆడితే యువతి,యువకుల్లో మేధస్సు పెరిగి పోటీ పరీక్షల్లో రాణించేందుకు ఎంతో దోహదం చేస్తుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు.డిచ్‌పల్లి మండలంలోని సిఎంసి మెడికల్ కాలేజ్ గ్రౌండ్‌లో ఆర్.పి.సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని,ఆటలు శారీరక దృఢత్వానికి,మానసిక ప్రశాంతతకు,విజయం సాధించేందుకు ఎంతో అవసరమని పేర్కొన్నారు.క్రికెట్ ఆటలో గెలుపు-ఓటములు సహజమని ఓడినవారు లోపాలు తెలుసుకుని మరింత కృషితో ముందుకు సాగాలని సూచించారు.గెలిచిన వారు కూడా మరిన్ని విజయాలు సాధించేలా మెలకువలు అలవర్చుకోవాలని అన్నారు.మత్తుపదార్థాల నిర్మూలనపై రాష్ట్ర చర్యలు యువత గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ఈగిల్ టీమ్ ఏర్పాటు చేసిందని,యువత క్రీడల వైపు ఆసక్తి పెంచితే జిల్లా,రాష్ట్ర,జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవచ్చని చెప్పారు.

### ఒలింపిక్స్ లక్ష్యం

### స్కిల్ -స్పోర్ట్స్ యూనివర్సిటీలు

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన ఒలింపిక్స్‌లో తెలంగాణ యువత రాణించాలని స్కిల్ యూనివర్సిటీ,స్పోర్ట్స్ యూనివర్సిటీ స్థాపన చేశారని ఎమ్మెల్యే వివరించారు.చిన్న దేశాలు ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్స్ తెస్తుంటే మన రాష్ట్రం నుంచి కూడా ఒలింపిక్ లో ఆటగాళ్లు ఆడాలని ముఖ్యమంత్రి కోరుకుంటున్నారని తెలిపారు.ఇందుకోసం సీఎం కప్,ఇంటర్ జోన్ టోర్నమెంట్లు, పాఠశాలలు--కాలేజీల్లో గేమ్స్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

### రూరల్‌లో 10 ఎకరాల స్టేడియం మంజూరు

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో 10 ఎకరాల స్థలంలో క్రీడా స్టేడియం మంజూరు అయ్యిందని,రానున్న రోజుల్లో రూరల్ యువత రాష్ట్ర,జాతీయ,అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొనేలా అవకాశాలు పెరుగుతాయని అన్నారు.

### హాస్పిటల్ మేనేజ్‌మెంట్‌కు అభినందనలు

### క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన ఆర్.పి.సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజ్‌మెంట్‌ను ఎమ్మెల్యే అభినందిస్తూ

యువతను మత్తు పదార్థాల నుండి దూరంగా ఉంచి క్రీడల వైపు మళ్లించడం గొప్ప సేవ అని కొనియాడారు.గెలిచిన జట్టుకు శుభాకాంక్షలు తెలియజేసి,ఓడిన వారికి కూడా ప్రోత్సాహం



తెలిపారు.కార్యక్రమంలో డాక్టర్ బొద్దుల రాజేంద్రప్రసాద్, గంగదాస్,పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్,పిసిసి కార్యదర్శి భాస్కర్ రెడ్డి,పోలసాని శ్రీనివాస్,శాంసన్,రామచందర్ గౌడ్,డిచ్‌పల్లి మండల సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షుడు వాసుబాబు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ నగర సమగ్ర అభివృద్ధికి నిరంతర కృషి

### ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ వెల్లడి

### నగరంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

### ఆర్ అండ్ బీ అతిథి గృహంలో కలెక్టర్ తో భేటీ

### పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే,అదనపు కలెక్టర్





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 11 నేటి శుభోదయ: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం,ప్రజల సౌకర్యార్థం అభివృద్ధి పనులను నిరంతర ప్రక్రియగా చేపడుతోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ,శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.నిజామాబాద్ నగరంలోని వివిధ డివిజన్లలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ,అదనపు కలెక్టర్ అంకిత్ తదితరులతో కలిసి అభివృద్ధి పనులకు ఆదివారం శంకుస్థాపనలు చేశారు.అంతకుముందు రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ లను కలెక్టర్ ఇలా త్రిపాఠి కలిసి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు.నూతనంగా జిల్లా పాలనాధికారిగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ కు వారు అభినందనలు తెలియజేసి,జిల్లా ప్రగతిపై కొద్దిసేపు చర్చించారు.నగరంలోని ఆయా డివిజన్లలో రూ. 60 కోట్ల టీయూఎఫ్ఐడీసీ నిధులతో చేపడుతున్న అంతర్గత రోడ్లు,సీసీ డ్రెయిన్లు,కల్వర్టుల నిర్మాణ పనులకు వినాయకనగర్ వద్ద శంకుస్థాపన చేశారు.అదేవిధంగా సుమారు రూ. 6 కోట్లను వెచ్చిస్తూ అధునాతన సాంకేతికతతో పులాంగ్ రైతు బజార్ వద్ద ఏర్పాటు చేయదలచిన ఇండోర్ విద్యుత్ సబ్ స్టేషన్ స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ,మహేష్ కుమార్ గౌడ్ లు మాట్లాడుతూ.. ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో కోట్లాది రూపాయల నిధులను వెచ్చిస్తూ రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి సరఫరా విస్తరణ వంటి అభివృద్ధి పనులను చేయిస్తున్నామని అన్నారు.జిల్లాను అన్ని రంగాలలో అగ్రగామిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కలిసికట్టుగా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తిస్తూ తమ ప్రభుత్వం అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తోందన్నారు.నగర అభివృద్ధి కోసం మంజూరైన నిధులే ఇందుకు నిదర్శనం అని అన్నారు. గతంలో నిధుల కేటాయింపులో వివక్ష ఉండేదని,కానీ ఇప్పుడు పార్టీలకు అతీతంగా 60 డివిజన్లలో ఒక్కో డివిజన్‌కు కోటి రూపాయలు చొప్పున నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల,అంతర్గత రోడ్ల నిర్మాణం,వీధి దీపాల ఏర్పాటు వంటి మౌలిక వసతులకు పెద్దపీట వేస్తున్నామని,తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత స్వల్ప కాలంలోనే నగర ప్రగతి కోసం రూ.500 కోట్ల పైచిలుకు నిధులు ఖర్చు చేశామని అన్నారు.నగరాన్ని ఒక 'మోడల్ సిటీ'గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని స్పష్టం చేశారు.ఇకముందు కూడా మరిన్ని నిధులు తెచ్చి నగర సమగ్ర అభివృద్ధికి నిరంతర కృషిని కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమాలలో నూడా చైర్మన్ కేశవేణు,మాజీ ఎమ్మెల్సీ అర్కెల నర్సారెడ్డి,నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,ట్రాన్స్కో ఎస్ఈ రాజేశ్వర్ రావు,డీ.ఈ శ్రీనివాస్,ఏ డీ.ఈ తోట రాజశేఖర్,నిజామాబాద్ డిసిసి అధ్యక్షుడు కాటిపల్లి నగేష్ రెడ్డి, నగర అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మధిర సేవా సమితి సేవా కార్యక్రమాలలో పాల్గొన్న అమ్మ ఫౌండేషన్ చైర్మన్ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క

నేటి శుభోదయ ప్రతినిధి 11 జనవరి : మధిర సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉత్సాహంగా, అట్టహాసంగా జరగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క హాజరయ్యారు. పోటీలో విజేతలకు ఆమె స్వయంగా బహుమతులు అందజేశారు. ఉత్కంఠభరితంగా సాగిన పోటీలో:




మొదటి బహుమతి: గూడెల్లి త్రివేణి - రూ. 5000
రెండవ బహుమతి: డి. యశోద - రూ. 4000
మూడవ బహుమతి: సూపర్ ఆమనీ - రూ. 35 00
నాల్గవ బహుమతి: శ్రీ రామోజీ రమాదేవి - రూ. 3000
ఐదవ బహుమతి: జి. శ్రేయ - రూ. 2500

ఈ సందర్భంగా మల్లు నందిని విక్రమార్క మాట్లాడుతూ, సంక్రాంతి పండుగకు ముగ్గులు ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తాయని, మహిళల టాలెంట్‌ను వెలికితీసే వేదికగా ఇలాంటి పోటీలు పనిచేస్తాయని అభిప్రాయపడ్డారు. ఆడపడుచులు పుట్టింటికి వచ్చి ఇంటిని ముగ్గులతో అలంకరిస్తే అది సంపద చిహ్నంగా భావిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం మహిళా సృజనాత్మకతకు నిలువెత్తు ఉదాహరణగా నిలిచింది.

# 33 ఏళ్ల తర్వాత మధు విద్యాలయం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వైరా నేటి శుభోదయ: 1991--92 విద్యా సంవత్సరంలో వైరా మధు విద్యాలయంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు సుమారు 33 సంవత్సరాల అనంతరం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆదివారం వైరా పట్టణంలోని కమ్మవారి కల్యాణమండపంలో అట్టహాసంగా జరిగింది. ఈ సమ్మేళనంలో ఆనాటి మధు స్కూల్ ప్రిన్సిపల్ మల్లెంపాటి వీరభద్రరావు గారు మరియు ఇతర గురువులు పాల్గొని, తమ శిష్యులను చూసి ఆనందం వ్యక్తం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 100మంది పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని, తమ పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా గురువులను శాలువాలతో సత్కరించి, వారి అమూల్యమైన బోధనలకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసంలో గురువుల పాత్ర అనిర్వచనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్నేహభావం, అనుబంధం, కృతజ్ఞతలతో నిండిన ఈ కార్యక్రమం పూర్వ విద్యార్థులందరికీ మరపురాని అనుభూతిని మిగిల్చిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొర్రా సుధాకర్, అన్నా బత్తుల రమేష్, పొన్నెకంటి వెంకటేశ్వర్లు, రేగళ్ల బ్రహ్మారెడ్డి, పోలా శ్రీనివాసరావు, మందా వెంకన్న, మరికంటి రాంగోపాల్, కిలారి సురేష్, సంక్రాతి అనిల్, పువ్వాళ్ళ రామారావు,లంకా సైదులు, చావా అరుణ్, తాల్లూరి సతీష్ గుత్త లక్ష్మి ప్రసన్న, గాదె సరిత, నిమ్మగడ్డ రాధ, గుంటుపల్లి మల్లికాంబ, ఈదర పుల్లారావు, కొత్త శ్రీకాంత్, వజనేపల్లి రమేష్,ఐలి శ్రీనివాస్,. మొర్వనేని ప్రవీణ్, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, రేలా విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకున్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు

## నల్లమల అభయారణ్యంలోని శ్రీ ఇష్టకామేశ్వరీ అమ్మవారికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు ప్రత్యేక పూజలు



నంద్యాల, నేటి శుభోదయ ::: శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లకు, నల్లమల అభయారణ్యంలోని శ్రీ ఇష్టకామేశ్వరీదేవీ అమ్మవారికి ఆదివారం బహుళ అష్టమిని పురస్కరించుకొని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివ చరణ్ రెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులు విశేష పూజలు చేసి స్వామి, అమ్మవార్లను దర్శనం చేసుకున్నారు. దట్టమైన నల్లమల అభయారణ్యంలో అటవీశాఖ అధికారుల అనుమతితో అటవీశాఖ ఏర్పాటు చేసిన కమాండర్ జీపులో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు, కుటుంబ సభ్యులు అడవిలో రోడ్డు మార్గం సక్రమంగా లేకపోయిన అతి కష్టంపై శ్రీ ఇష్టకామేశ్వరీ దేవీ అమ్మవారికి ఆదివారం బహుళ అష్టమిని పురస్కరించుకొని విశేష పూజలు చేశారు. అనంతరం సాయంత్రం శ్రీశైలం చేరుకొని శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి దర్శనంకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు, కుటుంబ సభ్యులు చేరుకోగానే శ్రీశైల దేవస్థానం ఈ ఓ శ్రీనివాసరావు, ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ





మర్యాదలతో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులకు స్వాగతం పలికారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు ధ్వజ స్థంభంకు, శనగల బసవన్నకు, రత్నగర్భ గణపతి దేవుళ్ళతో పాటు శ్రీ మల్లికార్జున స్వామి వార్ల దర్శనం, అర్చకులచే ఆశీర్వచన, అనంతరం శ్రీ భ్రమరాంబ అమ్మవారికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. వేద పండితులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులకు వేద ఆశీర్వచనంతో సన్మానం చేసి తీర్థ ప్రసాదం అందజేసి, స్వామి, అమ్మవార్ల పటం బహుకరించారు.

# వచ్చే ఎన్నికల్లో సత్తా చాటుదాం

ఉమ్మడి అనంతపురం జిల్లా పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో రీజనల్ కో--ఆర్డినేటర్ పీవీ మిథున్‌రెడ్డి

పుట్టపర్తి: క్షేత్రస్థాయి నుంచి పార్టీ బలోపేతమే లక్ష్యంగా సభ్యత్వ నమోదు చేపట్టనున్నామని, సంస్థాగత కమిటీలు త్వరలోనే పూర్తి చేస్తామని వైఎస్సార్‌సీపీ రీజనల్ కో--ఆర్డినేటర్, రాజంపేట ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులతో పుట్టపర్తిలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం విస్తృత స్థాయి సమావేశంలో మిథున్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పార్టీ టాస్?కఫోర్స్ కమిటీ సభ్యుడు రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, ఐటీ విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చల్లా మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వజ్ర భాస్కర్‌రెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్, పీఏసీ సభ్యుడు శంకర్‌నారాయణ, రాష్ట్ర అధికార ప్రతినిధి గోరంట్ల మాధవ్, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, పార్టీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేశ్‌కుమార్‌రెడ్డి, హిందూపురం పార్లమెంటరీ పరిశీలకులు రమేశ్‌కుమార్‌రెడ్డి, ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తలతో సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం పీవీ మిథున్‌రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచన మేరకు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ స్థాయి నుంచి కమిటీలను ఫిబ్రవరి 15వ తేదీ నాటికి పూర్తి చేయాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ జెండా మోసే ప్రతి ఒక్కరికీ సభ్యత్వం ఇవ్వడంతోపాటు గ్రామ/వార్డు స్థాయి నుంచి కమిటీల్లో లక్షలాది మందికి చోటు కల్పిస్తామని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఆ దిశగా ప్రతి ఒక్కరూ పార్టీని బలోపేతం చేసి.. ముందుకు నడిపించే బాధ్యత తీసుకోవాలన్నారు. అదేవిధంగా 2029 ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేసుకోవడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ, వార్డు స్థాయి వరకు అనుబంధ విభాగాల్లో కమిటీలు పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై దాడులు చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మిథున్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు చాలా ధైర్యంగా ఉండాలని జగనన్న భరోసా ఇచ్చినట్లు తెలియజేశారు. నాయకులందరూ కార్యకర్తలను కాపాడుకోవడమే లక్ష్యంగా పని చేస్తారన్నారు.

ఢిల్లీకి మించి భూముల ధరలు

దేశ రాజధాని ఢిల్లీలో పార్లమెంటు భవనం నిర్మాణాలు చదరపు అడుగు విలువ కంటే అమరావతిలో అధిక ధరలకు నిర్మాణాలు చేపడుతున్నారని మిథున్‌రెడ్డి మండిపడ్డారు. పార్లమెంటు కట్టిన చదరపు అడుగు ధర కంటే రెండింతల అధిక ధరలకు అమరావతిలో నిర్మాణాలు చేపట్టిన విషయంపై వైఎస్సార్‌సీపీ ప్రశ్నిస్తోందన్నారు. అమరావతిలో రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అక్కడ పేద రైతులకు ప్లాట్లు డెవలప్‌మెంట్ చేసి ఇస్తామని చెప్పి.. ఇప్పటికీ అతీగతీ లేదన్నారు. ఈ విషయంలో ఇటీవల ఓ రైతు తన బాధను తెలియజేసి గుండెపోటుతో మరణించడం బాధాకరమన్నారు. వైఎస్ జగన్ ఎవరినీ వ్యక్తిగతంగా దూషించలేదని, మీడియా సమావేశంలో ఆధారాలతో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారని చెప్పారు. వైఎస్ జగన్ ప్రశ్నలకు సమాధానం చెప్పలేని కూటమి నాయకులు.. వ్యక్తిగత విమర్శలకు దిగుతుండటం వారి దిగజారుడు రాజకీయానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. రాయలసీమ ప్రయోజనాలను పక్కనబెట్టి.. స్వప్రయోజనాల కోసం చంద్రబాబు నీటి పంపకాల విషయంలో సంబంధం లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు.

# మన్యంలో యధేచ్ఛగా గోవుల అక్రమ రవాణా





చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): మన్యంలో గోవుల అక్రమ రవాణ గుట్టు చప్పుడు కాకుండా కంటైనర్ల గుండ యధేచ్ఛగా సాగుతుంది. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ ఘడ్, ఒడిశా మూడు రాష్ట్రాల కూడలి లోని గిరిజన గ్రామాల నుండి వ్యాపారులు నిత్యం పెద్ద మొత్తంలో గోవులను కొనుగోలు చేస్తున్నారు. ఇలా కొనుగోలు చేసిన గోవులను తిండి, తిప్పలు లేకుండా సరిహద్దులోని రహస్య ప్రదేశాల్లో రోజుల తరబడి ఉంచుతున్నారు. అలా రోజుల తరబడి ఉంచిన గోవులను కంటైనర్లు తెప్పించి, పోలీసుల కళ్ళు కప్పి, రాత్రి వేళల్లో తెలంగాణా రాష్ట్రానికి తరలిస్తున్నారు.

### కంటైనర్లలో మూగజీవుల అరణ్యరోధన

ధనార్జనే ధ్యేయంగా పశువుల వ్యాపారులు చేస్తున్న అక్రమ వ్యాపారం మాటున కంటైనర్లలో మూగజీవులకు అరణ్యరోధన మిగులుతుంది. గ్రామాల వెంబడి సంచరిస్తు, పశువులను కొనుగోలు చేస్తున్న వ్యాపారులు, తమ అక్రమ వ్యాపారం ఎవరి కంటపడకుండా ఉండేందుకు, పశువులను రహస్య ప్రదేశాల్లో దాస్తున్నారు. ఈ నేపథ్యంలో పశువులు తినేందుకు గ్రాసం, తాగేందుకు నీరు లేక రోజులపాటు ఆకలి దప్పులతో అలమటిస్తున్నాయి. రోజుల తరబడి నీరు, మేత లేక మూగజీవాలు సొమ్మసిల్లిపోతున్నాయి. సొమ్మసిల్లిపోయిన పశువులను వ్యాపారులు, కంటైనర్లలో బస్తాలను కక్కిన చందంగా కుక్కివేస్తున్నారు. ఒక వైపు ఆకలి, మరో వైపు దప్పిక, ఇంకో వైపున ఇరుకు సందుల్లో కదిలి మెదిలేందుకు సైతం వీలు లేకుండా, రోజుల తరబడి సాగే ప్రయాణంలోనే కొన్ని మూగజీవాలు మృత్యువాత పడుతున్నట్లు తెలుస్తుంది.

### పశువుల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలి.

చింతూరు పరిసర ప్రాంతాల నుండి గుట్టు చప్పుడు కాకుండా కొన్నాళ్లుగా జోరుగా సాగుతున్న పశువుల అక్రమ రవాణాపై, ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని పశు ప్రేమికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ అక్రమ రవాణాకు కళ్లెం వేయకుంటే, మన్యంలో రానున్న కొన్నేళ్ళలోనే గోవులు కనుమరుగైపోయే ప్రమాదం లేకపోలేదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పశువుల అక్రమ వ్యాపారులపై కొరడా ఝుళిపించి, రవాణా ను పూర్తిగా కట్టడిచేయాలని పశు ప్రేమికులు, సామాన్య ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రఘు నాథపాలెం మండలం వర ప్రదాయిని -మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్

## దశాబ్దాల సాగునీటి కల సాకారం చేయనున్న మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కు రూపకల్పన చేసిన మంత్రి తుమ్మల




ఖమ్మం, నేటి శుభోదయ ::: రూ 66 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు శ్రీకారం చుట్టారు. 36 చెరువులకు పైప్ లైన్ ద్వారా సాగునీరు, 3 వేల ఎకరాలు ఆయకట్టు సాగులోకి తెచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. ట్రైయల్ రన్ విజయవంతం కావడంతో చిరుకాల స్వప్నం సాకారం కాబోతుంది. ఈ సీజన్ పంటలకు



భరోసాగా కృష్ణమ్మ పరవళ్ల తొక్కుతోంది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల పై హర్షం వ్యక్తం చేస్తున్న రైతాంగం. సారవంతమైన భూములు రెక్కల కష్టం చేసే రైతులు. కానీ సాగునీరు కలగా మారింది. దశాబ్దాల సాగు నీటి కలను సాకారం చేసి రైతాంగం తలరాత మార్చాలని లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కు రూపకల్పన చేశారు మంత్రి తుమ్మల. గిరిజనుల భూములను సస్య శ్యామలం చేసేలా రఘునాథపాలెం మండలం వర ప్రధాయనిగా మారింది మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్. రఘునాథ పాలెం మండలం, ఖమ్మం నియోజక వర్గంలో ఉన్న ఈ మండలం ఖమ్మం నగరానికి కూత వేటు దూరంలో ఉంది. అక్కడ భూములు సారవంత మైనవే కాదు ఖరీదైన భూములు. ఎకరం యాభై లక్షల నుంచి కోటి దాకా ధరలు ఉన్నాయి. సాగు నీటి వసతి లేక పోయినా రియల్ ఎస్టేట్ వ్యాపారం వల్ల ఉద్యాన పంటలకు బాగా అనువైన భూములు కావడంతో ఖరీదు ఎక్కువ. గిరిజనులు ఎక్కువగా ఉన్న గ్రామాల్లో సాగు నీటి కష్టాలు. దశాబ్దాలుగా సాగు నీటి కోసం ఎదురు చూపులు. ఇలాంటి తరుణంలో ఖమ్మం అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున బరిలో నిలిచిన తుమ్మల ఎన్నికల ప్రచారంలో సాగు నీటి కలను సాకారం చేసేలా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ తెస్తానని తుమ్మల వాగ్దానం చేశారు. రేవంత్ సర్కార్ కొలువు తీరడంతో ఇచ్చిన మాట నిలుపుకున్నారు మంత్రి తుమ్మల. మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ రూపకల్పన ఇలా చేయడం జరిగింది. రఘునాథ పాలెం మండలం భూములకు పక్కనే సాగర్ కెనాల్ ఉన్నా మరోపక్క మున్నేరు ఉన్నా సాగు నీటి వసతికి అనేక ఆటంకాలు. భౌగోళికం గా భూములు కాలువ ఏరు కంటే ఎత్తుగా ఉండటంతో సాగు నీరు అందని దుస్థితి. ఖమ్మం నియోజక వర్గ ఎమ్మెల్యే గా తుమ్మల ఎన్నికవ్వడం మంత్రి వర్గంలో ఉండడంతో తన సొంత నియోజక వర్గంలో రైతాంగం సాగు నీటి కలను సాకారం చేయాలని పట్టుదలతో తుమ్మల స్వయంగా రూపకల్పన చేసారు మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కు. నాగార్జున సాగర్ మేజర్ కెనాల్ పై వెంకటాయపాలెం డీఫ్ కట్ వద్ద పంప్ హౌస్ ఏర్పాటు చేసి అక్కడ నుంచి సాగు నీళ్ళను లిఫ్ట్ చేయడానికి రూపకల్పన చేసారు. పంప్ హౌస్ వద్ద లిఫ్ట్ చేసిన నీళ్లు పైప్ లైన్ ద్వారా మంచుకొండ దేవర బోడు గుట్ట పై నిర్మాణం చేసిన డెలివరీ సిస్టర్న్ కు చేరుతాయి. సాగర్ కెనాల్ నుంచి 38 క్యూసెక్కుల నీటిని లిఫ్ట్ చేస్తే పైప్ లైన్ ద్వారా 9 కిలో మీటర్లు దూరంలో ఉన్న డెలివరీ సిస్టర్న్ కు చేరతాయి. అక్కడ నుంచి 36 చెరువులకు నీరు పైప్ లైన్ల ద్వారా చేరుతాయి. ఆరు సెగ్మెంట్ లుగా చెరువులను విడతల వారీగా నింపుతారు. మొత్తం పైప్ లైన్లు 35 కిలో మీటర్లు నిడివితో ఉన్నాయి. డెలివరీ సిస్టర్న్ నుంచి చెరువులకు గ్రావిటీ తో నీళ్ళు చేరతాయి. లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులు నిరంతరం పరిశీలన చేస్తున్న మంత్రి తుమ్మల. మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను మంత్రి తుమ్మల నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు. పంప్ హౌస్ పనులు పైప్ లైన్ పనులు క్షేత్ర స్థాయిలోకి వెళ్ళి పలుమార్లు పరిశీలన చేసారు. పెరగనున్న భూగర్భ జలాలు, మత్స సంపద, జీవ వైవిధ్యం. మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ వల్ల రఘునాథ పాలెం మండలం సస్య శ్యామలం అవ్వడం తో పాటు, చెరువుల్లో సమృద్ధిగా నీరు నిలవ



ఉంటే చుట్టు పక్కల భూగర్భ జలాలు పెరుగుతాయి. దాంతో బోరు బావులతో సాగు చేసే రైతాంగం కు కష్టాలు తీరినట్లే. చెరువుల్లో నీరు నిండుగా ఉంటే చేపలు పెరగడం తో మత్స్య కారులకు ఉపాధి కలుగుతుంది. చెరువుల్లో నీరు నిండుగా ఉండటం వల్ల కుల వృత్తులు వారికి ఉపాది అవకాశాలతో పాటు జీవ వైవిధ్యం తో పల్లెలు పచ్చగా మారతాయి. మంచు కొండ లిఫ్ట్ ఇరిగేషన్ ఆయకట్టు కింద ఎక్కువగా గిరిజనులు ఉన్నారు. దశాబ్దాల సాగు నీటి కలను సాకారం చేస్తూ మంత్రి తుమ్మల సీఎం రేవంత్ అపర భగీరథులు గా నిలిచారని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# కోయంబత్తూర్‌లో కాషాయ శోభ

## 'నమ్మ ఊరు మోదీ పొంగల్ల ఘనకీర్తి తమిళనాడులో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు వేదికపై ఒక్కటైన కమల దళం, కార్యకర్తల్లో కొత్త జోష్ సంప్రదాయ పంచెకట్టులో సందడి చేసిన అగ్రనేతలు ముఖ్య అతిథిగా బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నితిన్ నబిన్ ఆద్యంతం అట్టహాసంగా నిర్వహించిన డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి

కోయంబత్తూర్, నేటి శుభోదయ ::: తమిళనాడు సాంస్కృతిక రాజధాని కోయంబత్తూరు ఆదివారం పండుగ శోభను సంతరించుకుంది. సంక్రాంతి లక్ష్మిని స్వాగతిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'నమ్మ ఊరు మోదీ పొంగల్ల (మన ఊరు మోదీ పొంగల్) వేడుకలు అట్టహాసంగా, కన్నుల పండుగగా సాగాయి. బీజేపీ తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల జాతీయ సహ ఇన్‌ఛార్జ్ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ వేడుకలకు పార్టీ శ్రేణులు, ప్రజలు బ్రహ్మరథం పట్టారు. వేలాదిగా తరలివచ్చిన జనసందోహం, కార్యకర్తల నినాదాల నడుమ కోయంబత్తూరు వీధులు కాషాయమయమయ్యాయి.



అగ్రనేతల రాక, వేదికపై ఐక్యరాగం

సాధారణ రాజకీయ సభలకు భిన్నంగా, అచ్చమైన తమిళ సంప్రదాయం ఉట్టిపడేలా ఈ కార్యక్రమం జరిగింది. బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నితిన్ నబిన్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వేదికపై ఆసక్తికర దృశ్యాలు ఆవిష్కృతమయ్యాయి. తమిళనాడు బీజేపీ అగ్రనాయకత్వం అంతా ఒకే వేదికపైకి చేరి శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే నైనార్ నాగేంద్రన్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ అరవింద్ మీనన్, మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, ఫైర్ బ్రాండ్ లీడర్, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కె. అన్నామలై, మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలు, కోయంబత్తూరు ఎమ్మెల్యే వానతి శ్రీనివాసన్.. ఇలా ఉద్ధండులైన నేతలంతా సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని, కొత్త బియ్యం, బెల్లం, పాలతో పొంగల్ వండి పండుగ వాతావరణాన్ని తలపించారు.

### మోదీ స్ఫూర్తి సంస్కృతికి హారతి : పొంగులేటి

ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి ప్రసంగిస్తూ ఉద్వేగభరిత వ్యాఖ్యలు చేశారు. "పొంగల్ అంటే కేవలం పంటల పండుగ మాత్రమే కాదు.. ఇది మన మట్టి మనుషుల ఆత్మగౌరవ ప్రతీక. ప్రకృతికి కృతజ్ఞత తెలిపే గొప్ప సంస్కృతి మనది," అని ఆయన అభివర్ణించారు. ప్రధాని నరేంద్ర మోదీ కలలుగన్న 'ఆత్మనిర్భర్ భారత్ణ (స్వయం సమృద్ధ భారత్) సాధనలో, మన మూలాలను, సంస్కృతిని కాపాడుకోవడం కూడా ఒక భాగమేనని ఆయన గుర్తుచేశారు. సామాజిక సామరస్యానికి, భిన్నత్వంలో ఏకత్వానికి ఈ పొంగల్ వేడుకలు నిలువుటద్దాలని పొంగులేటి పేర్కొన్నారు.

### జన జాతర సాంస్కృతిక కేతనం



'నమ్మ ఊరు మోదీ పొంగల్ల వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సంప్రదాయ కోలాటాలు, తప్పెట గుళ్ళు, రంగవల్లులతో ప్రాంగణం ముస్తాబైంది. స్థానిక ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బీజేపీ నేతలతో కలిసి సంబరాల్లో భాగమయ్యారు.

# గొల్లపూడి ప్రగతి పథంలో మరో ముందడుగు

## నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ మేడూరి రామారావు శంకుస్థాపన

వైరా నేటి శుభోదయ: వైరా మండలంలోని గ్రామ సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా గొల్లపూడి పంచాయతీ పాలకవర్గం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ఈరోజు గ్రామంలోని ప్రధాన పుర విధుల్లో అంతర్గత రహదారుల ఆధునీకరణకు శ్రీకారం చుట్టారు. గ్రామ సర్పంచ్ మేడూరి రామారావు మరియు ఉపసర్పంచ్ ఈలప్రోలువెంకటప్పయ్యసంయుక్తంగా కొమరానేని కోటేశ్వరరావు ఇంటి నుంచి బిలివర్ చర్చి వరకు నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు. ప్రజల ఇబ్బందులకుశాశ్వతపరిష్కారంచాలా కాలంగా ఈ వీధిలోని రహదారి అస్తవ్యస్తంగామారి, వర్షాకాలంలో బురదమయంగా తయారవుతుండటంతో స్థానికులు మరియు బిలివర్ చర్చిక్రైస్తవసోదరులు,వాహనదారులు తీవ్రఇబ్బందులుపడుతున్నారు.



ఈ సమస్యను గుర్తించిన సర్పంచ్ ప్రత్యేక నిధులను కేటాయించి నాణ్యమైన సిమెంట్ రోడ్డు నిర్మించాలని నిర్ణయించారు. నాణ్యతే ప్రామాణికం - సర్పంచ్ మేడూరి రామారావుశంకుస్థాపన అనంతరంమేడూరిరామారావుమాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే మా మొదటి ప్రాధాన్యత. కేవలం రోడ్లు వేయడమే కాకుండా, అవి దశాబ్దాల పాటు మన్నికగా ఉండేలా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించాం. గ్రామస్తులు కూడా పనులపర్యవేక్షణలోసహకరించాలి అనికోరారు. ఈకార్యక్రమంలో,స్థానిక 6 వార్డ్ మెంబెర్,బత్తిన లక్ష్మయ్య మరోవార్డ్ మెంబెర్ బంక బాబు కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు సైదా మిట్టపల్లి సతీష్ , ముత్తారపు డేవిడ్ శాఖముడి లోకేశ్వరావు దండేలా ప్రసాద్ గ్రామ పెద్దలు , గ్రామ నాయకులు, మరియు గ్రామ యువకులు తెరాల రాజేష్ ,గూడపాటి నవీన్, మద్దిరాల లక్ష్మి నారాయణ, మీడిద్దిడి నవీన్, మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620